సోవియట్ సమీక్ష

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 19వ జాతీయ సమావేశం సందర్భంగా సోవియట్ యూనియన్

సత్వర సామాజిక ఆర్థిక అభివృద్ధి

మానవహక్కులు

రూస్ క్రైస్తవమతం స్వీకరించిన సహస్రాబ్ది

ప్రపంచరాజకీయాల్లో మానవతా ధోరణులు

19

సంబంధాలు

అమెరికన్ పైలెట్ ముల్లర్డ్ హార్మన్ (మధ్య). ఆయనకు యిరువైపులా ప్రఖ్యాత సోవియట్ పైలెట్ వలేరిచెక్లావ్ కుమారుడు ఇగోర్, మనుమడు వలేరి.

మాస్కోలో "భారత మహిళలు" అనే ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం. చిత్రంలో భారతదేశ యువజన, క్రీడల, మహిళల, శిశువిషయాల స్టేట్ మంత్రి శ్రీమతి మార్గరెట్ అల్వా (ఎడమచివర), రైసా గొర్బచేవా (కుడి నుండి రెండవవారు)

మాస్కోలో అమెరికన్ వీడియో ఫిలిం "రెడ్‌హార్ట్" సెట్‌పై అమెరికన్ నటుడు అర్నాల్డ్, ఒకప్పటి ప్రపంచ వేయిట్ లిఫ్టింగ్ ఛాంఫియన్ యూరివ్లాసోవ్.

KRSA102M 275.

సోవియట్ సమీక్ష

6
సంపుటి 22
జూన్
1988

సంపాదకుడు :
వై. ఎల్. ఫ్రొలోవ్
సంయుక్త సంపాదకుడు :
జి. ఆళవందార్
సహాయ సంపాదకుడు
మునగాల జనార్దన రెడ్డి
ఆర్టిస్ట్
ఎల్. వి. గుషేవ.

పుటలరూపరచన
వి. పల్యాకవ్

11 భారతీయ భాషల్లో వెలువడే పత్రిక

SOVIET SAMEEKSHA - (Telugu)

ఈ సంచికలోని చిత్రాలు, వ్యాసాలు
నొవొస్తి వార్తా సంస్థవి

Printed by A N.Kazantsev and Published by him at Soviet Nadu Office, 115, Theagaraya Road– Madras-600 017, (Phone:440201), for the Information Department of the USSR Embassy in India. Printed at Pavai Printers (P) Ltd., 142, Jani Jan Khan Road, Madras-600014.

పెరిస్త్రోయికాను
మరింత
ముందుకు
తీసుకెళ్లేందుకు
నిర్ణయాలు
చేయనున్న
సోవియట్
కమ్యూనిస్టు పార్టీ
అఖిలయూనియన్
19వ సమావేశం
జూన్ 28న
జరుగుతుంది.
చూడండి
పేజీలు 19-20

ఈ సంచికలో

సంపాదకీయం 4
సోవియట్ ప్రభుత్వ ప్రకటన 5
అణ్వాస్త్ర చదరంగం: ఆటకట్టించే యెత్తులేదు 7
ప్రపంచ సోషలిజమూ, అలీనోద్యమం 10
సోవియట్‌యూనియన్ ప్రభుత్వ ప్రణాళిక అమలు ఫలితాలు 12
సత్వర సామాజిక, ఆర్థిక అభివృద్ధి 14
ఒప్పించాలి అంతేతప్ప ఆదేశించరాదు 19
మానవ హక్కులు 23
30 ల గుణపాఠాలు 26
తుది దశకు చేరుకున్న పార్టీ 19వ జాతీయ సమావేశం సన్నాహాలు 28
సంభాషణమీద ఒక భాషణ 29
ప్రాచీన నాగరికతలు అంతరించడానికి కారణం 37
అణ్వాస్త్రరహిత ప్రపంచ స్వరూపం 40

21 పౌర విద్యా సంస్కరణపై తిరిగి చర్చ

లేఖలు 42
దక్షిణాఫ్రికా ఘర్షణలోని వాస్తవాలు 44
కృషితోనాస్తి దుర్భిక్షం: రష్యాపై రోరిచ్ రచనలు 47
అఫ్ఘానిస్తాన్‌పై జెనీవా ఒప్పందం 52

సోవియట్ చరిత్ర 1930ల నాటి గుణపాఠాలు **26**

బాల్మోంత్ దృష్టిలో భారతదేశం 56
ప్రపంచ రాజకీయాల్లో మానవతా ధోరణులు 58
పుస్తక ప్రపంచం 60
ప్రతిభ 63
ప్రత్యేక సమాచారం, టూకీగా 64



రూస్ క్రైస్తవ మతానికి మారిన సహస్రాబ్ది వుత్సవాలు జూన్ 5 న ప్రారంభం 32

34 రష్యన్ ఆర్థడాక్స్ చర్చీ, సోవియట్ సమాజమూ

40 అణ్వాస్త్రరహిత ప్రపంచ స్వరూపం

47 స్వదేశం గురించి నికొలాయ్ రోరిచ్ రచనలు

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 19వ జాతీయ సమావేశం జరుగుతున్న సమయంలో యీ సంచిక పాఠకుల చేతుల్లోకి వస్తోంది. సమావేశంలో చర్చించే కొన్ని సమస్యలను గురించి వివరించే వ్యాసాలు యీ సంచికలో అందిస్తున్నాం. సమావేశం తీర్మానాలను తదుపరి సంచికల్లో ప్రచురించనున్నాం. సోవియట్ కమ్యూనిస్టుల జాతీయ సమావేశం ఆరంభం కావడానికి కొద్ది వారాల ముందు దేశంలో వున్న వాతావరణాన్ని గురించి కొద్ది మాటలు సంపాదక పుటలో ముచ్చటించ దలుస్తున్నాం.

మొదటిది: దేశ ఆర్థిక సామాజిక వ్యవహారాల గురించి వేడి వేడిగా చర్చ సాగుతూంది. ప్రతి చోటా చర్చిస్తున్నారు. సాహిత్య కళా రంగ కార్యకర్తల సంఘాల్లో, రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌ల్లో, కాలేజీల్లో ఫ్యాక్టరీల్లో చర్చలు సాగుతున్నాయి. పత్రికలు రేడియోలు టెలివిజన్లు విస్తృతంగా ఆ సమాచారాన్ని అందిస్తున్నాయి. చేస్తున్న ప్రసంగాలు, రాస్తున్న వ్యాసాలు మొత్తం మీద చక్కని ఆలోచనల్తో నిండి వుంటున్నాయి. నిర్మాణాత్మకంగా వుంటు న్నాయి. వ్యక్తులకు లేదా వ్యాస రచయితలకు గల లోతైన ఆసక్తికి దర్పణం పడుతున్నాయి. అయితే ఎడాపెడా సాగలాగు తున్నవి కూడా కొన్ని లేకపోలేదు. మొండి యధాతద వాదం, దానితో రేగుతున్న శంకాతత్వాలు, సహనం లేనివారిలో అది అతి తీవ్ర వాదానికి దారితీయడం కూడా వ్యక్తమవుతున్నది.

రెండవది: పెరిస్త్రోయికా సమర్థకుల కార్యకలాపాలు విజృంభిస్తున్నాయి. యిది అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్నది. కమ్యూనిస్టుల నుంచీ, పార్టీ సభ్యులుకానివారి నుంచీ ఎన్నో ఉత్తరాలను పత్రికలన్నీ రోజూ ప్రచురిస్తున్నాయి. సమావేశంలో ఏ అంశాలు చర్చించాలి ఏ నిర్ణయాలు చేయాలి అనే విషయాన్ని గురించి ఆలోచనా వైవిధ్యంగల సూచనలతో ఎన్నో లేఖలు వస్తున్నాయి. అనేక సంవత్సరాలపాటు నిల్చిన మౌనం గోడ కూలిపోయింది: ప్రజలు ధైర్యంగా, తెలివిగా, సూటిగా తమ ఆలోచనలను చెప్పడం ఆరంభించారు. యిదీ నాకు కలిగిన అభిప్రాయం. చేతులు ముడుచుక్కూచోడానికి వీల్లేదు. 1988 జూన్ అనంతరం పెరిస్త్రోయికా క్రమం ప్రధానంగా తమపైనే ఆధారపడి వుంటుంది అని ప్రజలు గ్రహించినట్లు కనబడుతున్నది. ఏమీ పట్టని వి ఐ పీ ల నో లేదా ఎటూ తేల్చని బ్యూరోక్రాట్లనో కాక, పెరిస్త్రోయికాను బలపర్చేవారిని యీ సమావేశానికి ప్రతినిధులుగా పంపాలని వారు అవగతం చేసుకున్నారు.

మూడవది: పార్టీ చరిత్రలోనేగాక, మొత్తం దేశ చరిత్రలో అత్యంత కీలకమయిన యీ సమయంలో ప్రజలు తమ బాధ్యతను గ్రహించారనడానికి వారి సూచనలు అంతటిలోతుగా వుండటమే రుజువు. విఖ్యాత సోవియట్ నాటక ప్రయోక్త, సినిమా రచయిత అలెగ్జాండర్ గెల్మన్ ప్రజలలో అత్యధికుల అభిప్రాయాల సారాన్ని అతి స్పష్టంగా వ్యక్తం చేశారని నేననుకుంటున్నాను.

పార్టీ 19వ సమావేశం బాహాటంగా జరగాలి; ప్రతినిధుల ప్రసంగాలను పూర్తిగా ప్రచురించాలి; సమావేశ కార్యక్రమాలను టెలివిజన్లలో చూపాలి, అని ఆయన ప్రతిపాదిస్తున్నారు. భవిష్యత్తులో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశాలను బహిరంగంగా జరపాలని కూడా యీ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని ఆయన అభిప్రాయపడుతున్నారు.

ఎన్నికైన పదవులలో ఆయా వ్యక్తులు వరుసగా కొనసాగే కాలాన్ని 8నుంచి 10 సంవత్సరాలకు పరిమితం చేయాలి. కేంద్ర కమిటీ కార్యదర్శులతో సహా ఏ శ్రేణిలో వున్న పార్టీ నాయకులైనా సరే వారి కార్యకలాపాలన్నీ ఎప్పుడూ ప్రజలకు తెలుస్తూ వుండడంతప్పనిసరి అవసరంఅని గెల్మాన్ భావిస్తున్నారు. ఎవరు ఏ స్థానంలో వున్నారు అన్నది ప్రజలకు తెలియాలి. ఆయా వ్యక్తుల గుణగణాలు సవివరంగా తెలియాలి

గ్లాస్నోస్త్, ప్రసార సాధనాలకు మరింత స్వేచ్ఛ నివ్వడం, మానవ బృంద వ్యవహారాలపై కమిటీనిగాని మంత్రిత్వ శాఖలను గాని నెలకొల్పడం; ఆజ్ఞల ద్వారా వ్యవహారాలు నడపడం కాక, ఒక నాయకుడిగా పార్టీ స్వభావాన్ని నిర్వచించడం -, వీటన్నిటిని గురించి సమావేశం లోతుగా ఆలోచించాలని తమ ఉత్తరాలలో కమ్యూనిస్టు పార్టీ, సభ్యులు ప్రతిపాదిస్తున్నారు. ఇంకా అనేక సూచనలు వస్తున్నాయి. పార్టీ జూన్ సమావేశం మొత్తంగా సోవియట్ సమాజ జీవితంలో ఎంతో చారిత్రాత్మక పాత్ర వహించ నున్నది. ఈ సూచనల స్వభావాన్ని బట్టి వాటి ప్రగాఢతను బట్టి పాఠకులు ఆ విషయాన్ని అంచనా వేయవచ్చు.

జెనీవా ఒప్పందాలపై సోవియట్ ప్రభుత్వ ప్రకటన

మాస్కోలో ఏప్రిల్ 26 న సోవియట్ ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన పూర్తి పాఠాన్ని దిగువనిస్తున్నాం :

ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితిపై రాజకీయ పరిష్కారానికి సంబంధించి ఏప్రిల్ నెల మధ్యలో జెనీవాలో సంతకాలు జరిగిన ఒడంబడికలు రాజకీయవర్గాల, ప్రపంచ ప్రజల దృష్టిని యిప్పటికీ ఆకర్షిస్తూనే ఉన్నాయి.

ఈ ఒప్పందాలపై సంతకాలు జరగడం అనేది ఆఫ్ఘనిస్తాన్ సమస్య పరిష్కారానికి కావలసిన బాహ్య పరిస్థితులను సృష్టిస్తున్న కనీవినీ యెరుగనంత ప్రత్యేక ప్రాధాన్యత గల, బ్రహ్మాండమైన అంతర్జాతీయ ప్రాముఖ్యంగల ఘటన అని దాదాపు అందరూ ముక్త కంఠంతో ప్రశంసించారు.

పరిపూర్తి అయిన జెనీవా క్రమం పట్ల ఈ దృక్పథం సహజమైనదే. అత్యంత సంక్లిష్టమైన నేటి ప్రాంతీయ ఘర్షణల్లో, అది జరుగుతున్న ప్రాంతంలోనేగాక సుదూర ప్రాంతాలల్లో ప్రతిధ్వనించిన యీ ప్రాంతీయ ఘర్షణల్లో ఒకదాన్ని అంతరింపజేయడంలో ఈ జెనీవా క్రమం ఘనవిజయం సాధించింది.

ఇక యీ ఒప్పందాలను వాటికి గల ప్రాముఖ్యత దృష్ట్యా చూస్తే మధ్యశ్రేణి, నల్ప శ్రేణి మిసిలీల నిర్మూలనపై కుదిరిన సోవియట్ అమెరికా సంధికి దీటైనవి.

పరస్పర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవడానికి పక్షాలు సంసిద్ధమైనందువల్లనే విజయం సాధ్యమైందని యీ రెండు సందర్భాల్లోనూ రుజువైంది. నూతన తలపాటు మనస్తత్వం పైన, అంతర్జాతీయ రాజకీయాల్లోని కాలం చెల్లిన పద్ధతులపైనా నూతన ఆలోచనా ధోరణిది పైచేయి కాగలదని ఈ సంధిలాగే జెనీవా ఒప్పందాలు కూడా నిరూపించాయి.

జెనీవా క్రమం అంతసులభంగా పరిపూర్తి కాలేదు. ఆ పథంలో ఒడిదుడుకులూ వీటితో పాటు ఆశలు, ఆశాభంగాలూ ఉండినాయి. కానీ, తుదకు వాస్తవిక దృక్పథమూ, ఇంగిత జ్ఞానమూ, పరస్పర ఆమోదయోగ్యమైన అవగాహనకు రావాలని ఈ పరిష్కార క్రమంలో పాల్గొంటూ ఉండిన అన్ని పక్షాలకూ గల కోరికా పైచెయ్యి సాధించాయి.

సి.పి.ఎస్.యు. కేంద్రకమిటీ ప్రధానకార్యదర్శి మిహాయిల్ గోర్బచేవ్, ఆఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్ అధ్యక్షుడు నజీబుల్లాలు 1988 ఫిబ్రవరి 8 న చేసిన ప్రకటనలు యిందుకు నిర్ణయాత్మక ప్రేరణనిచ్చాయి.

ఈ సమస్య పరిష్కార కృషిలో నిమగ్నమైన వారందరి నిర్మాణాత్మక సహచర్యవల్ల ఒప్పందాలపై సంతకాలు జరగడానికి గల తుది అడ్డంకులు తొలగిపోయాయని గోర్బచేవ్, నజీబుల్లాలు తమ తాష్కెంట్ సమావేశంలో 1988 ఏప్రిల్ 7న ప్రకటించ గలిగారు.

జెనీవా క్రమం విజయవంతమయ్యేలా చేసిన ఘనత చాలవరకు ఐ.రాస సెక్రటరీ జనరల్‌కూ ఈ సంభాషణల్లోని అయన వ్యక్తిగత దూత కూడక్కుతుంది. సంక్షోభాలను పరిష్కరించడంలో ఐ.రాస.కు గల శక్తిని మరోసారి యిది రుజువు చేసింది.

జెనీవా ఒప్పందాల్లో నిబద్ధతలు, ప్రయోజనాలు సమతూకంగా వున్నాయి. అఫ్ఘనిస్తాన్‌పై జరుగు తున్న అప్రకటిత యుద్ధానికి స్వస్తి చెప్పడమూ, ఆ యుద్ధానికి పాకిస్తాన్‌లో గల మూలాలను తొలగించడానికి అవసరమైన చర్యలు చేపట్ట డమూ (యిందుకు సంబంధిత అంతర్జాతీయ హామీలను యివ్వడం జరిగింది.) యీ నిబద్ధతల్లో వున్నాయి.

అఫ్ఘన్ శరణార్థులు స్వదేశానికి తిరిగి వేళ్లే సమస్యను పరిష్కరించడం జరుగుతోంది. వారు స్వదేశానికి వెళ్లి అక్కడ నిరాటంకంగా ప్రశాంత జీవితం గడిపేందుకు వీలు కల్పించే పరిస్థితు లను సృష్టించడం జరుగుతోంది.

అఫ్ఘన్ ప్రభుత్వ అభ్యర్థనపై అక్కడ ఉన్న సోవియట్ సైనికదళాల ఉపసంహరణ గడువునూ, దశలనూ ఈ ఒప్పందాలు నిర్ణయించాయి.

వాటి ఉపసంహరణ 1988 మే 15న ప్రారంభమై, 1989 ఫిబ్రవరి 15లోగా ముగుస్తుంది. ఇబ్బందిలో పడిన ఒక మిత్ర పొరుగు దేశానికి సహాయం చేసిన తన పుత్రుల ఆగమనం కోసం మా దేశం నిరీక్షిస్తోంది.

సోవియట్ ప్రజలు వారి సాహస కృత్యాలను ఎన్నటికీ మర్చిపోరు; అఫ్ఘన్ నేలపై అసువులు బాసిన వీరుల జ్ఞాపకాన్ని పవిత్రంగా పదిలపర్చు కుంటారు.

పక్షాలు తాము స్వీకరించిన యావత్తు నిబద్ధ తల సముదాయాన్ని యెంతబాధ్యతతో యెంత నిలకడగా యెంత శక్తివంతంగా అమలు జరుపు తాయనే దానిపై అఫ్ఘన్ సమస్యకు రాజకీయ పరిష్కార భవితవ్యం ఆధారపడివుంటుంది. జెనీవా ఒప్పందాలకు పూర్తి అనుగుణంగా, వాటి నిబంధనలను కచ్చితంగా పాటించాలని సోవియట్ యూనియన్ భావిస్తోంది. పక్షాల యితర విధులలాగే సోవియట్ సైనిక దళాల ఉపసంహరణ గురించిన ఒప్పందంకూడా తిరుగు లేనిది. ఈ విషయంలో సందేహానికి తావులేదు.

అఫ్ఘన్ ప్రభుత్వం తన నిబద్ధతలను చిత్తశుద్ధ తోను, యేకరీతిగానూ, అమలు జరపాలన్న తన కృతనిశ్చయం ప్రకటించింది. ఈ ఒప్పందాల మేరకు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఒక తనిఖీ యంత్రాగాన్ని నెలకొల్పుతూ వున్నారు. దీనివల్ల ఈ ఒప్పందాలు అమలు జరుగుతాయన్న నమ్మకం పెరుగుతుంది.

అయితే, కొందరు రాజకీయవేత్తల, రాజ్య వ్యవ హర్తల వైఖరి ఆందోళన కలిగించక మానదు. జెనీవా ఒప్పందాలపై చేసిన సంతకాల సిరాతడి ఆరకముందే జెనీవా ఒప్పందాల స్ఫూర్తికీ, దాని సారానికీ విరుద్ధమైన ప్రకటనలు రావడం మొదలు పెట్టాయి.

ఈ ఒప్పందాల విషయంలో పక్షాలకు గల హక్కులు, నిబద్ధలు ఈ ఒప్పందాల పాఠంనుంచీనే సంక్రమిస్తున్నాయని సోవియట్ పక్షం ఈ సందర్భంలో నొక్కి చెప్పాలనుకుంటోంది. సంతకాలు జరిగిన ఒప్పందాల నుంచీ యేమాత్రం వైదొలగడం జరిగినా అది అఫ్ఘన్ సమస్య పరిష్కారానికి హాని కలిగిస్తుంది.; యావ త్ప్రపంచం ముందు స్వీకరించిన ఈ బాధ్యతను ఉల్లంఘించిన దేశనైతిక ప్రతిష్ఠను బుగ్గిపాలు చేస్తుంది.

జెనివా ఒప్పందాలపై సంతకాలు జరగడంతో అఫ్ఘన్‌గడ్డపై శాంతి స్థాపన ఆచరణ సాధ్యం అయింది. బయటి వారి జోక్యం లేకుండా, యిక యే మాత్రమూ రక్తపాతం లేకుండా అఫ్ఘనిస్తాన్ అంతరంగిక వ్యవహారాలను పరిష్కరించడానికి కావలసిన పరిస్థితులను ఈ ఒప్పందాలు సృష్టి స్తున్నాయి.

కాల్పుల విరమణ, జాతీయ సామరస్యం అఫ్ఘన్ ప్రభుత్వ సుప్రసిద్ధ ప్రతిపాదనలు యిప్పటికీ చెల్లు బాటులోనే ఉన్నాయి. అఫ్ఘనిస్తాన్ లోని అత్యధిక మెజారిటీ ప్రజలు జెనీవా ఒప్పందాన్ని ఆశాభా వంతో, యిష్టపూర్తిగా ఆమోదించారు. పెషావర్‌లో తిష్టవేసివున్న "పిడివాద ప్రతిపక్షం" జెనీవా క్రమం ఫలితాలను గుర్తించడానికి మొండిగా నిరాకరిస్తోంది. సైనిక చర్యలకు స్వ. స్తిచెప్పడానికి తిరస్కరిస్తోంది. దీని కజ్జాకోరు ప్రకటనలు కొత్తవేమీ కావు. తమ దేశ, తమ ప్రజల గమ్యాల విషయంలో బాధ్యతా భావం కొరవడిందని మాత్రమే యివి నిరూపిస్తున్నాయి. అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరే

కంగా విచ్ఛిన్నకర చర్యలను సాగించే రాజకీయ, యితర బృందాల ఉనికిని; యేరూపంలోనైనా వాటి రహస్య శిబిరాలను, స్థావరాలను; కార్యకలాపాలను; శిక్షణను; వాటికి డబ్బు సహాయాన్ని, సాయుధం చేయడాన్ని తన భూభాగంలో సహించబోనని నిబద్ధత స్వీకరించిన పాకిస్తాన్ ప్రభుత్వం యిప్పుడు తన మాటను నిలబెట్టుకోవాలి

ఆఫ్గనిస్తాన్ లోని పరిణామాలను యావత్తు అంతర్జాతీయ సమాజం మునుపెన్నడూ లేనంత ఆసక్తితో గమనిస్తున్నది. అధ్యక్షుడు నజీబుల్లా ఆధిపత్యాన గల ఆఫ్గన్ నాయకత్వం అనుసరిస్తున్న జాతీయ సామరస్య విధానం జెనీవా ఒప్పందాలపై సంతకాలు జరగడానికి ముందే తన తొలిఫలితాల నిచ్చింది; ఆఫ్గన్ సమాజంలోని భిన్న పొరలను అంతకంతకూ యెక్కువగా తన వైపు ఆకట్టుకుంటోంది. దేశం వెలుపల ఉన్న అనేక మంది ఆఫ్గన్లు ఈ విధానం పట్ల కూడా సానుకూల ప్రకటన చేశారు.

పోరాటాన్ని కొనసాగిస్తున్న శక్తులతో సహా అన్ని వ్యతిరేక శక్తులతోనూ చర్చలు ప్రారంభించడానికి తనసంసిద్ధతను ఆఫ్గనిస్తాన్ రిపబ్లిక్కు నాయకత్వం ప్రకటించింది. ఈ విధానాన్ని అమలు జరపడం ఆఫ్గన్ల సొంత విషయమని యిప్పుడు సర్వత్రా గుర్తించడం జరిగింది.

దేశవ్యాప్త ప్రాతిపదికపై ఒప్పదం కుదుర్చుకోవడానికి తమదేశానికి ఆమోదయోగ్యమైన మార్గాలను కనుగొనవలసింది వారే. ఈ క్రమానికి యితరులు కూడా తోడ్పడతారు.

చాలాకాలంగా బాధకు గురవుతోన్న ఆఫ్గనిస్తాన్ లో శాంతిని పునరుద్ధరించడానికీ, అది ఒక స్వతంత్ర, అలీన, తటస్థ దేశంగా నిలదొక్కుకునేందుకూ జెనీవా ఒప్పందాలకు కట్టుబడి ఉండట మనేది అతిముఖ్యమైన షరతు అని సోవియట్ ప్రభుత్వం నమ్ముతోంది

జెనీవాలో ఒప్పందాలపై సంతకాలు జరగడమనేది సోవియట్-ఆఫ్గన్ సంబంధాల్లోనే గాక, యావత్తు ఆఫ్గనిస్తాన్ సమస్య పరిష్కారంలో కూడా మౌలికంగా ఒక నూతన దశను సూచిస్తోంది.

శాంతియుత జీవితాన్ని యేర్పరచుకోవడంలో ఆఫ్గన్ ప్రజలకు సహాయం చేయడం అనేది సమస్త రాజ నీతిజ్ఞుల రాజకీయవేత్తల, సామాజిక నాయకుల, సమస్త నిజాయితీ పరుల విధి.

అణ్వాస్త్ర చదరంగం

ప్రాముఖ్యం ఉంది. యీ సంధి అణ్వస్త్రాల యితోధిక తగ్గింపులకు రాచబాట వేస్తుంది. సోవియట్ యూనియన్, అమెరికాల సంబంధాలు మెరుగు పడటానికి తోడ్పడుతుంది. యీ మెరుగుదల యావత్తు అంతర్జాతీయ పరిస్థితిపై సానుకూల ప్రభావం నెరపుతుంది; అనేక ప్రాంతీయ ఘర్షణలు పరిష్కారం కావడానికి వీలు కల్పిస్తుంది.

కెనడా రసాయనిక శాస్త్రజ్ఞుడు జాన్ పోలాన్సి:

దాదాపు 50,000 అణు శీర్షాలు ప్రస్తుతం ప్రపంచంలో పేరుకు పోయి ఉన్నాయి. మానవజాతీ, సమస్తనాగరికతా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదాన్ని మనం మునుపెన్నటికన్నా యెక్కువగా యిప్పుడు ఎదుర్కొంటున్నాం. అణ్వస్త్రానిల్వలను . పెంచుకుంటూ పోవడాని కి స్వస్తి చెప్పడం అవసరం. యిందుకు యిప్పటికే ప్రోత్సాహకరమైన సూచనలు కనిపిస్తున్నాయి. అణుయుగంలో మొట్టమొదటి సారిగా ఒక తరగతికి చెందిన అన్నిరకాల అణ్వస్త్రాలనూ ధ్వంస మొనరించే సంధిపై సంతకాలు జరగడం అభినందనీయం. ఈ ప్రధాన పత్రం నుంచీ యావత్తు మానవాళీ గుణపాఠం నేర్చుకోవాలి.

అణ్వాయుధాలతో జూదాన్ని మనం యిప్పటికే చాలా కాలం ఆడాము. గత 40 ఏళ్లుగా యుద్ధం లేకపోవడానికి కారణం అణ్వస్త్రాల భయం ఏమాత్రమూ కాదు. తమ వ్యతిరేకుల కణతకు పిస్టోల్‌ను గురిపెట్టి వుంచడం ద్వారా శాంతిని కాపాడగలమా? ఈ రకమైన విధానాన్ని అనుసరించడం పిచ్చి. ఎస్.డి.ఐ మానవాళిని వెనక్కి నెడుతుంది. కాగా వ్యూహాత్మక దాడి ఆయుధాల్లో 50 శాతం కోత విధింపు ఒప్పందం మనల్ని నిజంగా మరింత భద్రమైన ప్రపంచానికి, అణ్వస్త్ర రహిత ప్రపంచానికి తీసుక వెడుతుంది.

బ్రిటిష్ జీవశాస్త్రజ్ఞుడు, మారిస్ విల్సన్: మధ్య శ్రేణి, స్వల్ప శ్రేణి మిసిలీలపై సంధి వల్ల కొన్ని అణు శీర్షాలను మాత్రమే తగ్గించడానికి వీలు కలుగుతుంది. అయినప్పటికీ, యిది అంతర్జాతీయ సంబంధాల్లో ఒక ముఖ్య ఆదర్శాన్ని నెలకొల్పుతుంది. శాంతి కొనసాగడానికి అణ్వస్త్రాలు అవసరమనీ, సోవియట్ యూనియన్ నుండీ నిజమైన సైనిక ప్రమాదం వస్తుందని భావించి నాటో వాటిని పశ్చిమ యూరప్‌లో అలాగే ఉంచాలను కోవటం దురదృష్టకరం. అణ్వస్త్ర విసర్జనను దశలవారీగా జరపడానికి నేను అనుకూలుణ్ణి. అసలు, అణ్వస్త్రాలతో భయపెట్టి శాంతిని నెలకొల్పాలనే సిద్ధాంతమే ఆయుధ పోటీకి దారి తీస్తుందని నమ్ముతున్నాను.

ప్ర: అణ్వస్త్ర రహిత ప్రపంచం వూహాజనిత స్వర్గమేనా, లేక నిజమైనదేనా? అణ్వస్త్రాలను పూర్తిగా తొలగించకపోయినా కనీసం వాటిని గణనీయంగా తగ్గించి అయినా మనం 21 వ శతాబ్దంలో అడుగిడ గలుగుతామా? యీక్రమం పర్యవసానాలు ఎలా ఉండబోతాయి?

అమెరికా జీవశాస్త్రజ్ఞుడు జోషువా లెడర్‌బెర్గ్, రాక్‌ఫెల్లర్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు, న్యూయార్క్:

అన్నిరకాల ఆయుధాల తగ్గింపునకు నేను అనుకూలం. యెందువల్లనంటే, యిప్పటి మన ఆయుధీకరణ స్థాయే ఉద్రిక్తతకు కారణమవుతోంది. మన ప్రపంచంలో ఇతర రాజ్యాల భద్రతకు నష్టం కలిగించి ఏరాజ్యమూ భద్రంగా వుండజాలదు. ఒక ప్రగాఢమైన సర్వతోముఖ సంభాషణలు యిప్పుడు ప్రారంభమయ్యాయి. యీ సంభాషణలు ఫలప్రదమవుతాయన్న ఆశాభావం, నమ్మకం నాకున్నాయి.

ఎం. విల్కిన్స్: అణ్వస్త్ర దాడి ప్రమాద నిర్మూలన ఉద్రిక్తతలను తగ్గించి, విశ్వాసాన్ని పెంచుతుంది. అణ్వస్త్ర విసర్జనపై నిఘా ఉంచడంలో, వాటిని తనిఖీ చేయడంలో సంయుక్త కృషికూడా యిందుకు తోడ్పడుతుంది. అణ్వస్త్ర విసర్జన చెదురు మదురు క్రమం కాబోదు; యితర రకాల ఆయుధాల విసర్జనకు పరిస్థితులను అది సృష్టిస్తుంది. ప్రపంచం ఆర్థికంగాను, రాజకీయంగాను పరస్పరాశ్రితం అవుతోంది. దాని ఫలితంగా, యే ఒక్క రాజ్యభద్రతైనా యితర రాజ్యాల భద్రతతో అంతకంతకూ యెక్కువగా ముడిపడి ఉంటోంది. మనం మనమధ్యగల భేదాలను పరస్పరం అర్థంచేసుకోవడానికి ఫలవంతమైన సంభాషణలు జరపాలి.

శాంతి అంటే కేవలం యుద్ధాలు లేక పోవడమే కాదు. యిది సంస్కృతినీ, నాగరికతను పెంపొందించే క్రియాశీలమైన సృజనాత్మక క్రమం కావాలి.

ప్ర: అంతర్జాతీయ కుటుంబం నేటి వాస్తవాల కనుగుణమైన కొత్త నిబంధనావళి ప్రకారం జీవించాలని సోవియట్ యూనియన్ చెబుతోంది. దురదృష్టవశాత్తు నూతన ఆలోచనా సరళి గట్టిగా కాలూనడం కష్టంగా ఉంది.

జె. పోలాన్యి: యిది ప్రధానమైన సమస్య అని, అనుకుంటున్నాను. యింత పెద్ద సంఖ్యలో అణ్వాస్త్రాలు పేరుకు పోయిన ఆధునిక ప్రపంచ వాస్తవాలను మనం మరీ నిదానంగా గ్రహిస్తున్నాము. మనం నివసిస్తున్న ఈ ప్రపంచాన్ని అణుయుగ పూర్వ దృక్పథాలనుండీ చూడరాదు. జాతీయ ప్రయోజనాలనుగాక అంతర్జాతీయ ప్రయోజనాల దృష్టితో ముందుకు సాగడానికి యిదే సమయం అన్న న్యాయమైన అభిప్రాయం మా సమావేశంలో వ్యక్తమైంది. అణ్వాస్త్రాలు లేని ఒక నూతన ప్రపంచాన్ని నిర్మించడం అవసరం. అణ్వాస్త్రాలతో దౌత్యాన్ని ఫలప్రదంగా కొనసాగించవచ్చునన్న అభిప్రాయంతో కూడుకున్న పాత ఆలోచనా సరళికి యిప్పుడు మనం బందీలుగా వున్నాం. అయితే, జాతీయ విధానంలో ఆయుధాలు భాగంగా వుండని రోజు వస్తుందని నేను నమ్ముతున్నాను. మధ్యశ్రేణి స్వల్పశ్రేణి మిసిలీల సంధి నూతన యుగానికి తొలిసంకేతం అయితే, యీ జటిల క్రమంలో వెనుకంజలు కూడా కద్దు. ఎస్.డి.ఐ. ని సృష్టించాలన్న కోరిక ఇందుకు వుదాహరణ. యిది పాత ఆలోచనా సరళికి ఒక వుదాహరణ - యిది కాలచక్రాన్ని వెనక్కి మళ్ళించడానికి ప్రయత్నించడం వంటిది. యీరకమైన అభేద్య ఆయుధాలను తయారు చేయడం అసాధ్యం. కాబట్టి ఎస్.డి.ఐ. భ్రమతప్ప మరొకటికాదు. ప్రస్తుత అణ్వస్త్ర చదరంగం ఆటలో గెలిచే యెత్తు ఎవరూ వేయలేరు. యిప్పుడున్న ఒకే ఒక పరిష్కారమార్గం నిబంధనలను మార్చుకోవడం యెందుకంటే యిది తప్ప మరొకటి మనకు లేదు.

డబ్ల్యు.బ్రాంట్: మన భూమండలం పట్ల సమిష్టి బాధ్యత చాలా ముఖ్యమైనదని భావిస్తున్నాను. అన్ని దేశాలూ మానవాళి మనుగడకు సంబంధించిన నూతన నీతి సూత్రాలను త్వరలో రూపొందించడంలో తమ పరస్పర నిబద్ధతలు వున్నాయన్న విషయం గ్రహించి తీరాలి. ఉద్రిక్త తోపశమన యుగం, యితోధికమైన నిర్మాణాత్మక సహకార యుగం, యితోధిక సానుకూల అంతర్జాతీయ పరిస్థితి నెలకొన్న యుగం మూడవ సహస్రాబ్ది ఆరంభంలో ఆవిర్భవిస్తుందని నాకు తోస్తోంది. తన ఆర్థిక వ్యవస్థ ఆధునీకరణ దశలోకి అడుగిడుతున్న సోవియట్ యూనియన్‌కు ప్రతి రంగంలోను విస్తృత అంతర్జాతీయ సహకారంపట్ల ఆసక్తి ఉందని అనుకుంటున్నాను.

....ఆర్థిక భద్రత సమస్యలు యీ సమావేశంలో ముఖ్య స్థానం ఆక్రమించాయి. ప్రపంచంలో ఒక ఖండానికి ఖండమే ఆకలి చావుల అంచున ఉన్నప్పుడు, మిలియన్లాది ప్రజలు తగినంత పౌష్టికాహారం లేని దుస్థితికి గురి అవుతున్నప్పుడు, వర్ధమాన దేశాల విదేశీరుణాలు యెడతెగకుండా పెరుగుతూనే వున్నప్పుడు, ఆ ప్రపంచం యేక్షణమైనా భగ్గుమని ప్రజ్వరిల్లే ప్రమాదముంది. ప్రస్తుత పరిస్థితుల్లో నిరాయుధీకరణ మాత్రమే తృతీయ ప్రపంచ దేశాల అభివృద్ధికి అవసరమైన ప్రేరణ నిచ్చి, మానవాళి యెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తోడ్పడదన్న కారణం వల్లకూడా ప్రస్తుత పరిస్థితి నుండీ బయటపడటానికి నిరాయుధీకరణే మార్గమని నోబెల్ బహుమతి గ్రహీతలు అభిప్రాయపడుతున్నారు.

అమెరికన్ ఆర్థిక వేత్త లారెన్స్ క్లీన్: అభివృద్ధి నిరాయుధీకరణల మధ్య సంబంధ స్థాపన గురించిన వివిధ దృక్పథాలను మనం చర్చించాము. సోవియట్ అమెరికా సంధి సరైన దిశను సూచిస్తుండటంవల్లా, అది అతిముఖ్య ఆదర్శం కావడం వల్లా, దానికి యెంతో ప్రాధాన్యత ఉంది. నిరాయుధీకరణ వల్ల అభివృద్ధి నిధిని ఏటా 50 బిలియన్ల డాలర్లతో ఏర్పాటు చేయడానికి వీలుకలుగుతుంది.

డబ్ల్యు. బ్రాంట్:
1987 లో ఐ.రా.స. సమావేశం నిరాయుధీకరణకూ, అభివృద్ధికీ మధ్య సంబంధం గురించిన సమస్య చర్చించింది. ఆ సమావేశంలో సోషలిస్టు దేశాలు ఈ సమస్యపై చేసిన ప్రతిపాదనలకు పాశ్చాత్య దేశాలు సానుకూలంగా ప్రతిస్పందించనందుకు విచారిస్తున్నాను

సోషలిజమూ అలీనోద్యమం

ఇవాన్ కోవలెంకో, పిహెచ్.డి. (చరిత్ర)



ఆర్థిక బడుగు తనానికి దోహదం చేస్తున! ఆయుధ పోటీ

అభివృద్ధికీ, నిరాయుధీకరణకూ, మధ్య, స్వాతంత్ర్య పటిష్టీకరణకూ అణ్వస్త్ర నిర్మూలనకూ మధ్య విడదీయలేని లంకె ఉన్నట్లు స్పష్టంకావడంతో శాంతి, భద్రతల కార్యక్రమాలకు అలీన దేశాలు అంతకంతకూ యెక్కువ ప్రాధాన్యత నిస్తున్నాయి. ప్రపంచరాజకీయాల్లో ఈ దేశాల పాత్రపెరగడం ఈనాటి విశిష్ట లక్షణం. అలీనోద్యమాన్ని పెంచి పోషించడంలో, దానికి సామ్రాజ్యవాద వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక స్వభావాన్ని సంతరింప జేయడంలో భారత రిపబ్లిక్ ప్రత్యేకించి క్రియాశీల పాత్ర నిర్వహిస్తూ వచ్చింది. దాని నాయకులైన జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు నిరాయుధీకరణ యావత్తు మానవాళికి ప్రప్రథమ ప్రాధాన్యత గల విషయమని సదా భావిస్తూ వచ్చారు. భారతదేశ యుద్ధవ్యతిరేక, అణ్వస్త్ర వ్యతిరేక విధానం, ఆయుధ పోటీకి స్వస్తిచెప్పడం కోసం, తదితర శాంతి సమస్యల పరిష్కారం కోసం కృషిసల్పుతున్న అలీనోద్యమంపై ప్రయోజనాత్మక ప్రభావం నెరపుతోంది..

అలీనోద్యమ లక్ష్యాలనూ సూత్రాలను, అసలు దాని అంతస్సారాన్నీ, అణ్వస్త్ర వ్యతిరేకతనూ, యుద్ధాలు, ఆయుధాలు లేని ప్రపంచం కోసం అదినడిపే పోరాటాన్ని భారతదేశ నాయకుడు శ్రీ రాజీవ్ గాంధీ అభిప్రాయం ప్రతిబింబిస్తూండటం వల్ల దానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఉంది. నిరాయుధీకరణ విషయంలో భారతదేశం అభిప్రాయాలు అలీనోద్యమ పత్రాల్లో నిర్ణయాల్లో ప్రతి బింబితమైనందువల్ల ఈ ఉద్యమ కార్యక్రమంలో అవి మరింత యెక్కువ ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.1983 మార్చిలో జరిగిన ఈ వుద్యమ ఏడవ శిఖరాగ్ర సమావేశం అణ్వస్త్ర ప్రమాదంపట్ల ప్రత్యేకించి ఆందోళన వ్యక్తంచేసింది. అందువల్ల, అది యీ విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత గలది. నిరాయుధీకరణ, అణుయుగంలో మానవాళి మనుగడ, సహజీవనం వంటి సమస్యలపై ఈ సమావేశం చేసిన రాజకీయ ప్రకటన భాగంలో యీ వుద్యమ వైఖరి స్పష్టమవుతోంది. నిరాయుధీకరణ యిక యెంత మాత్రమూ కేవలం నైతిక సమస్యకాదనీ, మానవాళి మనుగడకు సంబంధించిన సమస్య అనీ యీ పత్రం పేర్కొంది. అణ్వస్త్ర బలం చూపిదిరించడం

ద్వారా శాంతిని సాధించవచ్చుననే సిద్ధాంతంతో సహా నాటో ప్రకటించిన అణ్వాయుధాల సైనికోపయోగ సిద్ధాంతాన్ని మొట్టమొదటి సారిగా ఖండించింది.

ఒకే రకమైన వైఖరులు

ఆయుధపోటీ దూరరోదసికి వ్యాపించకుండా నిరోధించడానికి అంతరిక్ష పరిశోధనలో సహకారా



న్ని అభివృద్ధి పర్చడానికీ ప్రపంచసోషలిజం, అలీనోద్యమాలు చేస్తున్న కృషి, అవినహకరించు కొంటున్న ప్రధాన రంగాల్లో ఒకటి. రోదసిని శాంతి యుత ప్రయోజనాల కోసం పరిశోధించడంలో ప్రపంచదేశాలు పాల్గొనాలని సోవియట్ యూనియన్ ప్రతి పాదించిన దశలవారీ కార్యక్రమం వర్ధమాన దేశాలకు ప్రయోజనకరం. అంతరిక్ష శాస్త్రం, రోదసి ఇంజనీరింగురంగాల్లోని విజయాలు ఆ దేశాల సామాజిక, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతాయి. సోవియట్ యూనియన్ అంతరిక్ష పరిశోధనలో తాను సాధించిన విజయాలను ఇష్టపూర్వకంగానే వర్ధమాన దేశాలతో పాలుపంచుకుంటోంది; భావి జాతీయ అంతరిక్ష కార్యక్రమాలకు అవసరమయ్యే ప్రవీణులకు శిక్షణ నివ్వడంలో సహాయం చేస్తోంది. అలీన దేశాల రోదసి యాత్రికులకు శిక్షణ నిస్తోంది. వీటిలో కొన్ని దేశాల రోదసి యాత్రికులు ఇప్పటికే రోదసి యాత్రలు చేశారు.

అలీనోద్యమమూ, సోషలిస్టు కుటుంబమూ అణ్వాస్త్ర పరీక్షల నిలుపుదలను కోరుతున్నాయి.

అణ్వాస్త్ర పరీక్షలకు స్వస్తి చెప్పడం పట్ల ప్రపంచ సోషలిజానిదీ, అలీనోద్యమానిదీ ఒకే వైఖరి అనడానికి పైనపేర్కొన్న విషయం తార్కాణం.

సాంప్రదాయిక ఆయుధాల తగ్గింపు పట్ల సోషలిస్టు దేశాలకున్నంత ఆసక్తి అలీన దేశాలకూ ఉంది. ఎందువల్లనంటే వాటి భవిష్యత్తు మెరుగుపడాలంటే ఆయుధపోటీ అంతంకావాలి. అది అంతమైతే, వాటి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అపార నిధులు విడుదల అవుతాయి. అలీన దేశాల రాజ్య, ప్రభుత్వ అధినేతల సమావేశం శాంతి, నిరాయుధీకరణకై సోవియట్, అమెరికా దేశాలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశాయని మనకు తెలుసు. అటువంటి విజ్ఞప్తిని అవి బెల్‌గ్రేడ్‌లో జరిగిన తమ మొట్టమొదటి సమావేశంలో, 25 సంవత్సరాల తర్వాత హరారేలో జరిగిన తమ 8 వ సమావేశంలో చేశాయి.

ఈ రెండు సందర్భాలలోను సోవియట్ యూనియన్, అమెరికాలు ప్రతి స్పందించిన తీరు భిన్నంగా ఉంది. అమెరికా ఈ విజ్ఞప్తులను పట్టించుకొనే లేదు. కాని అలీనోద్యమంతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నానని సోవియట్ యూనియన్ చాటి చెప్పింది. తొలి విజ్ఞప్తికి నాటి సోవియట్ ప్రధాన మంత్రి ఇచ్చిన సమాధానంలో ఇలా ఉంది:

"మానవాళిలో మూడవవంతు నివసిస్తున్న తటస్థ రాజ్యాల ప్రభుతాలు శాంతి రక్షణకోసం గొంతెత్తి పిలుపివ్వడం, యుద్ధ సన్నాహాల విధానాన్ని గట్టిగా ఖండించడం యెంతో సంతోషదాయకం. ఇది ప్రపంచ ఘటనా క్రమానికి మరింత ముఖ్యమైనది. ఎందువల్లనంటే మానవాళిలో మరో మూడవ వంతు నివసిస్తున్న సోషలిస్టుకుటుంబ దేశాల విదేశాంగవిధాన లక్ష్యం కూడా యుద్ధాన్ని నివారించడం, శాంతికి దోహదం చేయడం. సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణపై తక్షణమే సంధి జరగాలని కోరుతూ తటస్థదేశాల సమావేశం చేసిన విజ్ఞప్తి సమస్తప్రజల దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది."

(ఫార్ ఈస్టరన్ ఎఫైర్స్ పత్రిక నుండి)

సోవియట్ యూనియన్ ప్రభుత్వ ప్రణాళిక అమలు ఫలితాలు

సోవియట్ యూనియన్ జాతీయాదాయం యీ సంవత్సరం మొదటి మూడు నెలల్లో గత సంవత్సరం యిదే కాలంలో సాధించిన దానికన్నా నాలుగు శాతం పెరిగిందని సోవియట్ ప్రభుత్వ గణాంక విషయాల కమిటీ (గోస్కోమ్ స్టాట్) తెలియ జేసింది. సామాజిక శ్రమ వుత్పాదకత కూడా నాలుగు శాతం పెరిగింది.

పరిశ్రమలు మునుపటికన్నా యెక్కువగా 11,000 మిలియన్ రూబుళ్ళ విలువగల వుత్పత్తులను చేశాయి. యిది ముందుగా నిర్ణయించుకున్న లక్ష్యానికి అనుగుణంగానే జరిగింది. కాని నిర్ణయించుకున్న లక్ష్యాలను అనేక వస్తువుల విషయంలో సాధించలేదు. ప్రభుత్వం పెట్టిన ఆర్డర్లను యంత్రనిర్మాణరంగం నెరవేర్చలేకపోయింది.

వినిమయ సరకుల వుత్పత్తి కూడా నిర్ణయించుకున్న లక్ష్యాలకన్నా తక్కువేజరిగింది. జనాభాకు దుస్తులు, పాదరక్షల సరఫరాలు డిమాండ్ కనుగుణంగా లేవు.

ఫాక్టరీలను సాంకేతిక పరికరాలతో సన్నద్ధం చేయడానికి, పునర్ నిర్మించడానికి యీ కాలంలో 6700 మిలియన్ రూబుళ్లను ఖర్చుచేశారు. యిది గత సంవత్సరం యిదే కాలంలో జరిగిన దానికన్నా 7 శాతం యెక్కువ. సుమారు 800 కొత్తరకాల పారిశ్రామిక వుత్పత్తులను నిర్దుష్టం చేసి, వుత్పత్తి చేశారు.

పరిసరాల పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సోవియట్ యూనియన్ విదేశ వాణిజ్య టర్నోవర్ 31,600 మిలియన్ రూబుళ్ళకు చేరుకున్నది. యిది గత సంవత్సరం యిదేకాలంలో జరిగిన దానికన్నా 8.2 శాతం హెచ్చు.

జనాభా

సోవియట్ యూనియన్ జనాభా 1988 ఏప్రియల్ 1 నాటికి 285.2 మిలియన్లు వుండింది.

పరిశ్రమల అభివృద్ధి.

పారిశ్రామిక వుత్పత్తులు గత సంవత్సరంలోని యిదే కాలంలో జరిగిన దానికన్నా 5 శాతం, శ్రమ వుత్పాదకత 5.4 శాతం పెరిగింది. కార్మికుల సంఖ్య తగ్గింపు, శ్రమ వుత్పాదకత పెరుగుదలతోదీన్ని సాధించడం జరిగింది.

సోవియట్ యూనియన్ ఆర్థిక సముదాయాల కార్యకలాపాలను గోస్ కామ్‌స్టాట్ విశ్లేషిస్తూ ఇంధన, శక్తి సముదాయం ప్రణాళికలో నిర్దేశించిన దానికన్నా యెక్కువ వుత్పత్తి చేసిందని తెలిపింది. ప్రణాళికలోదీని వుత్పత్తి లక్ష్యం యిది. గ్యాస్ కండెన్సేట్‌తో సహా రెండు మిలియన్ల టన్నుల, చమురు, 5,500 మిలియన్ ఘనపు మీటర్ల గ్యాస్, 7.5 మిలియన్ టన్నుల బొగ్గు. కాని ఇంధనం, శక్తి వుత్పత్తులకు సంబంధించిన ప్రణాళికా లక్ష్యాలను అనేక సమ్మేళనలు పరిశ్రమాది సంస్థలు నెరవేర్చలేదని అది పేర్కొంది.

జనవరి-మార్చిలో చిల్లర ధరల ప్రకారమైతే 80,000 మిలియన్ రూబుళ్ళ విలువగల వినిమయ వస్తువులను వుత్పత్తి చేయడం జరిగింది. యిదిగత సంవత్సరంలో యిదే కాలంలో జరిగిన దానికన్నా 5,000 మిలియన్ రూబుళ్ళు యెక్కువ. అనేక మంత్రిత్వ శాఖల పరిశ్రమాది సంస్థలు ప్రణాళికా లక్ష్యాలను పరిపూర్తి చేయలేకపోయాయి.

వ్యవసాయ పారిశ్రామిక సముదాయం.

ఆహార పదార్థాల వుత్పత్తిలో 1988 మొదటి మూడు నెలల లక్ష్యాలను సోవియట్ వ్యవసాయ-పారిశ్రామిక సముదాయపు పరిశ్రమాది సంస్థలు సాధించాయి. 1988 మొదటి మూడు నెలల్లో వ్యవసాయ పరిశ్రమాది సంస్థలు 5.6 మిలియన్ల టన్నుల మాంసం (యిది గత సంవత్సరంలోని యిదేకాలంలో సాధించిన దానికన్నా 2 శాతం యెక్కువ), 17.3 మిలియన్ టన్నుల పాలు (5

శాతం యెక్కువ), 15,600 మిలియన్ గుడ్లు (6 శాతం యెక్కువ) వుత్పత్తి చేశాయి. అయినప్పటికీ కొన్ని చోట్ల ఆహార సరఫరాల్లో యెన్నో లోపాలు జరిగాయి.

సామాజికాభివృద్ధి

ఇదే కాలంలో పౌర వినిమయ నిధి నుండి సోవియట్ పౌరులు 40,000 మిలియన్ రూబుళ్లకు పైగా చెల్లింపులు, ప్రయోజనాలను పొందారు. గత సంవత్సరం యిదే కాలంలో పొందిన దానికన్నా 2,000 మిలి యన్ రూబుళ్ళు యెక్కువ.

దేశ ఆర్థిక వ్యవస్థలో పనిచేస్తున్న ఫ్యాక్టరీ, ఆఫీసు సిబ్బంది సగటు నెలసరి వేతనం యీ కాలంలో 210 రూబుళ్లు వుంది. యిది గత సంవత్సరంలోని యిదే కాలంలో వారు పొందిన దానికన్నా 8 రూబుళ్ళు అంటే నాలుగు శాతం యెక్కువ. సమిష్టి వ్యవసాయ క్షేత్ర రైతులు గత సంవత్సరం లోని యిదే కాలంలో 143 రూబుళ్ళు పొందగా యిప్పుడు మూడు శాతం యెక్కువ అంటే 148 రూబుళ్లు పొందుతున్నారు. పది, అంతకు ముందు సంవత్సరాలనుండీ ఫ్యాక్టరీ, ఆఫీసు సిబ్బంది, వారికుటుంబాలు పొందుతూన్న పెన్షన్లు పెరుగుతూనే వున్నాయి. కనీసం పది సంవత్సరాల నుండి పెన్షన్లు పొందుతూన్న సమిష్టి వ్యవసాయ క్షేత్ర రైతులకు, వారి కుటుంబాలకు కనీస పెన్షన్లు యీ సంవత్సరం జనవరి 1 నుండి పెంచారు.

వైద్య సేవలను మెరుగుపర్చారు. గృహవసతి గత సంవత్సరంలో యిదే కాలంలో జరిగిన దానిక న్నా ఐదుశాతం పెరిగింది.

వుత్పత్తి సాంద్రీకరణ

ఈ సంవత్సరం మొదటి మూడు నెలల్లో దేశ ఆర్థికాభివద్ధిలోని విశిష్ట లక్షణం వుత్పత్తి సాంద్రీ కరణ అని ఏప్రిల్ 25 న మాస్కోలో జరిగిన పత్రికాగోష్టిలో గోస్‌కొమ్‌స్టాట్ డిప్యూటీ చైర్మన్ నికొలాయ్ బెలోవ్ అన్నారు.

ఈ జనవరి - మార్చిలో పారిశ్రామికోత్పత్తి గత సంవత్సరంలోని యిదే కాలంలో కన్నా 5 శాతం పెరిగిందనీ, యీ రంగంలో కార్మికుల సంఖ్యను 400,000 తగ్గించి యీ వుత్పత్తి పెరుగుదలను మొదటి సారిగా సాధించామనీ ఆయన అన్నారు.

పరిశ్రమాది సంస్థలు తమ కాంట్రాక్టులను సమర్థంగా నెరవేరుస్తున్నాయి. గత సంవత్సరం యిదే కాలంలో 97.8 శాతం కాంట్రాక్టును నెరవే ర్చగా యీ సంవత్సరం 99.2 శాతం నెరవేర్చామని బెలోవ్ అన్నారు. కంప్యూటర్లలాంటి యెంతో ముఖ్యమైన వస్తువుల వుత్పత్తి (16 శాతం), సంఖ్యా నియంత్రితయేర్పాట్లు గల ప్రెస్ ఫోర్జింగ్ ప్లాంట్ వుత్పత్తులు (17 శాతం), రోలింగ్ పరికరాలు (31 శాతం) వైద్య పరికరాల (11 శాతం), వుత్పత్తి గణనీయంగా పెరిగినప్పటికీ మొత్తం మీద యంత్రనిర్మాణ పరిశ్రమ అనేక ముఖ్య సూచీల విషయంలో ప్రభుత్వ ఆర్డర్లను నెరవేర్చలేక పోయింది.

సామాజిక రంగంలో 1988 మొదటి మూడు నెలల్లో నిర్ణయాత్మకమైన మార్పు జరిగిందని బెలోవ్ అన్నారు. గత సంవత్సరంలోని యిదే కాలంతో పోల్చిచూస్తే సాధారణ విద్యాపాఠశాలలు 39 శాతం, వృత్తి విద్యా పాఠశాలలు 72 శాతం, ఆస్పత్రులు మూడు శాతం పెరిగాయి. యిది యీ మూడు నెలలకు నిర్ణయించిన లక్ష్యాల కన్నా యెక్కువ. జనాభాకు చెల్లింపుల ప్రాతిపదికపై చేసే సేవలు 13.8 శాతం పెరిగాయి. యీ మూడు నెలల్లో మొత్తం 12.9 మిలియన్ చదరపు మీటర్ల వసతిగల గృహాలను నిర్మించారు. యిది గత సంవత్సరంలోని యిదే కాలంలో జరిగిన దానికన్నా ఐదుశాతం యెక్కువ.

అదే సమయంలో చిల్లర వ్యాపారం పరిధిలో కొంత పెరిగినప్పటికీ దేశం మొత్తంమీద చూచిన పుడు లక్ష్యం నెరవేరలేదని అన్నారు బెలోవ్. మాంసం, పాల వుత్పత్తుల వ్యాపారం విస్తరించి నప్పటికీ, యీ విషయంలో జనాభా అవసరాలను సంపూర్ణంగా తీర్చలేదు. వినిమయ సరకులు అనేకం కొరతగా వున్నాయి. ఇటీవలి గణాంక వివరాల సమీక్ష సందర్భంగా కూడా బయటపడ్డ "ఖాళీస్థలాలను" కనపడకుండా దాచిన మండలాల"ను లేకుండా చేయడం సోవియట్ సమాజంలో నానాటికీ పెరుగుతున్న ప్రజాస్వామ్యీ కరణ పరిస్థితుల్లో మా విధిగా మేము భావిస్తున్నాం. సామాజిక రంగంలో మన విజయాలకు, లోపాలకు సంబంధించిన వస్తుగత చిత్రణను విస్తృత ప్రజానీకానికి సమర్పించాం. అది పునర్ నిర్మాణ సృష్టికి సంబంధించిన కర్తవ్యాలపై పట్టును సంపాదించ డానికి సమస్తశక్తులను కూడగట్టేందుకు తోడ్పడు తుంది.

(26.4.1988)

సోవియట్ యూనియన్‌లో — సత్వర సామాజిక,

కీలకమైన రాజకీయ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడంలో, తన సార్వత్రిక విధానాన్ని నిర్ణయించడంలో సి.పి.ఎస్.యు. శాస్త్రాధారాలు గల సైద్ధాంతిక ప్రతిపాదనలను ఆధారంగా చేసుకుంటుంది. నేడు జరుగుతున్నది యిదే. సి.పి.ఎస్.యు. సార్వత్రిక విధానానికి సత్వర సామాజికాభి గురించిన భావన ప్రాతిపదికగా వుంది. పార్టీ 27 వ మహా సభ ఆమోదించిన అని పత్రాల్లోని సారాంశమిదే.

1
ఈ భావనను రూపొందించిన తీరు

వాస్తవ జీవితంలోని వైరుధ్యాలనుంచి ఉత్పన్నమైన త్వరీకరణ భావం, దేశ పరిస్థితి మరింత లోతుగా అవగాహన అయిన కొద్దీ, దేశ ఆర్థిక, సామాజికాభి వృద్ధిని త్వరితం చేయాలన్న సమగ్రమైన, శాస్త్రధారాలు గల భావనగా మారింది. దేశ ప్రగతి అవసరాలకూ (అవకాశాలకూ కూడా), స్థిరంగా పడిపోతున్న ఆర్థికాభివృద్ధి రేట్లకూ మధ్య హెచ్చుతూ వున్న వైరుధ్యం ఈ భావనను రూపొందించ డానికి ప్రేరణ అయింది.: ఆర్థిక స్తబ్దతవల్ల అనేక ప్రతికూల సామాజిక పరిణామాలు, సాంస్కృతిక, నైతిక వక్రీకరణలు తలయెత్తాయి. యీ వైరుధ్యాలు ప్రమాదకరంగా పెచ్చరిల్లడం వల్ల, ప్రమాదకరంగా విషమించడంవల్ల ఆంతరంగిక, విదేశాంగ విధాన సమస్యలను ఫలప్రదంగా పరిష్కరించే సోవియట్ యూనియన్ శక్తి దెబ్బ తినింది.

యీ పరిస్థితికి కారణాలను ఆత్మ విమర్శ దృష్టితో సి.పి.ఎస్.యు. నాయకత్వం 27 వ పార్టీ మహాసభలో యిలా చెప్పింది: "మన రాజకీయ, ఆచరణాత్మక కార్యకలాపాల్లోని లోపాలన్ను ఆర్థికవ్యవస్థ లోని, సామాజిక, నైతిక రంగంలోని ప్రతికూల ధోరణులను, వాటికి గల కారణాలను పార్టీకి, ప్రజలకు చిత్తశుద్ధితో దాపరికం లేకుండా చెప్పటం తన ధర్మమని సి.పి.ఎస్.యు. నాయకత్వం భావిస్తోంది.

దేశ ఆర్థిక వ్యవస్థ విస్తృతాభివృద్ధి రూపాలను అనుసరిస్తూ వచ్చింది. ఈ విధమైన అభివృద్ధికి గల అవకాశాలు అంత కంతకు తరిగిపోతున్నా

ఆర్థిక అభివృద్ధి

యని 1960 లలోనే స్పష్టమైంది. అది ఉత్పాదక శక్తుల అభివృద్ధికి ఊపు యివ్వలేదు; సత్వర శాస్త్ర, సాంకేతిక పురోగతికి తోడ్పడలేదు; మానవీయ అంశానికీ ఉత్తేజమివ్వలేదు. యీలోట్లను తొలగించ డానికై 1965 సెప్టెంబర్ పార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆర్థిక సంస్కరణకు నాంది పలికిన ఆ తీర్మానమూ, అసలు ఆ సంస్కరణకూడా అభివృద్ధికి అడ్డు తగులుతున్న అంశాలనూ సమగ్రంగా పరిగణనకు తీసుకోలేదు. అందువల్ల ఆచర్యలు ఆర్థికాభి వృద్ధిలోతీవ్రమైన మార్పు తీసుక రాలేక పోయాయి. దీనికి కారణాలేమిటో లోతుగా పరిశీలించడానికి బదులు పార్టీ నాయకత్వం సమస్యలను బయట పెట్టకుండా మరుగు పుచ్చింది.

1970 ల పుత్తరార్థంలో ఆర్థికాభివృద్ధి చిక్కులు మరింత ప్రబలమయ్యాయి. 1979 లో సి.పి.ఎస్.యు. కేంద్రకమిటీ, యు.ఎస్.ఎస్.ఆర్. మంత్రి మండలి ఆర్థిక యంత్రాంగాన్ని ప్రణాళికా వ్యవస్థను మరింత మెరుగు పర్చడానికి ఒక కొత్త తీర్మానాన్ని ఆమోదించాయి. కానీ, అది కూడా ఫలితమివ్వలేదు. 10 వ పంచవర్ష ప్రణాళికాకా లంలో పెరుగుదల రేట్లు దాదాపు రెండింతలు పడిపోయాయి. దేశాభివృద్ధి సార్వత్రిక సమస్యల మధ్యగల సంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని, వాటిని విశ్లేషించడం జరగలేదు. ఆహార సరఫరాలో ఏర్పడిన చిక్కులు దీన్ని స్పష్టంగా చూపాయి. ఆ రంగంలో కూడా పొరపాటు అంచ నాలను వేశారనడానికి యిది సాక్ష్యం. అత్యవస రంగా ఆమోదించిన ఆహార కార్యక్రమం ఈ రంగంలో దుస్థితికి దారి తీసిన కారణాలను, తప్పులను లోతుగా పరిశీలించ లేదు. అందులో ప్రతిపాదించిన చర్యలు నినాదాలుగా, విజ్ఞప్తులుగా పుండిపోయాయి.

1982 లో దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిస్థాయి ఎన్నడూ లేనంత పడిపోయింది. జాతీయాదాయం వార్షిక పెరుగుదల రేటు 2.6 శాతమే ఉండింది.

1982 నవంబర్లో యూరి అంద్రోపోవ్ అధ్వర్యానగల పార్టీ నాయకత్వం పరిస్థితి ప్రమాదకరంగా ఉందని గమనించి సి.పి.ఎస్.యు కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో సత్వరాభివృద్ధి జరగాలన్న

సోవియట్ యూనియన్‌లో సత్వర సామాజిక, ఆర్థిక అభివృద్ధి

భావాన్ని ప్రతిపాదించింది. ఆర్థికాభివృద్ధి రేట్లను త్వరిత పర్చడానికి, జాతీయాదాయాన్ని పారిశ్రామిక వ్యావసాయక ఉత్పత్తిని చిల్లర వర్తక పరిమాణాన్ని పెంచడానికి తాము తలపెట్టామని అంద్రపోవ్ చెప్పారు. లోతుగా వేరూనిన లోపాలను తొలగించ డానికి సి.పి.ఎస్.యు. నాయకత్వం దృఢమైన

చర్యలు తీసికుందికూడా. అయితే, సమూలమైన మార్పును తీసుకు రావడం సాధ్యం కాలేదు. 1984 లో రాజకీయ, ఆర్థిక పరిస్థితి క్షీణిస్తూనే వచ్చింది. ఆర్థిక రంగంలోని వక్రీకరణలు సోషలిజం వికృత రూపాలుగా అంత కంతకు తలయెత్తసాగాయి.

1985 మార్చి, ఏప్రిల్ సి.పి.ఎస్.యు. కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశాల తర్వాత, మొత్తం పరిస్థితిని లోతుగా విశ్లేషించిచూడటం వల్ల త్వరీకరణ భావం అవగాహన కావడంతో అది, సోవియట్ సమాజ సాంఘిక, ఆర్థిక అభివృద్ధి త్వరీకరణ భావనగా మారింది.

2
ఈ భావన సమగ్ర స్వభావం

పార్టీ మహాసభకు కేంద్రకమిటీ రాజకీయ నివేదికను సమర్పిస్తూ మిహయిల్ గొర్బచేవ్ ఇలా చెప్పారు: "త్వరీకరణ అంటే ఏమిటి? అన్నిటికన్నా ముందు ఆర్థికాభివృద్ధి రేటును పెంచటం అయితే, అంతే కాదు. ఒక నూతన గుణాత్మక మైన పెరుగుదల అని దాని తాత్పర్యం."

ఆతాత్పర్యాన్ని వివరించే సి.పి.ఎస్.యు. కార్యక్రమం త్వరీకరణ భావనను యిలా నిర్వచిస్తూంది: "ఇది, సోవియట్ సమాజంలో జీవితసమస్త రంగాలను గుణాత్మకంగా మార్చేందుకు ఉద్దేశించిన పార్టీ వ్యూహాత్మక పంథా: అంటే, శాస్త్ర, సాంకేతిక విప్లవ విజయాల ప్రాతిపదికపై సోవియట్ సమాజపు పాదార్థిక, సాంకేతిక పునాదిని సమూలంగా పునర్నిర్మించడం; సామాజిక సంబంధాలను, ముఖ్యంగా ఆర్థిక సంబంధాలను నిర్దుష్టంగా రూపొందించడం; శ్రమ అంతస్సారంలో, స్వభావంలో, ప్రజాజీవితపు భౌతిక, సాంస్కృతిక పరిస్థితులలో ప్రగాఢమైన మార్పును తీసుకరావడం; రాజకీయ, సామాజిక భావజాల సంస్థల మొత్తం వ్యవస్థను ఉద్దీప్తం చేయడం."

సోవియట్ సమాజం ప్రధానమైన కార్యకలాపాలకు చెందిన అన్ని రంగాలలోను నూతనావధుల వైపు పురోగమిస్తుందన్న మాట. సమాజ జీవితంలోని అన్ని ప్రధాన రంగాలలో తలపెట్టిన మార్పులు ఒక దానితో ఒకటి ముడివడి ఉన్నాయి. యితర రంగాలలో మార్పులను ప్రవేశపెట్టకుండా ఏ ఒక రంగంలోను మార్పులు తీసుకు రావడం అసాధ్యం. ఉదాహరణకు ఫ్యాక్టరీలూ, తదితర సంస్థలలో స్వయంపాలనను ప్రవేశపెట్టనిదే సమగ్ర వుత్పత్తి ఖర్చులు మదింపు సూత్రం ప్రాతిపదికపై ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం అసాధ్యం.

సత్వర సామాజిక, ఆర్థికాభివృద్ధి భావన సోషలిజాన్ని నిర్దుష్టం చేసే వ్యూహాత్మక, దీర్ఘకాలిక సాధనాన్ని సమకూరుస్తోంది. దానిలోని ప్రధానాంశాలు సామాజిక యంత్రాంగంలోని పాత కొలుకులను తొలగించి వాటి స్థానం వహిస్తాయి. సామాజిక, ఆర్థికాభివృద్ధిని త్వరిత పర్చటానికి సామాజిక సంబంధాలను (ప్రధానంగా ఆస్తిసంబంధాలను, ఉత్పత్తి సంబంధాలను, ఆర్థిక, మేనేజిమెంటు యంత్రాంగాలను) మార్చడం అవసరం. ప్రధానంగా ప్రజలు సోషలిస్టు స్వయంపాలనను అమలు జరపాలి. ప్రత్యక్ష, పరోక్ష, ప్రజాస్వామ్యాన్ని పెంపొందించాలి. మానవీయ అంశాన్ని ఉద్దీప్తం చేయడానికి ఉద్దేశించిన ఈ మార్పులు సోషలిస్టు సమాజ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతాయి. త్వరీకరణ భావాన్ని అమలు జరిపే రంగాలలో రెంటిని మాత్రమే (ఆర్థిక, రాజకీయ రంగాలను) తీసుకొని పరిశీలిస్తాం. యెందువల్లనంటే ఈ రెండు రంగాలు అతి సన్నిహితంగా ముడిపడి వున్నాయి. పరిష్కరించ వలసిన క్లిష్టమైన, ముఖ్యమైన సమస్యల్లో యెక్కువ భాగం వీటిలోనే ఉన్నాయి.

3
ఆర్థిక రంగంలో మార్పులు

ఆర్థిక రంగంలో కర్తవ్యమిది. జాతీయార్థిక వ్యవస్థను సాంద్రాభివృద్ధి మార్గానికి మళ్ళించి దాన్ని మౌలికంగా ఒక నూతన స్థాయికి తీసుకుపోవడం. సామాజిక శ్రమ ఉత్పాదకతను, ఉత్పాదితాల నాణ్యతను, ఉత్పాదన సామర్థ్యాన్ని ప్రపంచంలో కెల్లా అత్యున్నతస్థాయికి పెంచటం అవసరం. యీవిధంగా 2000 వ సంవత్సరానికి దేశ ఉత్పత్తిని స్తోమతను రెండింతలు పెంచాలని, శ్రమ ఉత్పాదకతను రానున్న 15 సంవత్సరాలలో 130-150 శాతం పెంచాలని తలపెట్టారు.

ఈ లక్ష్యాలను సాధించడానికి (1) శాస్త్ర, సాంకేతిక ప్రగతిని త్వరిత పర్చటం, (2) సామాజిక ఉత్పత్తిని పునర్నిర్మించటం, (3) సోషలిస్టు ఉత్పత్తి సంబంధాలనూ, ఆర్థికరంగాన్ని నడిపే పద్ధతులనూ మెరుగుపర్చటం అవసరం. పై (1),(2) విషయాల్లో ఆచరణాత్మక చర్యలను తీసుకోవడం జరిగింది. అతి ముఖ్యమైన (3) వ విషయంలో భావి మార్పులను గురించి మనకింకా స్పష్టమైన అభిప్రాయాలు లేవు. పురోగమనాన్ని అడ్డుకొనే అంశాలను తొలగించడంలో, వాటిని బట్టబయలు చేయటంలో మనం మరింత ధైర్యంతో వ్యవహరించాలి.

ఈ రంగంలో లోగడ జరిగిన పొరపాట్లను పార్టీ నిర్మొహమాటంగా పేర్కొంది. ప్రత్యేకించి ఉత్పాదక శక్తుల అభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఉత్పత్తి సంబంధాలు ఉండేలా కృషి జరగలేదని పేర్కొనడం జరిగింది. ఈ అనుగుణ్యత అదంతకదే నెలకొనదనీ, సోషలిజం తాలూకు మొత్తం ఆర్థిక వ్యవస్థను నిర్దుష్టం చేయడానికి నిరంతరం అక్ష్య శుద్ధితో పనిచేయాలని మిహాయిల్ గోర్బచేవ్ చెప్పారు. మందకొడి తనం వల్ల, యధాతధ వాద ఆలోచనా సరళి వల్ల, పని పద్ధతులను మార్చే ఇష్టమూ, సామర్థ్యమూ లేకపోవడంవల్ల వైరుధ్యాలను సకాలంలో వెల్లడి చేసి పరిష్కరించడం లేదని ఆయన చెప్పారు. సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాల్లో ఆస్తివాస్తవ స్వభావాన్ని సరిగా అవగాహన చేసుకోవాలి. దాన్ని లాంఛన ప్రాయంగా కాక చేతల్లో సామాజికీకరించడానికి చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే వాస్తవ త్వరీకరణను సాధించగలం

4
రాజకీయ రంగంలో మార్పులు

రాజకీయ రంగంలో కర్తవ్యం అధికారికంగా ప్రజల సోషలిస్టు స్వయంపాలనను ప్రవేశ పెట్టడం. సోవియట్ యూనియన్‌లో యిప్పుడున్న రాజకీయ వ్యవస్థ ప్రజల సోషలిస్టు స్వయంపాలనకు మూర్తీ భావమని అనుకోవడం హానికరం. సమాజ వ్యవహారాలనన్నిటినీ ప్రజల ప్రయోజనాలకు దోహదకరంగా నిర్వహించడమేకాక, ప్రజలే స్వయంగా తమ సంకల్పాను సారంగా ఆవని చేయగల పాలనారూపమే ప్రజల స్వయంపాలన అని, మార్క్సిజం చెబుతుంది. వేరు మాటల్లో శ్రామికులు తమ అధికార విధులను తమ ప్రతినిధులకు అప్పజెప్పరన్న మాట. తమ విధులను శ్రామికులు స్వయంగా నిర్వహించినప్పుడే సమాజం నుంచీ వేరువడి ఉన్న "ఒక ప్రత్యేక రాజ్యాంగ యంత్రం" క్రమక్రమంగా డుల్లి పోయి ప్రాతినిధ్య ప్రజాస్వామ్య స్థానంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం నెలకొంటుంది. శ్రామిక ప్రజలు యావన్మందీ నిర్ణయాలు చేయడంలోను, వాటిని అమలు జరపటంలోను పాల్గొన్నప్పుడే యిది సాధ్యం.

సోవియట్ సమాజం ఇంకా ఆ అభివృద్ధి దశను అందుకో లేదు. సోషలిజంలో స్థాపించవలసింది సోషలిస్టు ప్రజా స్వయంపాలననే తప్ప కమ్యూనిస్టు ప్రజాస్వయంపాలనను కాదు. దానికింకా రాజకీయ స్వభావమున్నప్పటికీ రాజ్యా సమాజ వ్యవహారాలను నడిపే ప్రజాతంత్ర వ్యవస్థగా పనిచేయనారంభించాలి. కాబట్టి, ప్రజాస్వామ్యాన్ని గణనీయంగా అభివృద్ధి చేయకుండా ప్రజలసంపూర్ణ స్వయంపాలనా సూత్రాన్ని అమలు జరపడం అసూహ్యం. సోషలిజంలో యావన్మంది

చేకూర్చటం, ప్రజల చొరవకూ, సృజనశీలతకూ, నిజమైన విప్లవ కరమార్పుకూ అవకాశమివ్వడం నేటి పార్టీ, ప్రజల ప్రధాన కర్తవ్యమని పార్టీ కేంద్ర కమిటీ రాజకీయనివేదిక నొక్కి చెప్పింది.

సోవియట్ యూనియన్‌లో సత్వర సామాజిక, ఆర్థిక అభివృద్ధి

శ్రామిక ప్రజలు ఉత్పత్తి సాధనాలకు సహయజమానులు. కార్మిక నియంతృత్వం ప్రారంభంలో, "శ్రామిక ప్రజల కోసం ఉన్న ప్రభుత్వంగా" ఉండగలదు. "శ్రామిక ప్రజలే స్వయంగా నిర్వహించే ప్రభుత్వంగా" ఉండజాలదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి: శ్రామిక ప్రజల నిరక్షరాస్యత, విశాల ప్రజల రాజకీయ మందకొడి తనం మొదలైనవి. విప్లవానికి పూర్వం రష్యాలో నిరక్షరాస్యత వుండింది. దీర్ఘకాలికమైన బూర్జువా ప్రజాతంత్ర సంప్రదాయాలు లేవు. యిది గమనార్హం.

కార్మిక వర్గం అధికారం కైవసం చేసుకున్న నాటినుండి శ్రామిక ప్రజల' స్వయం పాలనకు మారడం కార్మిక వర్గాని కెదురయ్యే ఆచరణాత్మక కర్తవ్యమని మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌లు భావించారు. ఈ విషయాన్ని గుర్తుచేస్తూ మిహాయిల్ గొర్బచేవ్ ఇలా నొక్కి చెప్పారు: "మేనేజిమెంటులో అంటే సామాజిక, ఆర్థిక నిర్ణయాలను రూపొందించడంలో, వాటిని అమలుజరవడంలో శ్రామిక ప్రజల అధికాధిక విస్తృత భాగాలు ఆచరణాత్మకంగా పాల్గొనేలా 'చేయటమే ఈ భావము ఖ్యాంశమని వారి అభిప్రాయం." ఇదంతా కూడా న.పి.ఎస్.యు. కార్యక్రమం కొత్త కూర్పులో పొందు పర్చడం జరిగింది.

5

అభివృద్ధి త్వరీకరణకు అవసరమైన పరిస్థితులు - దాని మార్గాలు

ఆర్థికాభివృద్ధి లోని ప్రతికూల ధోరణులను తొలిగించటం, ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలను

అయితే ఈ లక్ష్యాన్ని ఎలా సాధించాలి? ఇందుకు కావలసినది ఒక్కటే.- సోషలిజం మౌలిక సూత్రాలను, ముఖ్యంగా ప్రజల స్వయంపాలన సూత్రాన్ని ఉత్పత్తి సాధనాలపై ప్రజల సహయాజమాన్య సూత్రాన్ని అమలు పర్చడం. నేడు రాజకీయ ఆర్థిక వ్యవస్థ నాయకత్వ దొంతరలతో కూడిన పిరమిడ్‌లా ఉంది. దీనిలో ప్రతి కార్మికుడు, ప్రతి ఉద్యోగి పైఉద్యోగులమీద, పై సంస్థల మీద ఆధారపడి ఉన్నారు. తమకిందివారితో తమకుగల సంబంధాలపై వారు ఆధారపడి లేరు. ఈ పిరమిడ్‌ను తల్లక్రిందులు చేయాలి. ప్రతి అధికారి తనకింద ఉన్న పనివారిపై, శ్రామిక ప్రజలపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉండేలా చేయాలి. ఇది నిరంకుశాధికారవు వక్రీకరణలను, పైవారి అడుగులకు మడుగులొత్తడం వంటి దుష్పరిణామాలను తొలగిస్తుంది. నాయక స్థానంలోని రాజకీయ కార్యకర్తలను, ఆర్థిక కార్యనిర్వాహకులను వృత్తిలో వారి సామర్థ్యాన్ని బట్టి మాత్రమే నియమించడానికీ, ప్రమోట్ చేయడానికీ తోడ్పడుతుంది. పాలకపార్టీ తనకు ప్రజలిచ్చిన నాయకత్వ విధులను వదులుకోదు. అయితే, అదిపై సూత్రాన్ని ఫలప్రదంగా అమలు జరిపేందుకు తన పలుకుబడిని ఉపయోగిస్తుంది. ప్రజాపాలన సూత్రం అమలు జరగడానికి ప్రజలు మాటల్లో కాక చేతల్లో సంపూర్ణ పాలకులయ్యేలా రాజకీయ వ్యవస్థను పునర్నిర్మించటం అవసరం. అన్ని రాజ్యాధికార స్థాయిల్లో తమ రాజకీయ ప్రతినిధులను ప్రజలే నామినేట్ చేయడానికి, ఎన్నుకోవడానికి, వెనక్కి పిలిపించడానికి వీలైన పరిస్థితి నెలకొనేలా పార్టీ కృషి చేస్తుంది. సోషలిస్టు యాజమాన్య సూత్రం అమలు జరగడానికి మేనేజిమెంటు రంగంలో అధికారాలు, విధులు పునర్విభజితం కావాలి. ప్రభుత్వ శాఖలకు ఉత్పత్తి సమిష్టి సంస్థలకు మధ్య ఆయా విధులను విభజించి వాటిని చట్టబద్ధం చేయవలసి ఉంటుంది. శాసనాలు పాటించటం జరిగేలా ప్రభుత్వ, పౌరసంస్థలు కచ్చితమైన అజమాయిషీ చేస్తాయి.

ఒప్పించాలి ఆదేశించరాదు

మిహాయిల్ పల్తరానిన్

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 19వ జాతీయ సమావేశం జూన్ 28న ప్రారంభమవుతుంది. దాని ప్రధాన లక్ష్యాలను గత వేసవిలో నిర్దేశించారు. సంస్కరణ కృషిని గురించి 'మధ్యంతర' సమీక్షను అది జరపాల్సివుంది. ఆ కృషిని ముందుకు తీసుకుపోయేందుకూ, పార్టీ, సమాజ జీవితంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించేందుకూ సాధించాల్సిన కర్తవ్యాల్ని పార్టీ సంస్థలకు అది నిర్దేశించాల్సి వుంది.

పార్టీ జాతీయస్థాయి సమావేశంలో చాలా క్లిష్టమైన అంశాలు, అసాధారణమైన సమస్యలు చర్చకు రానున్నాయి. సంస్కరణ మార్గదర్శకత్వాన్ని గురించి పార్టీ సంస్థల్లో ఇటీవలి నెలల్లో జరుగుతున్న చర్చలు జాతీయ సమావేశానికి చేస్తున్న ప్రతిపాదనలు దీన్ని సూచిస్తున్నాయి.

సంస్కరణక్రమాన్ని తిరుగులేని విధంగా పురోగమింపజేయడం, నమ్మదగ్గవిధంగా ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడం, కార్యనిర్వాహణ అధికారుల పరిధిని నిర్ణయించడం, రాజకీయ యంత్రాంగ స్వరూపాలను మెరుగుపర్చడం - యిందుకు ఒక యంత్రాంగాన్ని నెలకొల్పడంగురించి జాతీయ సమావేశం పరిశీలించాలని పార్టీ సంస్థలకు పత్రికలకు ముఖ్యంగా జాతీయస్థాయి పత్రికలకు వస్తున్న ఉత్తరాలు హెచ్చుగా సూచిస్తున్నాయి.

పునర్నవ తర్కం స్తంభన 'తర్కం' మధ్య స్పర్థ

నిజమే. పునర్నవ హేతు తర్కం యీ విధమైన సమస్యలను ముందుకు తెస్తుంది. అయితే సోవియట్ సమాజంలో విస్తృతాభివృద్ధి పద్ధతులు ప్రధానంగా సాగిన దశాబ్దాల కాలంలో పేరుకుపోయిన సమస్యలన్నిటినీ ఒకేదెబ్బతో పరిష్కరించివేయడం సాధ్యంకాదన్నది విజ్ఞతాయుత భావం.

'విస్తృత' అనే మనస్తత్వం ఆర్థిక వ్యవస్థలోనే గాక పార్టీ జీవితంలో కూడా రూపుదిద్దుకుంది. పార్టీ కంట్రోలు ఎంతగా విస్తరించిందీ అంటే ఎవరూ వ్యక్తిగతంగా సొంత నిర్ణయాలు చేయడానికి అవకాశమే లేకుండాపోయింది. నాయకత్వపు సార్వజ్ఞత' సకల విషయాల. లోతుపాతుల్ని యెమాత్రం అవగతం చేసుకోదు. లేకపోయింది. అది శాస్త్రవిరుద్ధమైన వత్తిడితో కూడిన ఎత్తుగడలకు, ఆదేశాలద్వారా మేనేజిమెంటు నిర్వహణకు, తలకుమించిన పరిపాలనా వ్యవస్థకు, సిబ్బందిలో చాలామంది కనబర్చే బాధ్యతారాహిత్యానికి దారితీసింది. పార్టీ యంత్రాంగం, రాజ్యయంత్రాంగం విధులలో డూప్లికేషన్ ఏర్పడింది.

1985 ఏప్రిల్ నుంచి చాలా మార్పు వచ్చింది. సంస్కరణను, మరింత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించాలన్న తన విధానాన్ని అమలు

పర్చేందుకు పార్టీ ఏక రీతిగా కృషిచేసింది మరింత వ్యక్తిస్వేచ్ఛ, రాజకీయ అవగాహన పెరగ డానికి యిది వీలుకల్పించింది. తమ జీవిత కాలంలో ఇక మార్పు చూడలేమేమో అని నిరాశ పడి పోయిన వారెందరినో మేనేజిమెంటులో కొత్త పద్ధతులు, ప్రజల స్వయంపాలనా భావాలు పునరుత్తేజితుల్ని చేశాయి.

నిషేదాలుగాని, ఆదేశాల పద్ధతిపని సరళిగాని పనికి రావన్న సూత్రబద్ధ అంశాన్ని యీ కొత్త అనుభవం ముందుకు తెచ్చింది. పూర్తి కాలం పనిచేసే పార్టీ సిబ్బంది యీ సంస్కరణ ఉద్య మంలో జాతీయ వ్యాపితంగా పాల్గొనడం యింకా జరగలేదన్న వాస్తవమూ వెలుగులోకి వచ్చింది.

కాలంతో సమంగా ముందడుగు

పార్టీ పని సరళిని సాంస్కృతికంగా ఉన్నతీకరించాలి. అందుకు యివి అవసరం: విజ్ఞత్వాయుతమైన విధంగా సిబ్బంది నియామకం, కేవల పెత్తనం బదులు మేధాపరమైన శక్తితో తర్కబద్ధమైన పద్ధతులతో ఒప్పించడం, అనాలోచిత నిషేదాలకు బదులు విజ్ఞతను వినియోగించేడం చట్ట ప్రకారం నిషేధం కానివన్నీ అనుమతించదగ్గవే అనే సూత్రాన్ని వాస్తవంలో అమలు పర్చడం, శాస్త్రబద్ధమైన విశ్లేషణపై ఆధారపడి వ్యవహరించడం, అస్తవ్యస్త మేనేజిమెంటుకు బదులు సమాజాన్ని ముందుకు తీసుకు పోయేందుకు వ్యూహాన్ని మార్గదర్శనను సరైనవిధంగా రూపొందించడం.

పార్టీ పని సరళిలో చూపే ఉన్నత సాంస్కృతిక విలువలు పార్టీ సంస్కృతికి నిదర్శనం రాజ్యంలో, సమాజంలో అధికార పార్టీగా సి పి ఎస్ యు కు ఒక ప్రత్యేక స్థానం వుంది. దాని నైతిక బలం మొత్తం సమాజ ఆరోగ్యానికి మౌలికమైంది. అందువల్లే పార్టీ జాతీయ సమావేశం సన్నాహాలను పార్టీయేతర ప్రజలు ఎంతో ఆతృతగా గమని స్తున్నారు.

పార్టీ ఆంతరంగిక ప్రజాస్వామ్యాన్ని విస్తరిం చాల్సిన తక్షణ అవసరాన్ని గురించి అన్ని తరగ తులవారూ నొక్కి చెప్పుతున్నారు.. ఈ సమస్యకు అనేక పార్శ్వాలున్నాయి. ఒక పార్టీకి గల సాధికారత దాని నిర్వహణ తీరునుబట్టి దానిలో విమర్శకుగల స్థానాన్ని బట్టి చాలవరకు ఆధారపడివుంటుంది. విమర్శించినవారికి తగు రక్షణ కల్పించడం అన్నది పార్టీ ప్రమాణంగా అమలు జరిపితే ముందడుగు వేయడానికి ఎంతో తోడ్పడుతుంది.

అధికారాన్ని పంచడం, ప్రతిష్టను పెంచడం

తక్షణావశ్యకతను సంతరించుకున్న యీ సమస్యలను యితర సమస్యలను పరిష్కరించ డంద్వారా ప్రభుత్వంతో సామాజిక సంస్థలతో తన సంబంధాలను పార్టీ నిజమైన ప్రజాస్వామిక, నిర్మా ణాత్మక ప్రాతిపదికగా ఏర్పరచుకుంటుంది. కార్య నిర్వాహణ అధికారాలను సోవియట్లకే పూర్తిగా అప్పగించడం విధుల పంపిణీలో ముఖ్య సమస్య. అలా అప్పగించడం హేతుబద్ధమూ విజ్ఞతాయు తమూ అనీ చర్చలో పాల్గొంటున్నవారంతా చెబుతు న్నారు. అయితే దీనివల్ల పార్టీ స్థానాలు బలహీన పడవచ్చన్న అనుమానాల్ని పార్టీ సభ్యులలో వయోవృద్ధులైన వారు వ్యక్తం చేస్తున్నారు.

దానివల్ల పార్టీ తన స్థానాల్ని మరింత సుదృఢం చేసుకుంటుందని నా అభిప్రాయం.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 19వ జాతీయ సమావేశం ఈ దిశలో ఒక ముఖ్యమైన ముందంజ. ఇది రెండు మహా సభలమధ్య కాలంలో జరుగు తున్నప్పటికీ సంస్కరణ ఉద్యమ రెండవ దశలో జరుగుతోంది. ఈ దశ లక్ష్యాలలో ప్రాధమ్యతల్లో మొదటిదశకన్నా ఎంతో సంక్లిష్టమైంది.

అడగండి

చపత్రాం

ప్రజాస్వామ్యమంటే ప్రజాపాలన అని ప్రతి పాఠశాల విద్యార్థీ చెబుతాడు. కొందరు సమానతకు, సమాన హక్కులకు ప్రాముఖ్యమిస్తారు. మరి కొందరు బాహాటతకు ప్రాముఖ్యమిస్తారు. ప్రజాస్వామ్యమంటే ప్రజలచే పాలన, వ్యక్తిగత స్వేచ్ఛలు, సమానత అని, యివి చట్టబద్ధమైనవని విజ్ఞానసర్వస్వం చెబుతోంది. ఇక, సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని తీసుకుంటే అది దోపిడీ నిర్మూలనపై, సోషలిజం విజయంపై ప్రజలు పూర్తిగా ఆచరణలో అమలు జరిపే అధికారంపై ఆధారపడింది. దీన్ని ఎప్పుడో సాధించామని మనం వాదించవచ్చు. మనకు ప్రజాతంత్ర రాజ్యాంగం ఉందని, దోపిడీ వర్గాలు లేవని ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటున్నామని వాదించవచ్చు. అట్లయినప్పుడు మెరుగుపర్చటానికేముంది? కానీ, ప్రజాస్వామ్యమంటే అంత మాత్రమే కాదు.

మానవ హక్కులు : చట్టానికి సంబంధించిన అంశాలు

నికొలాయ్ పొపోవ్ (డాక్టర్ ఆఫ్ హిస్టరీ)

మొదటి విషయం, అధికార సంస్థలకు ప్రజాప్రతినిధుల ఎన్నిక ప్రజాస్వామ్యానికి నాంది మాత్రమే. ఎన్నిక జరగటం ప్రజాస్వామ్యానికి మొదటి షరతు తప్పదానికి హామీ కాదు. పరిపాలనలో ప్రజలు విస్తృతంగా పాలు పంచుకోవడం తరువాతి ముఖ్యాంశం. సమాజం అటు పాలకులుగా యిటు పాలితులుగా అటు ప్రజాబాహుళ్యంగా, యిటు కొద్దిమందిగల ఉన్నత శ్రేణిగా విభజితం కాకుండా నివారించడానికి ఇది అవసరం.

రెండవ విషయం. సోషలిస్టు రాజ్యంలోని పౌరులకు, దాని అధికార సంస్థలకూ మధ్య సరియైన సంబంధాన్ని మనం కనుగొనవలసి వుంది. పాలక సంస్థలంటే మనకున్న భయం పోవాలి. ప్రజల రాజకీయ చైతన్యం పెరగాలి. ఒక దేశపౌరులకు, ప్రభుత్వ సంస్థలకు కొన్ని హక్కులున్నాయని, పరస్పర బాధ్యతలున్నాయని సోవియట్ అధికారం పూర్తిగా ఉన్నతాధికారుల్లోనే ధఖలువడి లేదని- అందరూ శాసనాలు పాటించవలసి ఉంటుందని చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బ్యూరాక్రటిక్ తాఖీదులను, ఆదేశాలను ప్రతిఘటించాలని ప్రజలు తెలుసుకొనేందుకు రాజకీయ చైతన్యం అవసరం. మన దేశంలో ఉన్నది ప్రజాధికార వ్యవస్థే. కానీ, ప్రతి ప్రజా ప్రతినిధీ మానవమాత్రుడే. అతడు తప్పుచేయడని, అతనికి బలహీనతలు, స్వార్థచింతనలు లేవని సోషలిం హామీ ఇవ్వదు. కాబట్టి, అధికార సంస్థలపై ప్రజల అజమాయిషీ బలహీన పడరాదు సరికదా మరింత కట్టుదిట్టం కావాలి.

"స్వేచ్ఛ" అన్న పదం ఇటీవల దాదాపు వాడుకలో లేకుండా పోయింగి. కాని, స్వేచ్ఛ ప్రజా

తంత్రీకరణ విశిష్ట లక్షణాల్లో ఒకటి. మన ప్రజాతంత్ర స్వేచ్ఛకు రాజ్యాంగ చట్టం హామీ యిస్తోంది. కాని, నిత్యజీవితంలో ప్రమాణాలనూ, నడవడినీ కేవలం రాజ్యాంగ చట్టమేగాక అనేకానేక శాసనాలు, తాఖీదులు, ఆదేశాలు, ఆంక్షలు నియంత్రిస్తున్నాయి.

స్వేచ్ఛ అంటే ముఖ్యంగా, చట్టం నిషేధించని దాన్ని చేయగల అవకాశం, చేయాలన్న అభిలాష అన్నమాట. పెరిస్త్రోయికాకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితుల్లో స్వేచ్ఛకు కూడా ఆర్థిక ప్రాముఖ్యం ఉంది. మునుపు అంగీకార యోగ్యం కానిది చేయాలని ప్రజలకు లేకపోతే, లేదా చేయలేక పోతే, "పైనుంచీ" ఉత్తరువులు లేనిదే బాధ్యత తీసుకో లేక పోతే ఆర్థిక వ్యవస్థ, సమాజము ముందుకు పోజాలవు. తమ సంస్థల, పదవుల ప్రత్యేక హక్కులను నిలబెట్టు కోవాలని సీనియర్ అధికారులు కొందరినుంచీ సహజంగానే ప్రతిఘటన వస్తుంది.

> మొదటి విషయం, అధికారసంస్థలకు ప్రజాప్రతినిధుల ఎన్నిక ప్రజాస్వామ్యానికి. నాంది మాత్రమే. ఎన్నిక జరగటం ప్రజాస్వామ్యానికి మొదటి షరతు తప్ప దానికి హామీ కాదు.

సమాజంలో జీవితం వ్యక్తి స్వేచ్ఛపై కొన్ని పరిమితులను సమాజం శ్రేయస్సు దృష్ట్యా విధిస్తున్న మాట నిజమే. అయితే, మనమెల్లప్పుడూ నొక్కి చెబుతున్నది ఈ పరిమితులనే. కాని, ఈ పరిమితులు అందరికీ సమానమని, పౌరులందరూ చట్టంముందు సమానులని స్వేచ్ఛలో గర్భితంపై అధికారి ఏదోసాకు చెప్పి అడ్డు పడినందువల్ల ఎన్నో చొరవలు నీరుగారి పోయాయి; అభ్యర్థనలు బుట్టదాఖలయ్యాయి. శోచనీయమైన విషయమేమంటే ఏ అధికారి ఐనాసరే, అతను చెప్పినదే సరియైనదని ప్రజలు ఆమోదిస్తున్నారు. తమ హక్కులకోసం గట్టిగా నిలబడటానికి భయపడుతున్నారు. పరిపాలక, ఆర్థిక, న్యాయపాలనను పార్టీ తదితర సంస్థలను ప్రజలు ఒక అధికార భూతంగా పరిగణించి దానికి భయపడటం కద్దు. ఈ భావాలను అంటే స్వేచ్ఛ, అధికారం, చట్టం గురించి చర్చించటం, వాటిని పునరంచనా వేయటం నేడు దేశంలో జరుగుతున్న ప్రజాతంత్రీకరణలో అంతర్లీనంగా ఉంది.

శాసన నిర్మాణ సమస్యలపై ఇటీవల పత్రికల్లో విస్తృతంగా చర్చలు జరిగాయి.

కొన్ని శాసనాలకు కాలదోషం పట్టిందని, పెరిస్త్రోయికాకు దీటుగా లేవని శాసనాలను అమలు జరిపే సంస్థల పని లోపభూయిష్టంగా ఉందని పత్రికల్లో ఎన్నో రచనలు వెలువడ్డాయి. ఇదంతా చాలా ముఖ్యమే. కాని, ప్రజాతంత్రీకరణకు అంతగానూ ముఖ్యమైన దేమిటంటే చట్టచద్ధతను పెంపొందించటం; న్యాయస్థానాలను, శాసనాలను అమలు జరిపే సంస్థలను కార్యనిర్వాహక ఆర్థిక, సైద్ధాంతిక తరదితర సంస్థల నుండి లేక, పైనుంచీ వచ్చే వత్తిడినుంచీ నిజంగా వేరుచేయడం. ఎవరైనా తప్పుచేస్తే శిక్షించవలసింది చట్టాల ప్రాతిపదికపై ఒక ప్రత్యేకమైన సంస్థేకాని, ఏదో ఒక అధికారి తన సొంతనియమావళి లేదా, తన సొంత సిద్ధాంతాల ప్రాతిపదికపై కాదు.

ఇటీవల జరుగుతున్న వాదోపవాదాల్లో పెరిస్త్రోయికాకు ప్రధాన శత్రువు బ్యూరాక్రసీ అంటున్నారు. కాని, ప్రజాతంత్రీకరణకు, పెరిస్త్రోయికాకు శత్రువు నా అభిప్రాయంలో ఆటోక్రసీ, (ఏకవ్యక్తి నిరంకుశాధికార తత్వం), ఐచ్ఛిక వాదం — యివి ప్రజలను రాజ్య పాలనలో, రాజ్యవ్యవహారాల చర్చలలో నిజంగా పూర్తిస్థాయిలో పాల్గొనకుండా అడ్డుకుంటున్నాయి. ఐచ్ఛిక వాదం, వ్యక్తి వాదం, వ్యక్తి పూజ దశగడచి పోయిన ఆకాలం నాటి భావాలు, నాయకత్వ పద్ధతి ఒక దుష్ట వారసత్వంగా ఇప్పటికీ ఉన్నాయి.

ట్రేడ్ యూనియన్, మేనేజరు మొదలుకొని ప్రొక్యురేటర్ వరకూ గల వివిధ అధికారుల అంతస్తులు నెలకొని ఉన్నాయి. ఈ వ్యవస్థలో ఒక లింకుకు ఈ జబ్బు పట్టుకొంటే అది మొత్తం వ్యవస్థకు వ్యాపిస్తుంది. దీనికెన్నో ఉదాహరణలున్నాయి. ఉజ్బెకిస్తాన్ వీటిలో ఒకటి మాత్రమే.

ప్రజాస్వామ్యాన్ని నేడు అభివృద్ధి చేయాలంటే, పార్టీ (రాజకీయ) సంస్థల విధులను, ప్రభుత్వ సంస్థల విధులను, న్యాయ సంస్థల విధులను ఒకదానినుండీ మరొకదాన్ని వేరు చేయాలి. న్యాయపాలనా సంస్థలకు స్వాతంత్ర్యం ఉండాలి. కేసులను జ్యూరీలచే విచారణ చేయించే పద్ధతి ప్రవేశపెట్టాలి. ప్రొక్యురేటర్ కార్యాలయం పనిని మెరుగు పర్చాలి. క్రిమినల్ కోడ్‌ను మార్చాలి. ఇతర సంస్కరణలకన్నా ముందు వీటిని ప్రవేశపెట్టడం ముఖ్యం. ఎందువల్లనంటే పునర్వ్యవస్థీకరణ ఉద్యమాన్ని నడుపుతున్నవారి భద్రతకూ కొత్త చట్టాలు పాటించడం జరిగేలా చూచేందుకు స్వతంత్రమైన న్యాయపాలనా వ్యవస్థ ఉండటం అవసరం.

> స్వేచ్ఛ అంటే ముఖ్యంగా, చట్టం నిషేధించని దాన్ని చేయగల అవకాశం, చేయాలన్న అభిలాష అన్నమాట.

మన దేశంలో ఆయాపాలక సంస్థలు "స్వతంత్రమైనవి" అని నియమ నిబంధనలు చెబుతున్నాయి. అయితే, అవి పై సంస్థలకు లోబడి ఉండాలని కూడా అదే సమయంలో చెబుతున్నాయి. లోబడివుండాలి అని చెపుతున్నపుడు యేవిషయంలో అనేది నిర్దిష్టంగా పేర్కొనాలి. కొత్త పరిస్థితుల్లో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని మనం పునఃసమీక్షించాలి. దానికీ, స్వయంపాలనకూ ఎలా పొత్తు కుదురుతుందో పరిశీలించాలి.

ఇప్పుడున్న చట్టాలను ఉపయోగించుకోకుండా చేస్తున్నది "పై వారికి అణగి పడిఉండే మనస్తత్వం" ప్రజలు తమ హక్కులకై పోరాడకుండా, అవసరమైతే కోర్టులకు వెళ్ళకుండా అడ్డుకొంటున్నది ఇదే. ఈ సందర్భంలో ముఖ్యమైన దేమంటే ప్రజల్లో చట్టాలను గురించిన పరిజ్ఞానాన్ని పెంచడం, న్యాయవృత్తిని అభివృద్ధి పర్చటం, చట్టవ్యతిరేకమైన అధికారులు చర్యలపై కోర్టులకు వెళ్ళటం.

హక్కులు వేడుకుంటే వచ్చేవి కావని, వాటికి పోరాడాలని ప్రజలు గుర్తించాలి. ఈ విషయంలో రాజ్యాంగ చట్టంలోని 58వ అధికరణను వారు ఉపయోగించవచ్చు. ఇది కాక, "పౌరుల హక్కులను ఉల్లంఘించేపై అధికారుల చర్యలపై అప్పీలుకు సంబంధించిన శాసనాన్ని" ఇటీవల ఆమోదించడం జరిగింది. దీన్ని కూడా ప్రజలు తెలుసుకొని ఉపయోగించు కోవాలి. ఈ చట్టాన్ని ఎలా ఉపయోగించుకోవాలో మనమింకా నేర్చుకోలేదు.

ప్రభుత్వ వ్యవస్థలో పార్టీసంస్థల పాత్రను తిరిగి అంచనా కట్టడం నేటి ప్రజాస్వామీకరణ పరిస్థితుల్లో అతి ముఖ్యం. జిల్లా, నగరపార్టీ కమిటీలు ముఖ్యంగా ఆర్థిక మేనేజిమెంటు సంస్థలైపోయి, స్థానిక సోవియట్ల పనిని తామే చేస్తూ వాటిపై అధికారం కూడా చలాయిస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలి.

ప్రస్తుత విప్లవకర పరిస్థితుల్లో పార్టీ సారధ్య పాత్ర అభివ్యక్తం కావలసినది పూర్వాచారాలను అట్టి పెట్టడంలోకాదు. కాలం చెల్లిన పద్ధతులతో తెగతెంపులు చేసుకోవడంలో, కొత్త వైఖరులను అవలంభించడంలో ఆ పాత్ర వ్యక్తం కావాలి. సామాజిక వ్యవహారాలను నూతన దృక్పధంతో చూడగల వ్యక్తులతో పార్టీకమిటీలు ఏర్పడాలి. పై అధికారుల నుంచీ ఫోన్‌లో ఆదేశాల కోసం వేచివుండకుండా చొరవ తీసుకో గలగాలి.

చరిత్ర పుటలు



1938 మాస్కో విచారణపై నాడు ప్రచురితమైన ఒక నివేదిక నా ముందు వుంది. ప్రాసిక్యూటర్ ఎ. వైషిన్స్కీ చేసిన ఆరోపణలు, ప్రత్యక్ష సాక్షుల వాగ్మూలాలు, ముద్దాయిల వాగ్మూలాలు, డిఫెన్స్ న్యాయవాదుల ప్రసంగాలు, ముద్దాయిల చివరి మాటలు మొదలైనవి అందులో వున్నాయి.

ఈ డాక్యుమెంటు చదివితే విచారం కలుగుతుంది. ఈ విచారణలో పాల్గొన్నవారంతా ఏమీ తేడా లేకుండా అందరూ ఒకే మాట చెబుతారు. ముద్దాయిలు కూడా తాము దారుణమైన నేరాలు చేశామని ఆత్మ నిందలు చేసుకుంటారు. వారిలో ప్రతిఒక్కరూ ముందు తనపై నేరం మోపుకుంటారు. ఆ తర్వాత నేరాన్ని అంగీకరిస్తారు. ప్రాసిక్యూటర్‌తో గాని సాక్షులతోగాని ఎవరూ వాదించరు. మరణ శిక్ష విధించేందుకు దారితీసే సాక్ష్యాలను సైతం ఏ ముద్దాయీ వ్యతిరేకించరు సరికదా వాటికి మరిన్ని నేరారోపణలను స్వయంగా చేర్చుకుంటారు. అంటే తాము శిక్షకు అర్హులమని తామే చెప్పుకోవడం అన్నమాట.

ఈ విచారణలో కొట్టొచ్చినట్లు కనబడే విషయం మొత్తం విచారణ క్రమంపై ప్రాసిక్యూటర్ వైషిన్స్కి పెత్తనం. నిందితులమీద ఆయన నేరాలు మోపగా మిగిలిన అందరూ తందాన తాన అంటారు. న్యాయమూర్తుల వాణి విన బడదు. ఇక డిఫెన్స్‌వారు శిక్షను విధించడంలో కొంత దయను చూపాల్సిందిగా మాత్రమే వేడుకుంటారు.

ఇదంతా చూస్తే ముందుగా బాగా రిహార్సల్ చేసుకున్న ప్రదర్శన అనిపిస్తుంది.

మాస్కో విచారణలో నిందితులపై మోపిన నేరాలు యీ విధంగా వున్నాయి: ఉక్రెయిన్‌ను నాజీ జర్మనీకి దూరప్రాచ్యాన్ని జపాన్‌కు యిచ్చి వేయడానికి కుట్ర చేశారు; ప్రకృతి బీభత్సాలకు కారకులు, పశువుల రోగాలకు, పంట వైఫల్యాలకు, ప్రమాదాలకు, నాసిరకం ప్రణాళికా రచనకు, పొరపాట్లకు ఆనాటి యితర దురదృష్టాలకు కారకులు. ఏప్రిల్ నెల మధ్యాహ్నంపూట ఒక తోటలో బెంచిమీద పేషెంటు పడుకొనగా వదిలి వేసి ఆ రోగిని చంపివేశాడని ఒక డాక్టరు మీద నేరం మోపారు. మెర్క్యూరీని, ఏసిడ్‌ని పోసి ఒక అధికారికి విషం పెట్టారన్న ఆరోపణ మరో ముద్దాయి మీద చేశారు... ఆ నేరాలన్నీ తాము చేశామని నిందితులే ఒప్పేసుకున్నారు.....

ఇలా యెలా జరిగింది?

విప్లవాలన్నిటికీ ఉమ్మడి విషయం ఒకటుంటుంది: మెరుగైన భవిష్యత్తు కోసం గతాన్ని తెంచుకోవడం. మంచీ చెడూగా ప్రపంచంలో విషయాలు విభజితమై వుంటాయి. విప్లవ పోరాటంలో భవిష్యత్తు సంతోషం కోసం కష్టాలు, హింస అనేవి సమర్ధనీయమైన వవు తాయి.

లెనిన్ మరణానంతరం వ్యక్తి అధికారం కోసం పోరాటంలో స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ నినాదాలు, ఆవేశం రగుల్కొల్పే మాటలు వుపయోగించడం జరిగింది. స్టాలిన్ వ్యక్తిపూజ కాలంలో అధికార దుర్వినియోగం న్యాయ స్థాన వ్యవస్థలో కూడా ప్రతిబింబించింది.

విప్లవ విజయాలకు ముప్పు వచ్చే తప్పనిసరి ప్రమాదం తారట్లాడు తోందని భయంతో ప్రజలు వుండేట్టు చేశారు. "ప్రజా శత్రువుల" ను ఆ ప్రమాదానికి ప్రతి రూపంగా చిత్రించారు. విప్లవం కోసం దీక్షాంకిత సేవను శత్రువు వేసుకున్న ముసుగుగా భాష్యం చెప్పారు. శత్రువు అన్ని చోట్లా విస్తరించాడని, చాలా శక్తివంతుడని చెప్పారు. దుష్టశక్తులను నిర్మూలించడమే లక్ష్యంగా చెప్పారు గాబట్టి అందుకు అవలంబించే మార్గాలు ఎలాటివి అన్నది అముఖ్యవిషయమైంది. దాన్ని గురించి మాట్లాడడం "కుళ్ళిన బూర్జువా వుదారవాదం" అవశేషాలుగా కూడా కొన్ని సందర్భాలలో భావించారు. నిజం రాబట్టే పేరిట ప్రశ్నించే పద్ధతులలో చట్ట విరుద్ధ పద్ధతులు ఒక నియమం అయిపోయాయి. నిందుతుడిపైనే నేరారోపణ చేయడానికి ఎవరైనా వెంటనే ముందుకు రాకపోయినట్లయితే అలాటివారిపైన "ప్రజాశత్రువుకు సమర్ధకులు" అనే నేరం మోపేవారు "ప్రజా శత్రువులుగా" ముద్రపడినవారు అస్పృశ్యులైపోయేవారు. వారి చుట్టాలు స్నేహితులు చివరకు వారి పరిచయస్తులు సైతం దుర్గతి పాలై పోయేవారు తానే ఆ నేరం చేశానని వెంటనే ఒప్పుకోని వ్యక్తి "అతడు యింకా నిరాయుధుడు కాలేదు" కాబట్టి బహు ప్రమాదికారిగా పరిగణించేవారు. నేరం ఒప్పుకున్నవారు "తమతోబాటు నేరంలో పాల్గొన్న వారెవరో వెల్లడించాలి" ఆ విధంగా 'ముద్రలు' పడ్డవారి సంఖ్య అలా అంతు

(మిగతా 55 పేజీలో)

పార్టీ 19 వ జాతీయ సమావేశం :

తుది దశకు చేరుకున్న సన్నాహాలు

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 19వ జాతీయ సమావేశం జూన్ చివర్లో ప్రారంభం కానుంది. యీ సమావేశంలో చర్చకు రానున్న అనేక విషయాలు యెంతో నిర్ణయాత్మకమైనవి. దీనికి సంబంధించి యెన్నో ప్రతి పాదనలు వచ్చాయి. పార్టీ నాయకస్థానంలోని అత్యున్నత పదవులతో సహా అన్ని నాయక పదవుల్లో రెండు, మూడు సార్లు అంటే 10 నుండి 15 సంవత్సరాల పాటు మాత్రమే వుండాలని పరిమితి విధించే ప్రతి పాదన ఒకటుంది" అని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ సైద్ధాంతిక పత్రిక అయిన కమ్యూనిస్టు పత్రిక డిప్యూటీ ఎడిటర్-ఇన్-చీఫ్ సెర్గీకొలెస్నికవ్ ఎ.పి.ఎన్ కు యిచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు. దేశజీవనంలో ఒక ప్రధాన ఘటన కానున్న యీ సమావేశ సన్నాహాలను ఆయన వివరించారు.

పార్టీకి ఆందోళనకరమైన సమస్యలను ప్రజ తంత్ర పద్ధతిలో చర్చించడానికి వీలు కల్పించిన పార్టీ ప్రధమజాతీయ సమావేశం యీ శతాబ్ధి ప్రారంభంలో అంటే 1905లో ప్రథమ రష్యన్ విప్లవం సందర్భంగా జరిగింది. చివరి సమావేశం దాదాపు యాభైయేళ్ల క్రితం జరిగింది. యీ దీర్ఘ కాలిక విరామానికి కారణం పార్టీ ప్రాథమిక సభ్యులతో క్రమానుసార ప్రాతిపదికపై సంప్రతించడానికి యిచ్చగించని స్టాలిన్ నాయకత్వం, ఆ తర్వాతి నాయకత్వం వైఖరే అని సెర్గీకొలెస్నికవ్ అన్నారు

"ముందు జరుగనున్న యీ సమావేశంపై పార్టీ యెన్నో ఆశలు పెట్టుకుంది . సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 27 వ మహాసభ అనంతరంగడచిన రెండు సంవత్సరాల్లో సోవియట్ సమాజపునర్నిర్మాణకృషి ఫలితాలను యీ సమావేశం సమాహరించనుంది. యీ కాలంలో యెన్నో సమస్యలు యెదురయ్యాయి. అంతే కాదు మరింత అభివృద్ధి అనే భావనను విశదీకరించే దశనుండి దాన్ని వాస్తవంలో అమలు జరిపే దశకు మనం యిప్పుడు పరివర్తన చెందుతున్నాం. నిరంతర ప్రజాస్వామ్యీకరణ యిటు పార్టీకీ అటు మొత్తం సోవియట్ సమాజానికీ యెంతో ముఖ్యం. ఆర్థికరంగంలో పెరిస్త్రోయికా కర్తవ్యాలను దాదాపు స్పష్టంగా నిర్వచించడం జరిగింది. గ్లాస్‌నోస్త్‌ను (ప్రజాజీవితంలో బాహాటత) పెంపొందించడానికి తొలిచర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజాస్వామ్యయుతమైన మార్పులను సుస్థాపితం చేయడం, రాజకీయ రంగంలో పెరిస్త్రోయికాను అభివృద్ధి చేయడానికి మార్గాలను అన్వేషించడం — యిదీ మన తక్షణ కర్తవ్యం. పెరిస్త్రోయికా ప్రకారం రాజకీయ రంగంలో జరిగే మార్పుల్లో యివి వుంటాయి : పార్టీ అంతరంగిక జీవనంలో మార్పు; ఎన్నికల వ్యవస్థ సంస్కరణ; ప్రభుత్వ పరిపాలన స్వరూపంలో మార్పులు" అని ఆయన అన్నారు.

"ప్రజాతంత్రపద్ధతుల్లో మనసమాజాభివృద్ధికై హామీ కల్పించే ప్రాధమిక మార్పులు ప్రవేశపెట్టడానికి సంబంధించిన అంశంపై గతకొన్ని నెలలుగా చర్చ జరుగుతోంది. పార్టీ అంతరంగిక జీవనాన్ని ప్రజాస్వామ్యీకరించడానికి ప్రజలు చేస్తున్న ప్రతిపాదన లేమిటో నేను యిది వరకే ఒక వుదాహరణ యిచ్చాను. ప్రభుత్వ పరిపాలనా స్వరూపంపైకూడా చర్చలను కేంద్రీకరిస్తున్నారు. యీ సమావేశం దీనికి సంబంధించిన అనేక

(తరువాయి 54 వ పేజీలో)

సంభాషణామోద ఒక భాషణ

డా. వాలెంతిన్ తోల్స్తిఖ్ (తత్వ శాస్త్రం) తో ఇంటర్వ్యూ

ప్ర: సంభాషణ అనే మాటను మనం యిప్పుడు తరచు వింటున్నాం. నూతన ఆలోచనా ధోరణి అనేది ముఖ్యంగా బహిరంగ సంభాషణా పూర్వక ఆలోచనా ధోరణి. ఆత్మికమయిన యితర క్రమాల మీద లాగానే సంభాషణపై కూడా కాలం ముద్ర వుంటుంది. సామాజిక స్వేచ్ఛ వ్యక్తికి గౌరవం వుండే వాతావరణంలో మాత్రమే సంభాషణ అనేది పెంపొంద గలుగుతుంది. కాదంటారా?

జ: అంటే సంభాషణ అనేది ఎప్పుడు సాధ్యం అని అడగడమేనా మీ వుద్దేశ్యం? సమస్యకు సంయుక్తంగా పరిష్కారాలు అన్వేషించేందుకు ప్రజలుసిద్ధమైనపుడు అది సాధ్యమవుతుంది. నిక్కచ్చిగా చెప్పాలంటే సంభాషణ అనేదికొత్త మనస్తత్వానికి "మెకానిజం"; అది సారంలో ప్రజాస్వామ్యయుతమైంది. పాతది "హేతురుద్ధ" మైనా యిప్పటికీ సాగుతున్న మనస్తత్వం ప్రధానంగా ఏకపాత్ర స్వగతం. దానికి బలమైన వస్తుగత పునాది, లోతైన చారిత్రక మూలాలు వున్నందున దాని పట్టును సడలింప చేయడం సులభమేమీ కాదు. మొత్తంగా తొలగించడం సంగతి చెప్పనే అక్కర్లేదు. ఆజ్ఞలు, వత్తి ద్వారా పరిపాలన వ్యవస్థలో అది విడదీయరాని భాగం. అది తన స్థానాలు వదులుకోడానికి సిద్ధంగా లేదు. యిది "అధిపతుల" కే కాక, "సామాన్యులకు" కూడా సంబంధించిన సమస్యే. ప్రజాస్వామ్యయుతమైన సామాజిక "మెకానిజం" ద్వారా కాక తీర్మానాలతో వ్యవహారాలు నడపడానికి మనం అలవాటుపడిపోయాం. అతిచిన్న అంశాలమీద కూడా "ఉత్తర్వులు" "ఆదేశాలు" యివ్వ-డానికి (పుచ్చుకోడానికి) అలవాటు పడిపోయాం: అటు వున్నతాధికార్లు యిటు కింది ఉద్యోగులకు కూడా యిది నరనరాలా పట్టివేసింది.

సంభాషణ అనేది కొత్త మనస్తత్వానికి "మెకానిజం" అది సారంలో ప్రజాస్వామ్యయుతమైంది.

వోప్రొసి పిలోసోఫి (తత్వశాస్త్ర సమస్యలు) అనేపత్రిక 1987 లో ఏర్పాటు చేసిన చర్చలో నేను పాల్గొంటూ తత్వ వేత్తలకూ యితర ప్రజలకూ మధ్య సంభాషణల అనే సోక్రటీసు సాంప్రదాయాన్ని పునరుద్ధరించడం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తపరిచాను. అయితే నా ప్రతిపాదనకు తోడ్పాటు యింకా లభించాల్సి వుంది. ఏకపాత్ర స్వగతం అన్నదాన్ని తిరస్కరించాలనో, "రద్దు" పర్చాలనో నేను చెప్పడం లేదు. ఒక గంభీరమైన రాజకీయ వేత్త, శాస్త్రజ్ఞుడు కళాకారుడు లేదా తెలివైన వ్యక్తి ఎవరైనా సరే వారి స్వగతం అనేది

అంతకు ముందు జరిగిన సంభాషణను 'క్రోడీక రించుకోవడం మినహా వేరేమీ కాదు

ప్ర: వాద వివాదాల వ్యాసాలన్నీ "సంస్కార పూరిత చర్చ" అనేదాన్ని గురించి చెప్పడం చూస్తు న్నాం. అదే సమయంలో సంస్కారం చూపడం లేదనీ వ్యాస రచయితలు ఒకర్నొకరు నిందించు కొంటున్నారు. అదేదో "అస్తినాస్తి విచికిత్సాయు తం"గా కనిపిస్తున్నది. "సంస్కారయుత సంభాష ణ" గురించి మీ అభిప్రాయమేమిటి?

జ: సంస్కారయుత సంభాషణ అంటే "మర్యాదా సూత్రం" పాటించడం అని కాదు. అది ఎలాగూ వుండి తీరుతుంది. చర్చ అనేది తను చెప్పిందే సరైందని లేదా అవతలి వారిది తప్పనీ రుజువు పర్చుకోవడానికి సాధనం కాదు. యీ వాస్తవం పట్ల అజ్ఞత సంభాషణలో సంస్కార రాహిత్యానికి ప్రాతిపదిక. సమిష్టి చర్చ ద్వారా ప్రజలు సత్యాన్ని చేరుకొనే నిమిత్తం చర్చలు నిర్వహించడం జరుగుతుంది. దాన్ని సాధించడం జరిగితే మిగిలినవి సరైనదారిలో పడతాయి.

ప్ర: ఇప్పుడు మనకు 'కార్యాచరణ ఎంతో అవసరం. లేకపోతే సంకల్పించిన మార్పులు ఎలా తేగలం. మరి మాటల వరదలో మునిగిపో యి, అంతులేని చర్చలో శక్తి అంతా వృధాపర్చుకుంటు న్నామా అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పెరి స్రోయికాలో "మాటల దశ" గడచిపోయిందని యిది ఆచరణలోకి దూకాల్సిన సమయమని కొందరి భావన. అయితే సంభాషణ అనేది మనకు తోడుగా వుండితీరాలి.' వైరుధ్యాల పరిష్కారానికి నిర్మాణాత్మక భావాలు, వైఖరులు రూపొందించడా నికి అత్యంత ఫలవంతమైన పద్ధతి సంభాషణే. అయితే మాటా క్రియా ఏకోన్ముఖం అయేవిధంగా సంభాషణను నిర్మాణాత్మకం చేయాలంటే ఎలా?

జ: చిక్కు ప్రశ్నే. "మాట", "క్రియగా" వాస్త వాలను మార్చగల, కార్యాచరణలుగా పరివర్తన పొందని సమయంలో సంభాషణాత్మక ఆలోచన చైతన్యయుత నాటకీయతను వ్యక్తం చేస్తుంది. దాస్తోయేవ్స్కి రాసినట్టు "చైతన్యం నియమాల ను" దాటిపోవడం అసాధ్యం.

మనం నానా విషయాలు మాట్లాడుతున్నాం అయితే అసలు సమస్యను అర్థం చేసుకోవడం అరుదే. "సమాజాన్ని విప్లవకరంగా పునరుద్ధ రించడం" అనే భావన పట్ల నిజ అవగాహన

చర్చ అనేది తను చెప్పిందే సరైందనీ లేదా అవతలివారిది తప్పనీ రుజువు పర్చుకోడానికి సాధనం కాదు. యీ వాస్తవం పట్ల అజ్ఞత సంభాషణలో సంస్కార రాహిత్యానికి ప్రాతిపదిక. సమిష్టి చర్చ ద్వారా సత్యాన్ని చేరుకొనే నిమిత్తం చర్చలు నిర్వహించడం జరుగుతుంది.

అనేది అందరికీ తెలిసిన పద సముచ్చయాలు ఫార్ములాలు విజ్ఞప్తుల "ఇనక" పాతరలో కూరుకు పోతోంది.

చైతన్యం అనేది విజ్ఞానం, అవగాహన మాత్రమే కాక ముఖ్యంగా విషయాలపట్ల మనుష్యు లపట్ల వైఖరి అని మనం అంగీకరిస్తే అప్పుడు సంభాషణలో దాని క్రియాశీల శక్తిని ముందు పీటికి తేవడం వుపయుక్తమవుతుంది. అప్పుడు నాణ్యత ఏర్పడుతుంది. బుసలుకొట్టే గాలి సంచు లుగా మనం మారకుండా అది నిరోధిస్తుంది.

ప్ర: సంభాషణలో లేదా చర్చలో పాల్గొనేది ఎవరు? "మాటలు నేర్చిన" మేధావులు మాత్ర మేనా? విస్తృత ప్రజలలో వివిధ తరగతులతో సంభాషణ లేకుండా ప్రజాస్వామ్యం అసాధ్యం కాదా? పరస్పర అవగాహనకు సత్యాన్వేషణకు యిక్కడ అవరోధాలేమీ లేవా?

జ: సంభాషణ రూప ఆలోచన అనేది ప్రజా స్వామ్య యుతమైంది. ప్రాచీన గ్రీసులో సంభాషణ తొలి నమూనాలు ఆవిర్భవించడం కాకతాళీయ మేమీ కాదు. మనకు సంబంధించినంతవరకు ఒక కార్మికునితో, రైతులతో ఇంజనీర్‌తో ఉమ్మడిగా ఒక సమస్యకు పరిష్కారం కోసం ఒక తత్వవేత్తో ఒక రాజకీయవేత్తో చర్చించడం అనేది అరుదు.

"సామాన్య" ప్రజలకు అంత సామర్థ్యం లేదన్న అనుమానం అడ్డువస్తున్నది. అయితే జీవితాన్ని గురించి విశ్లేషణాయుత వైఖరి అనేది కేవలం జ్ఞానుల, రాజకీయ వేత్తల ప్రత్యేక హక్కేమీ కాదు.

ప్ర: సంస్కారయుత చర్చకు సత్యంపట్ల భాగస్వాముల నైతికసమానత్వం కావాలన్నారు. అధికారంలో పై స్థాయిలో వున్నవారు చెప్పిందే ఎప్పుడూ సక్రమం అనే భావనను వదిలించుకోకపోతే యిది సాధ్యమవుతుందా? అంతేకాదు, యువకులకు సమానస్థాయి యింకా లభించడంలేదు. మన అభివృద్ధికి అవసరమైన యీ తరాల మధ్య సంభాషణ జరుగుతుందన్న ఆశయేమైనా వుందా?

జ: ఇక్కడ సంభాషణ అనేది తండ్రులకూ కొడుకులకూ మధ్య వేదన, కష్టాలు, అభిశంసనలు పరస్పరం తెలుపుకోవడా న్ని వర్ణించేపదం కాదు. యువతరం ఆసక్తులేమిటి? ఏమి స్వీకరిస్తారు. ఏమి తిరస్కరిస్తారు అన్నది వృద్ధతరం నుంచి మనకు వినిపిస్తూంటుంది. అయితే యువకులు స్వయంగా ఏమనుకుంటున్నారు అన్నది స్పష్టంగా రూపొందించిన, గంభీరంగా ఆలోచించిన వారి అభిప్రాయాలు మనం విన నభిలషిస్తున్నాం. యువకుల అనుభవంలో విలువైన దానినంతనీ అది ఎంత తక్కువయినప్పటికీ దానిని జీర్ణింప చేసుకోవడంలో వృద్ధతరాలకు గల విజ్ఞత తరాల మధ్య సంభాషణ క్రమంలో స్వయంగా నిరూపిత మవుతుంది.

ప్ర: "బుద్ధి జీవులు, మేధావులు " అనే వ్యాసం 1982 లో మీరు వోప్రాసీ ఫిలాసఫీ పత్రికలో రాశారు. అది అందరి దృష్టినీ ఆకట్టుకుంది. "దీక్షాంకిత సేవ" అనే సూత్రం బుద్ధిజీవుల ఉనికికి సాధారణ సూత్రమని నిర్దిష్ట సామాజిక వైఖరిని మీరు అందులో రాశారు. మన సామాజిక జీవితాన్ని మరింత ప్రజాస్వామ్యయుతం చేసేందుకు ప్రస్తుత ఉద్యమంలో బుద్ధి జీవుల పాత్ర ఏమిటని మీ అభిప్రాయం?

-: మేధావుల్ని గురించి అనేక నిర్వచనాలున్నాయి. అయితే మేధస్సును, ఆత్మసాక్షిని సమ్మేళించే వ్యక్తి ప్రపంచంతో, యితర ప్రజలతో ప్రత్యక్ష

మేధావి వర్గానికి అంతకన్నా ఎక్కువ తెలుసు. మానవాళి చరిత్ర మనలో ప్రతి ఒక్కరిలోనూ వుందని దానికి తెలుసు. మన అంతరంగిక చర్చలో మనం ప్రపంచం పట్ల మన వైఖరులలో భిన్నత్వాన్ని పరస్పరం త్రైపారు వేసుకుంటున్నామని దానికి తెలుసు.

సంబంధం గల వ్యక్తి అనే భావన నాకు అన్నిటి కన్నా ఎక్కువ నచ్చింది.

బోధనకు మార్గదర్శనకు సామర్థ్యాన్ని లేదా విజ్ఞానాన్ని "సృష్టించే" విస్తరింప చేసే సామర్థ్యాన్ని విద్య, శిక్షణ వంటివి యిస్తాయనే అర్థం చెప్ప లేము. మేధావి వర్గానికి అంతకన్నా ఎక్కువ తెలుసు; మానవాళి చరిత్ర మనలో ప్రతి ఒక్కరి లోను వుందని దానికి తెలుసు. మన అంతరంగిక చర్చలో మనం ప్రపంచం పట్ల మన వైఖరులలో భిన్నత్వాన్ని పరస్పరం త్రైపారు వేసుకుంటున్నామని దానికి తెలుసు. ఇటు విజ్ఞానానికి అటు ప్రజలకు జీవిత పర్యంతం వుండే మనోభావాలు, వాంఛలు, లక్ష్యాలకూ మధ్య అనంతమయిన యీ సంభాషణకు నాయకత్వం వహించాల్సింది మేధావి వర్గమే. అందువల్లనే సమాజంలో ప్రజాస్వామిక శక్తుల అభివృద్ధి అనేది చాల వరకు మేధావి వర్గంపై ఆధారపడి వుంటుంది. అలాటి ప్రజాస్వామిక శక్తులు అభివృద్ధి కాకపోతే పెరిస్త్రోయికా వూహించడానికే వీల్లేనిదవ్వ తుంది.

(సోవెత్స్కయా కుల్తురా నుంచి సంక్షిప్తం)

యువకుల అనుభవంలో విలువైన దానినంతనీ, అది ఎంత తక్కువైనప్పటికీ, దానిని జీర్ణింప చేసుకోవడంలో వృద్ధతరాలకు గల విజ్ఞత, తరాల మధ్య సంభాషణ క్రమంలో స్వయంగా నిరూపిత మవుతుంది.

ప్రపంచ సంస్కృతిలో చరిత్రాత్మక దినం

రూస్ క్రైస్తవ మతాన్ని స్వీకరించిన సహస్రాబ్ది వుత్సవాల గురించి యునెస్కో వ్యవహారాల సోవియట్ కమిషన్ సెక్రటేరియట్ శాఖాధిపతి నికొలాయ్ కనయేవ్ వివరణ.

రష్యన్ ఆర్థడాక్స్ చర్చి సోవియట్ సమాజము

ఆర్చిప్రీస్ట్ లెవ్ లేబెదేవ్,

కుర్స్క్ (దక్షిణాది రష్యా) లోని రష్యన్ ఆర్థడాక్స్ చర్చి డీన్.

లౌకిక సమాజంలో చర్చి ఉనికిని గురించి మనం మాట్లాడేటప్పుడు దీనికి భాష్యం చెప్పటం సులభం కాదు. అది అనివార్యంగా క్లిష్టంగానూ, పరస్పర వైరుధ్యాలతో అనేక సమస్యలతో కూడు కునీ ఉంటుందనీ చెప్పక తప్పదు

ఇవాన్ జెలికల్ క్రైయిటీరియాకు, ఏనుక్రీస్తు కమాండ్ మెంట్స్‌కు అనుగుణంగా వ్యవహరించే సమాజం ప్రపంచంలో ఒకటి కూడాలేదు. దీనికి సోవియట్ సమాజంఏమీ మినహాయింపు కాదు. అంతే కాక సోవియట్ యూనియన్‌లోని పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీ నాస్తిక దృక్పధం గలది. అందువల్ల చర్చి - రాజ్యం, చర్చి - సమాజం సంబంధాలు సోవియట్ యూనియన్‌లో అంత సరళంగా ఏమీ ఉండవు, అవి తమ సొంత ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటాయి. ఆస్తికులుగానీ నాస్తికులుగానీ కోరిన రీతిలో అక్కడి పరిస్థితులు ఉండవు.

చర్చినీ, ఆస్తికుల నూ స్తోవియట్ రాజ్యం చాలా కాలక్రితం నుండే ప్రమాదకారులుగా చూడటం లేదు. యిది దృష్టిలో పెట్టుకోవడం యెంతో ముఖ్య మైన విషయం. అసలు తన స్వభావ రీత్యానే చర్చి భౌతికవాద సిద్ధాంతానికి వ్యతిరేక మైనది. అయితే యిది సిద్ధాంతరీత్యా వ్యతిరేకమేగాని రాజకీయ రీత్యాకాదు. ఆంతరంగిక వైరం గానీ, సమాజాన్ని చీల్చాలనిగానీ యే పక్షమూ కోరుకోవ డంలేదు.

సోవియట్ సమాజంలో అనేక సామాజిక, ఆర్థిక నియమాల సూత్రాల పునర్ వ్యవస్థీకరణ జరుగు తున్న ప్రస్తుత పరిస్థితిలో యిది మరింత ప్రస్ఫు టంగా కనిపిస్తోంది. తమ పనిని సమర్ధంగా చేయ గలిగిన పార్టీయేతర సభ్యులకు కూడా అగ్రగామి పదవులు యివ్వాలని నిర్ణయించడంతో రష్యన్ ఆర్థడాక్స్ చర్చి అనుయాయులకు సామాజిక, రాజ్య కార్యకలాపాల్లో క్రియాశీలంగా పాల్గొనడానికి అవకా శం కలుగుతోంది.

మొత్తం 70 యేళ్ల సుదీర్ఘ చరిత్రలో చర్చి దాని అనుచరులూ తమ రాజ్యం పట్ల చైతన్య పూరిత విశ్వాస పాత్రను ప్రదర్శించారు. రెండవ ప్రపంచ యుద్ధకష్ట కాలంలో చర్చి వైఖరి దీన్ని ధ్రువీకరించింది. యిందుకు తగ్గట్టుగా సోవియట్ రాజ్యం చర్చి పట్ల గౌరవాన్ని ప్రదర్శించింది. దాన్ని అవసరాలనూ సమస్యలనూ అర్థంచేసుకుని వాటిని పరిష్కరించడానికి తోడ్పడింది.

రష్యన్ ఆర్థొడాక్స్ చర్చి దేశభక్తి అవకాశవాదంతో

కూడినదికాదు. దాని దేశభక్తి అసలు దాని స్వభావంలోను, మాతృభూమితో దాని చరిత్రాత్మక అనుబంధాల్లోను లోతుగా వేరూనినట్టిది.

ఇలా చేయడం ద్వారా చర్చి మెప్పుపొందడానికి రాజ్యం ఎన్నడూ ప్రయత్నించలేదు. సోవియట్ మంత్రి మండలి ఆధ్వర్యానగల మత వ్యవహారాల కౌన్సిల్ చైర్మన్ కన్‌స్తన్ తీన్ ఖార్చేవ్, మన దేశంలోని మతాల అవలంబకులను చిత్తశుద్ధిగల ఉత్తములుగా పరిగణిస్తున్నామని చెప్పిన మాటలు నాకు తెలిసినంత వరకు నూటి ఐనవీ, ఈ విషయాలపై సోవియట్ నాయకత్వ అభిప్రాయానికి అనుగుణమైనవీను

ఇప్పటికీ చర్చి-రాజ్య సంబంధాలు, శాసనాలకు సంబంధించిన అనేక అపరిష్కృత సమస్యలు వున్నాయి. స్థానిక అధికారులు, ఆస్తికులు ప్రత్యేకించి మతబోధకులు రాజ్యాంగాన్ని శాసనాలను:

ఆర్చిప్రీస్ట్ లెవ్‌లేబెదేవ్



వుల్లంఘించడం జరిగినా ఉభయ పక్షాలూ ఇబ్బందులను పరస్పర గౌరవభావం, పరస్పర అవగాహనలతో అధిగమించ యత్నిస్తున్నాయి.

మన సమాజం నాపట్లా నాలాంటి వారి పట్లా దయతో కూడిన, అతిసానుకూల వైఖరినీ ప్రదర్శిస్తున్నదని నేను చిత్తశుద్ధితో, దేవుని సాక్షిగా చెప్తున్నాను. రష్యన్ అర్థడాక్సు చర్చి మతాచార్యునిగా నా యిరవైయేళ్ల అనుభవంతో యీ విషయం చెప్తున్నాను. అపార్థాలూ, ఘర్షణలూ కొన్ని సంభవించినా, వాటిలో ప్రతి ఒక్కటీ అనివార్యంగా నాకు అనుకూలంగా పరిష్కార మయ్యాయి.

మా పెద్దబ్బాయి వ్యాసచెస్లావ్ (27 సం॥లు) పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ పట్టభద్రుడు. కుర్స్క్‌లోని ఒక పెద్ద హోటల్లో ఇంజనీర్. అతను క్రమం తప్పకుండా చర్చికి వెళ్తాడు, అంతకన్నా ముఖ్యంగా అతను చర్చిలో పాటలు పాడుతాడు. అతనికున్న క్రైస్తవ మత విశ్వాసాలవల్ల కమ్సోమోల్‌లో గానీ కమ్యూనిస్టు పార్టీలో గానీ చేరలేదు. ఆయన ఆ హోటల్ ట్రేడ్ యూనియన్ కమిటీ చైర్మన్ గా యెన్నిక కావడానికి యివన్నీ అడ్డురాలేదు.

అలెక్సీ 16 ఏళ్ల మా చిన్నబ్బాయి ఇప్పుడే పదేళ్ళ పాఠశాల చదువు పూర్తిచేశాడు; కుర్స్క్ పాలీటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయాలనుకుంటున్నాడు. అతడు మత కార్యకర్తకొడుకనీ, అన్నిటికన్నా ముఖ్యంగా అతనికి మతవిశ్వాసాలు ఉన్నాయనీ ప్రతి ఒక్కరికీ తెలును. అతడు పాలీటెక్నిక్‌లో చేరడానికి యివి అడ్డంకాబోవు. సందర్భ వశాత్తూ ఒక మాట. అలెక్సీ కొన్నేళ్ళ తర్వాత నా అడుగు జాడల్లో నడస్తాడన్న నా విశ్వాసం చెక్కు చెదరలేదు.

రష్యన్ అర్థొడాక్స్ మత బోధకులకూ, ఆస్తికులకూ ఏటా వెయ్యిమందికి రష్యాలోని ఐదు మతవిద్యా సంస్థల్లో శిక్షణనిస్తున్నారు. యిదీ నాలుగేళ్ల కోర్సు.

సోవియట్ యూనియన్‌లో పాఠశాలను చర్చి

నుంచీ 1918 లో వేరుచేయడం జరిగింది. అందువల్ల పాఠశాలల్లో మతబోధగానీ, మతకర్మ గానీ జరగదు. మతావలంబనా స్వేచ్ఛ రాజ్యాంగ బద్ధమైనందున మతబోధ ఇంటిలోను, చర్చిలోను జరుపుకోవచ్చు.

దేశంలోని అనేక చర్చిలను మ్యూజియంలుగా మార్చారు. అయితే ఆ తర్వాతే స్థానిక అధికార సంస్థలు మునుపు మూసివేసిన చర్చీలను మత సంస్థలకు అప్పగించాయి మత సంస్థలు గత కొన్ని సంవత్సరాల్లో 600 లకు పైగా పూజామందిరాలను నిర్మించడమో, పునర్ నిర్మించడమో, కొనుగోలు చేయడమో జరిగింది.

క్రైస్తవ మతాన్ని రూస్ స్వీకరించిన సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా సెయింట డేనియల్ మఠాన్ని రష్యఆర్థడాక్స్ చర్చికి సోవియట్ ప్రభుత్వం అప్పగించింది. యీ ఉత్సవాలకు సన్నాహంగా• కీవ్ .(1986), మాస్కో (1987) లలో జరిగిన అంతర్జాతీయ సమావేశాల్లో నివేదికలను సమర్పించే గౌరవం నాకు లభిస్తుంది. ఈ సమావేశ ప్రతినిదులలో. అమెరికా ప్రతినిధులు కూడా ఉన్నారు. తాగుడు, మాదకద్రవ్యాల వ్యసనం సోవియట్ యువజనుల ఉదాసీనత లాంటి విషయాలపై మేము చర్చలు జరిపాము. వీటికి వ్యతిరేకంగా చర్చీ, రాజ్యమూ తీవ్ర పోరాటం జరుపుతున్నాయి.

సోవియట్ ప్రభుత్వం బాహాటత, యితోధిక ప్రజాస్వామ్యీకరణల కోసం తీసుకున్న చర్యలు యువజనులపై సానుకూల ప్రభావాన్ని నెరపుతున్నాయని నా అభిప్రాయం. మాస్కో పాట్రియార్కేట్ ప్రచురణ విభాగం సహస్రాబ్దికి సన్నాహాల్లో భాగంగా బొమ్మలతో కూడిన బైబిల్ కొత్త ఎడిషన్ను, ప్రార్థనా పుస్తకాన్ని ప్రచురిస్తోంది. ఈ ప్రచురణల్లో రష్యన్ చర్చి చరిత్ర, తదితర గ్రంధాలు వున్నాయి.

సందర్భవశాత్తూ ఒక మాట సోవియట్ యూనియన్‌కు మత సాహిత్యాన్ని తీసుకెళ్లడం చట్టవిరుద్ధ మైనదనే అభిప్రాయం విస్తృతంగా వ్యాప్తిలో ఉంది. అది సరికాదు, ఆస్తికులకు బహుమానంగా కాక వాటిని అమ్మితే అది వ్యాపారం కిందికి వస్తుంది. అప్పుడు కస్టమ్స్ ఆంక్షలు వర్తిస్తాయి.

1917 నుంచీ రష్యా అనుసరించిన పథం అనేక విధాలుగా వివాదాస్పదమైనదే అయినప్పటికీ కష్టభూయిష్టమూ, ఆసక్తికరమూ అయినది. అయితే యీపథం దైవికమని అనడంలో సందేహంలేదు. 1917 లో పోర్చుగల్ లోని ఫాతిమాలో పవిత్రకన్య అయిన మేరీమాత వాక్కు రష్యాను గురించీ, శాంతి గమ్యాలపై అది నెరపగల ప్రభావంగురించీ యేమి చెప్పిందో మనకు తెలును. భావిజీవితానికీ, అభివృద్ధికీ సరైన మార్గాన్ని కనుగొనడంతో మన సమాజానికీ, రాజ్యానికీ, యావత్తు మానవాళికీ తోడ్పడవలసిందిగా రష్యన్ ఆస్తికులకు ఆమె యిచ్చిన పిలుపుగా ఆమె వాక్కును పరిగణించాం. అభివృద్ధి పథం యెంపికలో సూత్రరీత్యా మనకూ, మన రాజ్యానికీ మధ్య భేదాభిప్రాయం లేదు. యెందుకంటే దాని ఉత్తమ ప్రతినిధులు మన దేశానికీ, యావత్తు ప్రపంచానికీ సత్యాన్వేషణ దిశలో రష్యన్ల సహజ సిద్ధ ధోరణిని వ్యక్తం చేస్తున్నారు.

పాతకాలపు నాగరికతలు అంతరించడానికి కారణం

ఇవెత్తా యూజినోవా

ఈ ప్రశ్నకు తగిన్న సమాధానం దొరక్క పండితులు చాలా కాలంగా తికమక పడుతున్నారు. దీనికి లెనిన్ గ్రాడ్‌కు చెందిన ప్రసిద్ధ జియోకెమిస్టు, డాక్టర్ ఆఫ్ జియాలజీ, మినరాలజీ అయిన సెర్గీ నెరుచేవ్ సమాధానం యిది.

"మానవ చరిత్రలో అనేక నాటకీయ ఘటనలకు యురేనియం కారణమని చెప్పడానికి సకల ఆధారాలున్నాయి" అని అంటారు యీ శాస్త్రవేత్త.

మన భూగోళంపై జీవరాశి పరిణామంలో యీ రేడియో ధార్మికలోహం నిర్వహించిన ప్రత్యేక పాత్రను గురించి "యురేనియం, భూగోళ చరిత్రలో జీవరాశి" అనే తన పుస్తకంలో యీ శాస్త్రజ్ఞుడు వివరించాడు.

భూగోళచరిత్రలోని కొన్ని కాలవ్యవధుల్లో ప్రకృతి పరిసరాల రేడియో ధార్మికత యెన్నోరెట్లు పెరిగింది. యీ వ్యవధుల్లో యూరేనియం పరిమాణం పదుల, వందల రెట్లు పెరిగింది. యీకాల వ్యవధుల్లోనే భూగోళంపైగల జీవరాశి సమూలంగా మారిపోయి వుంటుంది. పరిసరాల్లో యీ విపత్కర మార్పు మొత్తం జీవరాశిని తుడిచిపెట్టి సరికొత్త రూపంలో జీవరాశిని ఉద్భవింపజేసిందని అంటారు. యీ శాస్త్రవేత్త.

ఈ రేడియో ధార్మిక ఫలితాల వల్లనే ప్రాచీన కాలపు సరీసృపాలు నామరూపం లేకుండా పోయాయని, శక్తి వంతమైన ఉత్పరి వర్తన క్రమం వల్ల మొట్టమొదటి వెన్నెముకగల జంతువులు, చతుష్పాద జంతువులు, పక్షులు వగైరా వుద్భవించాయని ఆయన భావన. యిలాంటి సమూల పరిణామాలన్నీ జీవ్యావరణంలో రేడియోధార్మికత పెరగడం వల్ల సంభవించాయి. యీ రేడియో ధార్మిక శకాల పరిణామమే తొలిమానవుడు అని ఆయనంటారు.

సమస్త నూతన జంతుజాలాలన్నీ అకస్మాత్తుగా వుద్భవించాయి. ఆ శకాల్లో భూమిపైన సముద్రంలోని జీవరాసి అంతా - 10 నుండి 50 మైక్రాన్ల బరువుగల ఏకకణజీవులు మొదలుకొని - 50 టన్నుల సరీసృపాల వరకూ అన్నీ - ఏకకాలంలో నశించి సరికొత్త జీవులుద్భవించాయి. గత 600 మిలియన్ల సంవత్సరాల్లో యిలాంటి మార్పులు కనీసం యిరవై సార్లు జరిగాయి. యివన్నీ యురేనియం వల్లనేనని నెరుచేవ్ నొక్కి చెప్పారు.

గతంలోని జీవ్యావరణ ఘటనలతో యురేనియంకు సంబంధముందనే అభిప్రాయానికి భూరసాయనాల్లోని వ్యత్యాసాల అధ్యయనాల సందర్భంగా నెరుచెవ్ వచ్చాడు. 20 నుండి 25 మీటర్ల మందంగల యీ నిక్షేపాల్లో సూక్ష్మ జీవుల అసంఖ్యాక మైన అవశేషాలు యెందుకు వున్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి వుద్యోగధర్మం నెరవేరుస్తున్న సమయంలో ఆయనకు కల్గింది.. పశ్చిమ సైబీరియాలో చమురు, గ్యాస్‌గల బాజెనవ్ భూగర్భమండలంలోని మడ్డి పొరల్లో 20 శాతం వరకు జీవపదార్థముంది. యిదే యితర మామూలు పొరల్లో నైతే 0.6 శాతం మాత్రమే వుంటుంది.

మన భూగోళంపై అసాధారణ పరిస్థితులే యిలాంటి నిక్షేపాలు రూపొందడానికి కారణమని యీ పరిశోధకుడు నిర్ధారణకు వచ్చాడు. ఆ పరిస్థితు

లేమిటి ? యిందుకు సమాధానం కనుగొనడానికి అనేకయితర విజ్ఞాన శాస్త్ర విభాగాల పరిజ్ఞానాన్ని యీ శాస్త్రజ్ఞుడు వినియోగించుకున్నాడు.

ఈ విచిత్రపొరలు యేర్పడడానికి కారణం జీవరాశి చరిత్రలో వచ్చిన సమూల మార్పులేనని నెరుచేవ్ తన పరిశీలనల ద్వారా తెలుసు కున్నాడు. అంతేకాదు యీ జీవపదార్థం అమితంగా వున్న యీ పొరల్లో యురేనియం కూడా అసాధారణ పరిమాణంలో వున్నట్టు కనుగొన్నాడు. భూమి ఉపరి తలంలోనూ, జలమండలంలోనూ యురేనియం యెప్పుడూ శాశ్వత పరిమాణంలో వుంటూ వచ్చిందనే అభిప్రాయం తప్పని యీయన పరిశోధనలో తేలింది దీని పరిమాణం మారుతూ వచ్చింది. జీవపదార్థం విపరీతంగా సంచయమైన శకాల్లోనే యరేనియం పరిమాణం మహాసముద్రాల్లో; మొత్తం ప్రపంచసముద్రంలో అనేక రెట్లు పెరిగి వుంటుంది.

జీవావరణంలో యురేనియం పరిమాణం ప్రస్తుత స్థాయి కన్నా పదుల, వందల రెట్లు మించినపుడే అది భూమి పొరల్లోకి ముమ్మరంగా చేరుకుంటుందని నెరూచెవ్ తులనాత్మక విశ్లేషణ తెలియజేస్తోంది. ఉదాహరణకు యిప్పుడు బాజెనవ్ మండల భూ పొరల్లో గల యురేనియంకు సమానమైన పరిమాణాన్ని పొందాలంటే అప్పటి పశ్చిమ సైబీరియా సముద్రంలోని నీటికన్నా మూడువేల రెట్ల నీటిని చిలకాల్సి వుంటుంది.

గతంలో జరిగిన అనేక ఘటనలను నూతన దృక్పథంలో పరిశీలించినట్టయితే తేలేదేమంటే మానవచరిత్రలో కనీసం మూడు స్వల్పవ్యవధుల్లో రేడియోధార్మికత ప్రకృతిలో పెరిగిందని నెరూచెవ్ అభిప్రాయం. గతంలో ప్రజలు ఒక చోటనుండి మరో చోటుకు మూకుమ్మడిగా వలసవెళ్లడానికి కారణం యురేనియం కాలుష్యమే. బాగా అభివృద్ధి చెందిన నాగరికతల పతనానికి కారణం యిది కూడా కావచ్చు.

నెరూచెవ్ ఒక ప్రత్యేక పట్టికను తయారుచేశాడు. అందులో మధ్యధరా సముద్రం, నల్లసముద్రం మడ్డి పొరల్లోగల యురేనియం, జీవపదార్థాల పరిమాణాన్ని నమోదు చేశాడు.

7,100నుండి **5000** యేళ్ల క్రితంనాటి మడ్డి పొరల్లో యురేనియం గరిష్టంగా వున్నట్టు ఆ పట్టిక



తెలుపుతోంది. యీ కాలంనాటి సుస్పష్టమైన వ్యవధుల్లోనే తూర్పు మధ్యధరా సముద్రం తీరంలో, నల్లసముద్రతీరంలో, మధ్య ప్రాచ్యంలో నాగరికతలు ఉచ్చస్థాయిలో వున్నట్టు విదితమౌతోంది. ఉదాహరణకు పాలస్తీనాలో అప్పుడు అభివృద్ధి చెందిన కొత్తరాతి యుగపు గ్రామాలు, పట్టణాలు వుండినాయి. ప్రఖ్యాత జెరిఛో పట్టణంతో సహా అన్ని అకస్మాతుగా నిర్మానుష్యమై పోయాయి. ప్రజలు దేశదిమ్మరులయ్యారు. అదే కాలంలో ఉత్తరాది మెసొపొటామియాలో బాగా అభివృద్ధి చెందిన వ్యవసాయంగల హస్సారీ నాగరికత, తూర్పు మధ్యధరా సముద్ర తీరంలోని అనేక నాగరికతలు, అనతోలియాలోని కొన్ని పెద్ద పట్టణాలు నిర్మానుష్యమయ్యాయి. యిందులోని హిజాలార్ పట్టణం తక్కువ స్థాయి నాగరికతగల ఆటవిక తెగల దాడి వల్ల పతనమైనదని చెపుతారు. కాని దీని పతనం కూడా రేడియోధార్మిక శకం ప్రారంభం కాలంలోనే జరిగింది.

వాతావరణంలో యురేనియం పరిమాణం గరిష్ఠస్థాయిలో వున్నట్టు మూడువేల యేళ్లక్రితం రికార్డు అయింది. హెల్లాస్ పతనం, గ్రీకులవల్ల ట్రోయ్ నగర విధ్వంసం, మధ్యప్రాచ్యంలో హిట్టైట్స్ రాజ్యపతనరి. సింధులోయలో హరప్పా మహెంజోదారో నాగరికత అంతర్ధానం - యివన్నీ అప్పుడు జరిగినవే.

మూడువేల యేళ్ల క్రితం బాగా అభివృద్ధి చెందిన నాగరికతల్లో చాలా వరకు విదేశీదండయాత్రల వల్ల నాశమైనాయని చెపుతున్న వన్నీ యురేనియం వల్ల నాశనమయ్యాయా అనే విషయం పరిశీలించదగ్గదని నెరూఛెవ్ అభిప్రాయపడుతున్నాడు. ఈ నిర్ధారణలన్నీ పరికల్పనలు మాత్రమే. యిందుకు రుజువులు అవసరం. అయితే ఒకటి మాత్రం సుస్పష్టమని ఆయన చెపుతున్నారు : ప్రపంచంలోని జీవరాశిలో అవర్తనంగా మార్పులు వచ్చిన కాలంలోనే భూమిలోని రసాయనాల్లోని వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. మానవాళి గమ్యాల్లో యీ ఘటనల పాత్ర పరిశీలనార్హమైనదనేనని నిస్సందేహంగా చెప్పవచ్చు

చిత్రరచన : వి. వలబ్యూయెవ్



సౌన చర్చావేదిక

ప్ర: అణ్వాస్త్రరహిత ప్రపంచం తీరుతెన్నులు యేమిటని, భవిష్యత్తును గురించి ఆలోచిస్తున్న శాస్త్రజ్ఞుల అభిప్రాయం?

జ: అణ్వాస్త్ర రహిత ప్రపంచాన్ని నిర్మించడంలో మనం కృతకృత్యులమైతే, — యిది అతికష్ట భూ యిష్టమైన కర్తవ్యమనే మాట నిజమే— మానవజాతి ఈనాడు యెదుర్కొంటున్న తీవ్ర మదుపు. పెట్టడం ఒకటే సరిపోదు. మొదటి సమస్యకు కారణం సాంకేతిక ప్రగతిలోని వైరుధ్యమే. పనిచేసే ఏ పరిశ్రమలోనైనా రద్దు పదార్థం ఏర్పడటం అనివార్యం. రద్దు పదార్థాన్ని మళ్లీ ఉత్పత్తిలో ఉపయోగించడం వల్ల, జీవ్యావరణ ప్రమాదాన్ని కనీసస్థాయికి తగ్గించగలం. యీ పని నిధుల లభ్యతపై ఆధారపడి ఉంటుంది.

అణ్వాస్త్ర రహిత ప్రపంచ స్వరూపం

గియోర్గి షాక్నజరోవ్
సోవియట్ 'యూనియన్
విజ్ఞాన శాస్త్రాల అకాడమీ
కరెస్పాండింగ్ సభ్యుడు

సమస్యలను పరిష్కరించడానికి అపార పాదార్థిక, ఆర్థిక, మేధోవనరులు లభిస్తాయి. వీటిని సమర్థంగా ఉపయోగిస్తే, వాటిని ప్రాధాన్యతా రంగాలకు న్యాయంగా పంపిణీ చేస్తే కరువులాంటి పీడలను శాశ్వతంగా నిర్మూలించడానికి వీలుకలుగుతుంది. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అజ్ఞానం, నిరక్షరాస్యత ఇప్పటికీ రాజ్యమేలుతున్నాయి. వందలాది మిలియన్ల మంది ప్రజలను విద్యావంతులను చేయడానికి ఈ వనరులు వీలుకల్పిస్తాయి. మొత్తం వ్యాధులనే నిర్మూలించ లేక పోయినా అంటు జాడ్యాలను పూర్తిగా నిర్మూలించి వేయడానికీ, నేడు సవాలుగా పరిణమించిన యితర అనేక సమస్యలను ఎదుర్కొనడానికి వీలుకలుగుతుంది.

జీవ్యావరణానికి కలిగే ప్రమాదాన్నీ తప్పించడం, అభివృద్ధి చెందిన దేశాలకూ, వర్ధమాన దేశాలకూ మధ్యగల అంతరాన్నీ పరిష్కరించడం మరింత కష్టమైన పని. కేవలం పెద్ద మొత్తంల

అభివృద్ధి చెందిన దేశాలకూ, వర్ధమాన దేశాలకూ మధ్య ఇప్పుడున్న అఖాతం యెంతక్లిష్టమైన సమస్య అయిందంటే అతి ఉదారంగా సంపద పునఃపంపిణీ వల్ల కూడా అది పరిష్కారం కాదు. సహాయం అవసరమైన ప్రతిదేశానికీ వనరులను, డబ్బును సమానంగా కేటాయించడం హానికరం.

యెంతటి ఉదాంమైన అంతర్జాతీయ సహాయం కూడా యీ సమస్యను పరిష్కరించజాలదు. దీనర్థం ఆర్థిక, ఆహార, సాంకేతిక సహాయాన్ని యిలాంటి కొన్ని ఇతర రకాల సహాయాలనూ తక్కువ అంచనా వేస్తున్నామని కాదు. వాస్తవానికి యీ రంగంలో బహు ముఖ పర్యవసానాలు గల మార్పులు రావడానికి దశాబ్దాలకు దశాబ్దాలే పడుతుంది. సైనిక కూటాల అణ్వాస్త్ర తలపాటు లేని ప్రపంచంలో మాత్రమే ఈ మార్పు సంభవిస్తుంద. అణ్వాస్త్ర విసర్జన రసాయనిక ఆయుధాల, సాంప్రదాయిక ఆయుధాల నిర్మూలనకు అవసరమైన ఊపునిస్తుంది.

మధ్యశ్రేణి, స్వల్ప శ్రేణి మిసైలిల నిర్మూలన సంధి ప్రాధాన్యత యిందులోనే ఉంది.

ప్ర: అణ్వస్త్రాలంతటి స్పష్టంగాకాక పోయినప్పటికీ, మీరు పేర్కొన్న ప్రపంచ సమస్యలు కూడా మానవజాతి మనుగడకు ప్రమాదంగా తయారయ్యాయి. యివి తలపాటు విధానాలను త్యజించడానికీ, భూమ్మీద నాగరకతనూ, ప్రాణి కోటినీ కాపా

డేందుకు సమిష్టి చర్య తీసుకోవడానికి యితోధిక ప్రోత్సాహకంగా పనిచేయ లేవా?

జ: అంతర్జాతీయ సంబంధాల్లో ఒకదానికొకటి శత్రువుగా పరిగణిస్తూ ప్రాచ్య, పాశ్చాత్య ప్రపంచాలు ఆందోళన చెందడం మాని వేస్తే ప్రపంచ సమస్యలు తమ ఉమ్మడి శత్రువు అన్న భావన ఈ దేశాల్లో నెలకొంటుంది. అంతరిక్షం నుండీ ఏదైనా ప్రమాదం వస్తే మనం ఐక్యమవుతాం, అని రీగన్ ఒకప్పుడు అన్నారు. ఉమ్మడి శత్రువు రాకలాంటి వాటికోసం మనం నిజంగా కాచుకుని ఉండాలా? యిప్పుడు మన ముందున్న ప్రమాదాలకు. సవాళ్ళకు మంచి ఉదాహరణలు చెర్నోబిల్ సంఘటన, ఎయిడ్స్ వ్యాధీను.

ప్రతి ఒకరూ దీన్ని గ్రహించడం నెడు ఎంతో ముఖ్యం నేటి తక్షణ ముఖ్య సమస్యలను బాగా అర్థం చేసుకున్న పార్టీలు, ఉద్యమాలు (మార్క్సిస్టులవి మాత్రమే గాక) ఉన్నాయి. ఉదాహరణకు కొన్ని సోషలిస్టు పార్టీలు ఈ సమస్యల పరిష్కారానికి అపార కృషి సల్పుతున్నాయి. యివి శాస్త్ర, రాజకీయ, పౌర సమాచార రంగాల్లో కృషి చేస్తున్నాయి. విచారకరమైన విషయమేమంటే ప్రజల్లో చాలామంది యీ ప్రమాదాన్ని ఇప్పటికీ గుర్తించక పోవడం. వివిధ వృత్తుల్లోని వారి వుద్యమాలకు అంధువలనే యింత ప్రాధాన్యత ఉంది. యీ ఉద్యమాలు అంతకంతకూ యెక్కువ మంది ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఈ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూన్న వైద్యవృత్తి, యితర రంగాల్లో శాస్త్రజ్ఞులూ, రాజకీయవేత్తలూ ప్రశంసనీయులు. వీరిలో చాలామంది మనం ఒకే పడవలో పయనిస్తున్నామని, అది మునిగి పోకుండా చూచుకోవాలనీ గ్రహిస్తున్నారు.

మార్క్సిస్టులు అంతర్జాతీయ ఆలోచనా సరళి అనిపిలిచే భావన తుదకు నేటి, భావితరాల జీవితంలో ఒక సాంప్రదాయం అవుతుంది. ఇంకా చేయవలసిందేమంటే పాఠశాలల్లో బోధిస్తున్న శాంతి పాఠంతో బాటు సమస్తదేశాల్లోని విద్యాసంస్థలతోను శాంతి కోర్సును యునెస్కో ఆధ్వర్యాన రూపొందించి, ప్రవేశపెట్టడం. ఈ కోర్సును బోధించడానికి 20-30 గంటలు పట్టే పాఠ్య గ్రంథాన్ని రూపొందించాలి. అంతర్జాతీయ ఒప్పందం కింద సీనియర్ పాఠశాల విద్యార్థులకు ఈ కోర్సు ద్వారా అంతర్జాతీయతను బోధించే మానవతావాద విద్య గరపాలి. సోవియట్ యూనియన్, యిప్పటికే ఈ పని చేస్తుంది. సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలలో పిల్లలను పెంచే విధానం, వారిలో అంతర్జాతీయతా భావాన్ని పాదుకొల్పడానికి ఉద్దేశించినవి.

ప్ర: సామూహిక బహుళ ప్రసార సాధనాలు, ముఖ్యంగా టెలివిజన్ దేశాలను, దేశాల ప్రజలను సన్నిహిత మొనరించడానికి ఏమి చేయగలవు, అన్న ప్రశ్న మనకు తరచు యెదురవుతూ ఉంటుంది. వాస్తవానికి అవి సన్నిహితం కావడమంటే ఏమిటి అర్థం? ఒకప్పుడు రెండు సామాజిక, రాజకీయ వ్యవస్థలు సంగమిస్తాయనే భావనపై వాదోపవాదాలు జరిగాయి. దానిపై మీ అభిప్రాయమేమిటి?

జ: అసలు వాటి సంగమమనే భావనే తప్పు, అని నా అభిప్రాయం. ఒక సారి అవి తమ గుణాత్మక మైన తేడాలను కోల్పోతే అవి భిన్న విశిష్ట గుణాలు గల వేర్వేరు అస్తిత్వ రూప ప్రతిపత్తిని కోల్పోతాయి. కాబట్టి ఈ సంగమం గురించి

మాట్లాడి ఉపయోగం లేదు. ఇలా మాట్లాడట మంటే వేడిమి, చల్లదనాల మధ్య, గ్రామాలకూ, నగరాలకూ మధ్య తేడాలను తుడుచిపెట్టే విషయాన్ని గురించి మాట్లాడటం వంటిది. పని స్వభావం లోను, జీవన పరిస్థితుల్లోను, సాంస్కృతిక ప్రమాణాలలోను నగరాలకూ, గ్రామాలకు మధ్య అంతకంతకూ పెరుగుతున్న సాదృశ్యతను గురించి మాత్రం మనం మాట్లాడగలం.

పారిశ్రామిక, సాంకేతిక, కళాసంబంధ, తదితర సంస్కృతి రకాల విషయంలో వాటి సంగమానికి యెటువంటి ఆటంకాలు నాకు కనిపించడంలేదు. మంచిది, ఉపయోగకరమైనది అయిన దాన్నియే అనుభవం నుండైనా మనం స్వీకరిస్తాము. బ్రిటన్, ఫ్రాన్సు, తదితర పశ్చిమ యూరపియన్ దేశాల్లో మంచి అంశాలేమైనా ఉంటే అవి పెట్టుబడిదారీ విధానానికి సహజ సిద్ధమైనవనే సరళ దృక్పథాన్ని మనం స్పష్టంగా విడనాడాలి. అలాగాకపోతే ఈ మంచి అంశాలు ఆ దేశాల ప్రజల విశిష్ట లక్షణాల,- చరిత్ర, సుసంపన్న మైన అనుభవం, సంస్కృతుల అంతర్భాగమని గాక, ఆ విధాన స్వభావం మూలంగానే వుత్పన్నమయ్యాయని అనుకుని ఈ గొప్ప దనమంతా పెట్టుబడి దారీ విధానానికి కట్టబెట్టినట్లవుతుంది.

అలాగే, సోవియట్ యూనియన్ లోని ప్రతిదాన్నీ సోషలిజానికే కట్టబెట్టడం కూడా కద్దు. మరో ఆలోచనగానీ, మినహాయింపులుగానీ లేకుండా ప్రతి విజయాన్నీ, వైఫల్యాన్నీ సామాజిక వ్యవస్థ స్వభావానికి అంటగట్టడం సరికాదు.

సంస్కృతి, ముఖ్యంగా మానవతా సంస్కృతి దేశాల మధ్య మరింత సన్నిహిత సంబంధాలకు అతి శక్తివంతమైన కారకం. విజ్ఞానం రంగాలు రంగాలుగా విభజితం కావడంవల్ల, వాటిలో యితోధిక ప్రత్యేకీకరణ వల్ల, ఒకే దేశంలోనే, నివసిస్తున్న వివిధ వృత్తుల్లోని వారు ఒక్కొక్క సారి ఒకరినొకరు అర్థం చేసుకోలేక పోవడం కూడా కద్దు. అలాంటప్పుడు ఈ సంస్కృతి మానవజాతికి సమిష్టభాష అవుతోంది. షేక్స్‌పియర్, టాల్‌స్టాయ్, టాగూర్, బిథోవెన్ యావత్తు మానవాళికి చెందిన వారు; ప్రపంచాన్ని సమైక్య పరుస్తున్నారు.

లేఖలు

సోషలిజానికి, ప్రజాస్వామ్యానికి వాస్తవ పరివర్తన

సోవియట్ సమీక్షను తప్పకుండా చదివే పాఠకుణ్ణి అయిననాకు యీ పత్రిక కొత్త రూపంలో రావడం సంతోషదాయకంగా వుంది.

సోవియట్ యూనియన్‌లో ప్రస్తుతం జరుగుతున్న పెరిస్త్రోయికా, గ్లాస్నోస్త్ క్రమం సోషలిజం దిశగా సాగే వాస్తవ పరివర్తనా క్రమమని నా అభిప్రాయం. ప్రతిసంచికలో, పాఠకులకు కనీసం ఒక పేజీ కేటాయించాలని కోరుతున్నాను. సోవియట్ జీవనానికి సంబంధించిన వివిధ రంగాల సమాచారాన్ని మరింతగా తెలియజేయాలని కోరుతున్నాను.

మనిక్ సర్కార్
బరక్‌పూర్
పశ్చిమ బెంగాల్

సోవియట్ సమీక్ష కు పాఠకుల పేజీ ఒక నూతన ఆకర్షణ. గౌరవనీయులైన మా పాఠకుల నుండి అందే అనేక లేఖలను ప్రతి ఒక్క సంచికలో ప్రచురిస్తున్నాం. పాఠకులతో సంభాషణ ప్రయోజనకరమైనదనీ, అవసరమైనదనీ మేము భావిస్తున్నాం.

— సంపాదకుడు

ఆకర్షణీయమూ, విజ్ఞానదాయకమూ

అనేక సంవత్సరాలుగా **సోవియట్ సమీక్షను** నేను శ్రద్ధతో చదువుచున్నాను. యీ పత్రిక యిప్పుడు మరింత ఆకర్షణీయంగా, సమాచారాన్నిచ్చేదిగా రూపొందింది. యిందులోని వ్యాసాలు సోవియట్ ప్రజల జీవనాన్ని కార్యకలాపాలను మాత్రమే గాక ప్రపంచం నేడెదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్న కృషిని కూడా తెలియజేస్తున్నాయి.

తలత్ అజీజ్, రీడర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్
జామియామిల్లియా ఇస్లామియా

విశిష్ట పత్రిక

కొత్త గెటప్‌లో వస్తున్న **సోవియట్ సమీక్ష** లో విభిన్న అంశాలపై ఆసక్తి కరమైన, ముఖ్యమైన వ్యాసాలు యెన్నో వస్తున్నాయి. యీ సంవత్సరం మొదటి సంచికలో మహాత్మాగాంధీపై, పెరిస్ట్రోయి కాపై వచ్చిన వ్యాసాలు, రెండవ సంచికలో ఐ.ఎ న్.ఎఫ్ సంధిపై, సంయుక్త పరిశ్రమలపై వచ్చిన వ్యాసాలు మాకు విజ్ఞాన దాయకంగా వున్నాయి. చరిత్రలోని ఖాళీ పుటలను నింపడం కూడా మాకు సంతోష దాయకంగా వుంది. **సోవియట్ సమీక్ష** ను విశిష్ట పత్రికగా రూపొందించినందుకు నా అభినందనలు.

దుక్ హరన్‌సింగ్
లారెన్స్ రోడ్
న్యూడిల్లీ

భిన్నాభిప్రాయం

1962 నుండీ నేను సోవియట్ సమీక్ష చందా దారుణ్ణి. దీని రూపు రేఖలను మార్చినందువల్ల, మాసపత్రికగా మార్చినందువల్ల ఒక పత్రికగా దీని విలువ చాలా తగ్గిపోయిందని చెప్పడానికి విచారిస్తున్నాను. లోగడ యీ పత్రికలో తరుచు ముఖ్య పత్రాల పూర్తి పాఠాలు వస్తూండేవి. యిప్పు డవేమీ లేవు. అవి మాకు యిప్పుడెలా లభిస్తాయి? ఈ పత్రికను మరింత ఆకర్షణీయంగా తీసుకరా వడానికి జరుగుతున్న కృషిని అభినందిస్తున్నాను. దీని గంభీర స్వభావాన్ని తగ్గించాల్సిన అవసరంలే దు. మీకు బాధ కలిగించడం నా అభిమతంకాదు. ఒక పాఠకునిగా నా అభిప్రాయమిది. శుభాకాంక్ష లతో,

ఎ.జి. నూరానీ
93 -ఎ, ముషామ్రమ్
3, నేపియన్‌సీ రోడ్
బొంబాయి - 400 026.

శ్రీ ఎ.జి. నూరానీ అభిప్రాయాన్ని మేము కృత జ్ఞతతో స్వీకరిస్తున్నాం. **సోవియట్ సమీక్షను** మరింత ఆకర్షణీయంగా, గంభీర స్వభావం గలదిగా చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ యిస్తున్నాం. యీ పత్రిక అనేక అంశాలపై వ్యాసాలనే గాక ముఖ్య పత్రాల, ప్రసంగాల పాఠాలను కూడా ప్రచురిస్తున్నది. ఐదవ సంచికలో **1988** ఏప్రిల్ **7** నాటి సోవియట్ - అఫ్గన్ ప్రకటనను ప్రచురించాం. సమిష్టి క్షేత్ర రైతుల నాల్గవ అఖిల యూనియన్ మహాసభలో మిహాయిల్ గోర్బచేవ్ **1988** మార్చి **23** న చేసిన వుపన్యాసాన్ని సోవియట్ సమీక్ష పత్రంగా వెలువ రించాం. యీ సంచికలో (సంచిక **6**) సోవియట్ ప్రభుత్వ ప్రణాళిక అమలు ఫలితాలపై సోవియట్ ప్రభుత్వ గణాంక కమిటీ జారీచేసిన పత్రాన్ని ప్రచురిస్తున్నాం. యిదే సంచికలో జెనీవా ఒప్పందా లపై **1988** ఏప్రిల్ **6** న సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రకటన పాఠాన్ని యిస్తున్నాం ఈ పత్రిక ప్రచురించే అంశాల్లో పత్రాలకు, ప్రకటనల పాఠాలకూ సముచిత ప్రాధాన్యతను యిచ్చి ప్రచు రిస్తూనే వుంటాం. యేదేమైనప్పటికీ పత్రాలు, ప్రక టనల పాఠాలు జాప్యంలేకుండా అందడానికి గౌర వనీయులైన పాఠకులు మా సమాచార శాఖ జారీ చేసే పత్రికా ప్రకటనల బులెటిన్ల చందాదారు లుగా చేరవచ్చు. న్యూఢిల్లీలోని **25** బారాఖం భారోడ్‌లో గల సోవియట్ రాయబార కార్యాలయ సమాచార శాఖ ప్రజా సంబంధాల విభాగాన్ని పోస్ట్‌ద్వారా లేదా ఫోన్ ద్వారా (నం. **3310614**) సంప్రదించాలని పాఠకులను కోరుతున్నాం.

— సంపాదకుడు.

ఆసక్తికర సమాచారం అందిస్తున్న పత్రిక

సోవియట్ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర మార్పులు, భారత సోవియట్ ఆర్థిక సంబంధాలు యీ రెండు అంశాలమీద నాకెంతో ఆసక్తి వుంది. ఈ అంశంపై నా అధ్యయనానికి బీహార్ విశ్వవిద్యాలయం నాకు ఇటీవల **పి.హెచ్.డి.** యిచ్చింది. **సోవియట్ సమీక్ష** క్రమంతప్పకుండా చదివే పాఠకుణ్ణి నేను. ఈ పత్రికలో వ్యాసాలన్నీ నేను చదువుతుంటాను. పత్రిక గెటప్‌లోను సమాచారాన్ని అందించే పద్ధ తిలోను ఎన్నో క్రొత్త మార్పులు తెచ్చిన భారత దేశం సోవియట్ రాయబార కార్యాలయ సమాచార శాఖ వారు ఎంతైనా అభినందనీయులు.

డి. రామశంకర్ సింగ్
ఎం.ఎ. పి.హెచ్.డి
రీడర్, ఆర్థిక శాస్త్ర విభాగం
బీహార్ యూనివర్సిటీ
పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం
చాప్రా - 841 301

విదేశాంగ విధాన సమస్యలు

ప్రపంచంలోని ఉద్రిక్తతా ఆలవాలాలు

దక్షిణాఫ్రికా:

సంఘర్షణలతో

వ్యచెస్లావ్ తెతెర్కిన్

---

80 ల మధ్యకాలంలో దక్షిణాఫ్రికాలో జాతివెలి వ్యతిరేక పోరాటం గుణాత్మకంగా ఒక కొత్తస్థాయికి చేరుకుంది. విముక్తిపోరాటంలో గుర్తింపు పొందిన అగ్రశ్రేణీదళం నాయకత్వాన ప్రజాకార్యాచరణ ఆర్గనైజేషన్ బాగా పెరిగాయి. దక్షిణాఫ్రికా కమ్యూనిస్టుపార్టీతో బాంధవ్యం నెరపుతూ కార్యకలాపాలు సాగిస్తున్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎ.ఎన్.సి) యీ అగ్రశ్రేణీదళం.

ఈ పరిస్థితులలో పాశ్చాత్య దేశాల సహాయ ప్రోత్సాహాలతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం దేశంలో తన రాజకీయ పట్టును నిలుపుకోడానికి ప్రయతిస్తున్నది. దేశంలో అత్యధిక ప్రజల ప్రతిఘటనను అణచివేసేందుకు అన్నిరకాల సాధనాలను వినియోగిస్తున్నది.

కొత్త ఎత్తుగడ

దక్షిణాఫ్రికా శ్వేతజాతీయులలో ఉగ్రవాద బృందాలు జాతివెలి వ్యవస్థ చెక్కు చెదరకుండా పరిరక్షితం కావాలని కాంక్షిస్తున్నాయి. అధ్యక్షుడు పీటర్ బోతా అధిపత్యానగల నేషనలిస్టు పార్టీలోని పాలక బృందం మాత్రం కొంత సంస్కరణను తెచ్చి తీరితే తప్ప విస్ఫోటనను నిరోధించలేమని గ్రహించింది. తీవ్రమైన జాతివివక్షా పద్ధతులను కొంత వదులుకోవడం తప్పదని భావిస్తున్నది. జాతి వెలి విధానం ఆర్థిక పురోగతికి అవరోధమని భావిస్తున్న బడా వ్యాపార వర్గాల ప్రతినిధులు యీ పాలక బృందం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు. యీ ప్రభుత్వానికి నూకలు నిండాయి యిది పోయితీరాల్సిందేనని శ్వేతజాతీయులలోని ప్రగతిశీలురు వుదారవాదులు నానాటికీ మరింత హెచ్చుమంది గ్రహిస్తున్నారు.

1984-85 లో ప్రభుత్వం వ్యూహాత్మకమైన దెబ్బతీసింది. అణచివేతలు, అంతకుముందు అవలంబిస్తున్న పద్ధతులు ప్రయోజనం లేకుండా పోయాయి. అందువల్ల అధికార్లు అత్యవసర పరిస్థితి ప్రకటించి అతి తీవ్ర చర్యలకు పాల్పడ్డారు. అణచివేత యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛనిచ్చారు.

అయితే యీ చర్యలు ప్రతికూల ప్రభావాన్ని కలిగించాయి. వేలాదిమంది ప్రజలు పాల్గొనే నిరసన ప్రదర్శనల రూపంలో అతికింది స్థాయిలో స్థానిక స్థాయిల్లో ప్రజా ప్రతిఘటనోద్యమం సంఘటితం కాజొచ్చింది. ఎ.ఎన్.సి చొరవతో ఏర్పరచిన వీధి కమిటీలు ప్రభుత్వాన్ని ప్రతిఘటించేందుకు ప్రజలను నానాటికీ మరింత హెచ్చుగా సమీకరించనారంభించాయి. 1987 లో గనుల్లో జరిగిన నల్ల కార్మికుల సమ్మెల్లో 3.50 లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు. సమీకృత కార్మికవర్గం నిర్వర్తిస్తున్న పాత్ర నానాటికీ పెరుగుతున్నదని యిది స్పష్టంగా రుజువుపర్చింది. అత్యవసర పరిస్థితిని సైతం ఎదిరించి పోరాడాలన్న కార్మికవర్గ దీక్షాభావాన్ని యిది రుజువుపర్చింది.

జాతివెలి పాలనకు ప్రమాదం పెరుగుతున్నదని గ్రహించిన పాలకులు ప్రజోద్యమాన్ని చీల్చడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. యువకులకు వృద్ధతరాలకు మధ్య స్పర్ధలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. 'నల్లవారి' శివారు ప్రాంతాలలో శాశ్వత నివాసులపై వలసవచ్చిన కార్మికులను రెచ్చగొడుతున్నారు. ఒక నరజాతి బృందానికి చెందినవారిపై మరో నరజాతి బృందం వారిని రెచ్చగొడుతున్నారు. ఆ విధంగా చెలరేగిన ఘర్షణలు చూపించి 'నల్లవారు తమ సమస్యలను తాము పరిష్కరించుకోజాలరు అని' చెప్పడానికి యివి రుజువులనీ అందువల్ల యిక రాజ్యాంగ సమస్యల విషయం చెప్పాల్సిన పనేలేదనీ చెబుతున్నారు. సంఘవిద్రోహ శక్తులనుంచి ఏర్పికూర్చిన గుండా గ్యాంగులు అల్లర్లు రేపడం, ప్రగతిశీల నాయకులను హత్య చేయడం సాగిస్తుండగా ప్రభుత్వవర్గాల ప్రచార బాకాలు యీ టెర్రరిస్టు ఘాతుకాలను జాతులమధ్య ఘర్షణలుగా చిత్రిస్తున్నాయి.

అయితే ఒక 'తృతీయశక్తి' ని (అంటే ఎ.న్.సి. ని తొలగించిరాగల శక్తిని) రూపుదిద్దాలనే దానిపైనే ప్రధాన శ్రద్ధనంతా కేంద్రీ కరిస్తున్నారు. అందుకు సంస్థలను పుట్టిస్తున్నారు. యునైటెడ్ క్రిస్టియన్ రికన్సీలియేషన్ పార్టీ, మితవాదపు నేషనలిస్టు ఇంకాటా మొదలైనవి అలాటి సంస్థలే అయితే యీ సంఘటనలలోనివారి మధ్య తగాదాలు, నిలకడలేని రాజకీయ వైఖరులు, ప్రభుత్వంతో బహిరంగ కుమ్మక్కులు - వీటన్నిటినిబట్టి యీ సంస్థలింకా పుట్టని సంస్థలే అని చెప్పాల్సి వుంది.

విప్లవకర మార్పులు రాకుండా నిరోధించేందుకు ఆఫ్రికన్లలోని పెటీబూర్జువా, మధ్యతరగతి బూర్జువా వర్గాలను రెచ్చగొట్టి వాటి స్వార్థ ప్రయోజనాలను ఉపయోగించుకోవాలన్న కుటిల యత్నాలను పాలకవర్గాలు మానుకోలేదు. అయితే అది అంత సులభమేమీ కాదు.

(1) ఎదుగుతున్న నల్ల బూర్జువాలకు జాతివెలి చట్టాలు అతి పెద్ద అవరోధం (2) జాతి అణచివేతను అనుభవిస్తున్న యీ తరగతివారు పాలకుల ఎరను మింగడానికి కనీసం ప్రస్తుతానికి సిద్ధంగా లేరని చెప్పవచ్చు (3) వారు రాజీ వైఖరులకు జారి పతనం కాకుండా నల్లజాతి ప్రజల జనాభిప్రాయం నిరోధిస్తున్నది. చివరి విషయం - రాత్రికిరాత్రే యీ పథకాన్ని అమలు జరపడం సాధ్యమయ్యేపనికాదు. అందుకు కొంత సమయం కావాలి. అయితే అంత వ్యవధి ప్రభుత్వంవద్ద లేదు.

అందువల్ల జాత్యహంకార ప్రభుత్వపు అమ్ములపొదిలోని ఎత్తుగడలు - మొరటు అణచివేత చర్యలు, ఆలశ్యంగా జరిపే పైపై మెరుగుపూత సంస్కరణలు, దళిత మెజారిటీ ప్రజలను, వారి ప్రజా సంస్థలను చీల్చే ప్రయత్నాలు, నల్లజనాభాలో కొంత స్థితిమంతులైన వారిని తమవేపు లాక్కొనే ప్రయత్నాలు - యివన్నీ గతించిన కాలపు పద్ధతులు. వాటివల్ల ఫలితం శూన్యమే.

భాగస్వాముల కపటనాటకాలు

ప్రెటోరియా ప్రభుత్వ పాశ్చాత్య బంధువుల సంగతి చూద్దాం. ఆ మండలంలో తమ 'కీలక ప్రయోజనాలను' జాతివెలి ప్రభుత్వం ఇంకేమాత్రం నమ్మకంగా పరిరక్షించే స్థితిలో లేదని పాశ్చాత్య ప్రభుత్వాల నాయకులు, గుత్తపెట్టుబడిదారీ వర్గాలు నానాటికీ మరింత స్పష్టంగా గ్రహిస్తున్నాయి. ఆ మండలంలోని ఘటనలు తమ కీలక ప్రయోజనాలపై తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఏర్పడిందనీ అందువల్ల సకాలంలో చర్యలు తీసుకోవడం తప్పనిసరి అవసరమని వారు భావిస్తున్నారు. అక్కడ మరిన్ని పెట్టుబడులు పెట్టాలన్న తహతహ వారిలో యిప్పుడు లేదు. అందువల్లనే ఆంక్షలు విధించడం లేదా కొత్త పెట్టుబడులపై నిషేధాలు వంటి చర్యలను స్వేచ్ఛా ప్రపంచయోధులు యిదివరకటిలాగా ఆవేశపూరితంగా ముక్తకంఠంతో ప్రతిఘటించడంలేదు. సామ్రాజ్య

వాదానికి కావలసింది జాతివెలి వ్యవస్థకాదు, దానికి కావలసిందంతా దక్షిణాఫ్రికా తన ప్రభావ మండలంలో వుండటమే.

బోతా ప్రభుత్వంతో 'నిర్మాణాత్మక సహకారం' నెరపాలన్న అమెరికా భావన వుద్దేశ్యం యిదే. అందువల్లనే అమెరికా కాంగ్రెస్ సభ్యులు దక్షిణాఫ్రికాకు పర్యటనలు జరిపి - జాతివెలి విధానం ప్రజాస్వామ్యానికి మానవ హక్కులకు అనుగుణమైందికాదు అని 'హటాత్తుగా' కనిపెట్టారు. అలాగే దశాబ్దాల తరబడి తాము దోచుకుంటున్న నల్ల కార్మికులపై మొసలికన్నీరు కారుస్తూ వారి స్థితి గతులను మెరుగు పర్చడంకోసం అంటూ బడా వ్యాపారులు యిప్పుడు దక్షిణాఫ్రికా పర్యటనలు సాగిస్తున్నారు. అయితే యీ 'నిర్మాణాత్మక సహకారం' అనబడే దానికి ఆధ్వర్యం వహించిన వారికి దీని ఫలితాలు మాత్రం ఎంత[illegible] ఆనందం కల్గించలేదు. పాశ్చాత్యదేశాల మద్దతు గల జాత్యహంకారపాలకులు న[illegible]క సాగిస్తున్నారు. అమెరికా కపటపు చర్యలపట్ల ప్రజలలో అవనమ్మకం నానాటికీ మరింత పెరుగుతున్నది.

జాతివెలి రాజ్యంలో పరిస్థితి మరింత అధ్వాన్నం అవడంతో యీ మండలంలో పెద్దన్న పాత్రను నిర్వహిస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కూడా ప్లేట్లు ఫిరాయించి రంగంలో దిగారు. ఎ.ఎన్.సి. నాయకులతో అత్యున్నతస్థాయిలో సహకారం నెరపేందుకు సిద్ధమని బ్రిటిన్ చెప్పడం ఆశ్చర్యకరమే.

ఎ.ఎన్.సి.ని వాస్తవంగా గుర్తించడం ద్వారా సంబంధాలు పెట్టుకుని, ఎ.ఎన్.సి. నాయకత్వాన దక్షిణాఫ్రికాలో అమలుకావాల్సివున్న సామాజికార్థిక సంస్కరణలను వీలైనంత నీరుగార్చాలనీ, తమ ప్రయోజనాలకు నష్టం కలక్కుండా చూసుకోవాలనీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వాంఛిస్తున్నారు. దక్షిణాఫ్రికా అభివృద్ధి ఏ రూపంలో జరగాలి అనే విషయమై పాశ్చాత్యదేశాలలో జరుగుతున్న వూహాగానాలకు సూచిస్తున్న 'నమూనా చిత్రాలకు' అంతూ పొంతూ లేదు. దక్షిణాఫ్రికా సామాజిక పరివర్తనలకు గాను "ఎంపికచేసుకొనేందుకు" నమూనాలను తామరతంపరగా వారు సృష్టిస్తున్నారు.

'మార్పులు రాకుండా వుండే మార్పులు' వారి మనోభీష్టం. వారు ఆశలు పెట్టుకున్నది భవిష్యత్తులో ప్రజాస్వామ్య దక్షిణాఫ్రికాలో పేలేందుకు వీలుగా తాము ముందుగా పాతిపెడుతున్న వ్యవధీ విస్ఫోటక మందుపాతర' పైనే. ఉదాహరణకు భవిష్యత్తులో మెజారిటీ ప్రభుత్వం వచ్చాక వారికి ప్రవీణుల కొరత ఏర్పడుతుందని ముందే వూహించి అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ యింకా యితర అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు సిబ్బంది శిక్షణా కార్యక్రమాలు ఆరంభించాయి. దక్షిణాఫ్రికాలోని నల్లవారికీ, 'రంగుజాతులకు', భారతీయులకు యీ శిక్షణనివ్వజూపుతున్నారు. వారికిచ్చే స్కాలర్‌షిప్‌ల సంఖ్యను డజన్లరెట్లు పెంచారు. స్థానికంగా కూడా అలాటి కార్యక్రమాలను పాశ్చాత్య సంస్థలు అమలుపరుస్తున్నాయి. యిలా "కేవల పరోపకార ధురీణతావాదం" యింత హటాత్తుగా పెచ్చరిల్లిపోయిందీ అంటే దక్షిణాఫ్రికా సమాజంలో మౌలికమైన మార్పులు రాకుండా నిరోధించేందుకు, పాశ్చాత్య గుత్తపెట్టుబడి సంస్థలకు అనుగుణంగా వుండే సమాజాన్ని సామాజిక వ్యవస్థలను స్థాపించేందుకు 'జాతీయ' మేనేజర్లు ఇంజనీర్లు అనే మధ్యంతర లంకెను సృష్టించాలన్న వారి ఆకాంక్ష అందులో బయటపడుతున్నది.

'నిరంకుశపాలన, జాతి అణచివేత, దోపిడి వీటికి వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా ప్రజలు జీవన్మరణ పోరాటం జరుపుతున్నారు' అన్నారు అక్టోబరు సోషలిస్టు విప్లవ 70 వ వార్షికోత్సవం సందర్భంగా మాస్కో సభలో ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి జోస్లోవో.

'సోవియట్ యూనియన్ కన్నా మహత్తర లెనిన్ పార్టీకన్నా తమకు సమ్మదగ్గ, పటిష్టమైన బంధువులెవరూ లేరని మా దేశంలోని శ్రామిక ప్రజలకు తెలుసు' అన్నారాయన.

దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యయోధులకు రానున్నది కఠినమైన పరీక్షా కాలం. వారి పోరాటాన్ని అణచివేసేందుకు దేశంలోపలా బయటాగల అభివృద్ధి నిరోధకులు ఎప్పటికప్పుడు కొత్త ప్రయత్నాలను చేస్తూనే వుంటారన్నది స్పష్టం. ఎ.ఎన్.సి. 75 సంవత్సరాలుగా ఎంతో అనుభవం సముపార్జించుకుంది. దక్షిణాఫ్రికా ప్రజలు జాతివెలి వ్యవస్థను కూల్చి వర్ణ వివక్షతలేని సమైక్య ప్రజాతంత్ర రాజ్యాన్ని నిర్మించుకో గలుగుతారనడానికి అదే హామీనిస్తున్నది.

(ఆసియా ఆఫ్రికా టుడే పత్రికనుంచి)

మానవ విలువలు

కృషితో నాస్తి దుర్భిక్షం

రష్యాపై నికొలాయ్ రోరిచ్ రచనలు

జవహర్‌లాల్ నెహ్రూ, నికొలాయ్ రోరిచ్ 1940 లనాటి ఫొటో

రష్యన్ కళాకారుడు నికొలాయ్ రోరిచ్ (1874-1947) జీవితమూ, కార్యకలాపాలూ ప్రపంచప్రసిద్ధి చెందినవి. ఆయన వేలాది వర్ణ చిత్రాలను వేయడమేగాక భారతదేశం, చైనా, మంగోలియా, సోవియట్ యూనియన్‌లోని ఆసియా ప్రాంతంలో విస్తృత యాత్రలు జరిపిన పర్యాటకుడు కూడా. ఈయన చిత్రాల్లో ప్రతి ఒక్కటీ గొప్పకళాఖండం అని జవహర్‌లాల్ నెహ్రూ ఒకసారి అభివర్ణించారు. ప్రాచ్య, మధ్యాసియా సంస్కృతి విషయంలో ఆయన ప్రామాణికుడు. రోరిచ్ ప్రముఖ మానవతా వాద తాత్వికుడు. సాంస్కృతిక సంపద సంరక్షణ విషయంపై కుదిరిన 1954 హేగ్ ఒప్పందానికి "రోరిచ్ ఒడంబడిక" పునాది అయింది. ఈయన దేశాల మధ్య మైత్రికై పాటుపడిన వ్యక్తి. భిన్న సంస్కృతుల పరస్పర సంబంధాలు, ముఖ్యంగా రష్యన్-భారత సంస్కృతుల సంబంధాల విషయంలో ఈయనకు ప్రత్యేక ఆసక్తి ఉంది.

"భారత దేశానికి రష్యాపై సహజసిద్ధమైన ప్రేమభావం ఉంది. భారతీయ హృదయం రష్యన్‌ల హృదయాలను బలమైన అయస్కాంతంలా ఆకర్షిస్తోంది. అల్తాయి, హిమాలయాలు రెండు అయస్కాంతాలు, రెండు సమతౌల్యాలు పునాదులు. భారత-రష్యన్ సంబంధాల జీవశక్తిని చూడటం గొప్ప ఆనంద దాయకమైన విషయం." అని ఆయన రాశారు.

సోవియట్ - భారత మైత్రికి రోరిచ్ కుటుంబంలోని సభ్యులంతా, ముఖ్యంగా ఆయన భార్య ఎలీనా, ఆయన కొడుకులు యూరి (ప్రముఖ ఇండాలజిస్టు) స్వ్యాతొస్లావ్ (ఈయన కూడా కళాకారుడు) గొప్పదోహదం చేశారు.

1926 ఆకురాలు కాలంలో రోరిచ్ కుటుంబం ఉలాన్ బాతోర్‌కు చేరుకుంది. అక్కడ వారు లూద్మిలా, ఇరైదా బొగ్దనొవ్‌లను కలిశారు. కొద్దికాలంలోనే ఈ సోదరీ మణులు వీరి యాత్రలో చేరారు. తర్వాత వారు రోరిచ్ కుటుంబ సభ్యులయ్యారు.

"ఈ యాత్రలోని మహిళలను నేనొక్కదానినే కాను. మాతో బాటు మరో యిద్దరు సైబీరియా కొసక్ యువతులు కూడా ఉన్నారు. దేవుడు ప్రసాదించిన వారు అన్న తమ ఇంటిపేరును (బొగ్దనొవ్) లూద్మిలా, రాయా (ఇరైదా ముద్దుపేరు) లు సార్థకం చేసుకున్నారు. వారు యెంతో అవసరమైన సహాయకులే గాక అంకిత భావంగల మా అనుచరులయ్యారు. మా శ్రామిక ఆశ్రమంలో (కాలనీ) మేము ఒక కుటుంబంగా నివసిస్తున్నాము." అని ఎలెనా రోరిచ్ 1933 జూన్ 19 న రాసిన లేఖలో వుంది.

1957 లో యూరిరోరిచ్, ఆ సోదరీ మణులూ సోవియట్ యూనియన్‌కు తిరిగివచ్చారు. మాస్కోలోని యూరి రోరిచ్ మ్యూజియంలో ఇరైదా బొగ్దనొవ్ - రోరిచ్ 1961 నుంచీ క్యూరేటర్‌గా ఉంటున్నారు. ఈ కింది సమాచారం ఆమె యిచ్చినదే.

రోరిచ్ కుటుంబ కార్యకలాపాలన్నీ యెంతో దేశ భక్తి ప్రపూరితమైనవి. రోరిచ్ అక్టోబర్ విప్లవానికి ఉత్సాహంతో స్వాగతం పలికారు. ఏ దేశంలో పర్యటిస్తున్నా ఆయన నిరంతరం నవ రష్యాను గురించి ఆలోచించేవారు. ఉరుమ్చి లోని సోవియట్ కాన్సలేట్‌లో లెనిన్ స్మారక చిహ్నాన్ని

రూపొందించారు. రోరిచ్ ఎక్కడ ఉన్నా ఆయన ఆలోచనలు చివరికి తన అల్తాయి, హిమాలయాల యాత్రపై ఆయన రాసిన అద్భుత గ్రంథంలోని అనేక పుటల్లో ఆ మహానాయకుని పట్ల ప్రశంసాభావం చోటు చేసుకుంది.

1926 లో రోరిచ్ తన మధ్యాసియా పర్యటన ప్రథమ దశ పూర్తయిన తర్వాత మాస్కోకు తిరిగి వచ్చి చిచెరిన్, లునాచరస్కీ, క్రుప్‌స్కాయా, స్తానిస్లావ్‌స్కీ, గ్రాబార్ తదితర అనేకమంది సోవియట్ సాంస్కృతిక దిగ్గంతులను కలుసుకున్నారు. 1928 లో ఈ యాత్ర ముగిసిన తర్వాత ఆయన భారతదేశం వెళ్ళారు..

"భారతదేశానికి రష్యాపై సహజసిద్ధమైన ప్రేమ భావం ఉంది. భారతీయ హృదయం రష్యన్‌ల హృదయాలను బలమైన అయస్కాంతంలా ఆకర్షిస్తోంది. అల్తాయి, హిమాలయాలు రెండు అయస్కాంతాలు, రెండు సమతౌల్యాలు, పునాదులు, భారత-రష్యన్ సంబంధాల జీవశక్తిని చూడటం గొప్ప ఆనంద దాయకమైన విషయం."

"నా ప్రియ దేశమాతా నీ సమస్త సాంస్కృతిక విలువలను, నీ వర్ణనాతీత సౌందర్యాన్ని సర్వత్రా గల నీ అక్షయ సంపదను పరిరక్షిస్తాము. పర్వదినాల్లోనే గాక మా దైనందిన పనిలో కూడా మేము మాతృ భూమి సుఖం గురించీ, దాని ప్రజల సౌభాగ్యాన్ని గురించీ సదా ఆలోచిస్తాము." అని ఆయన రెండవ ప్రపంచ యుద్ధానికి కొద్ది రోజులు ముందు రాశారు.

రోరిచ్‌ను గురించి గాథలూ, సంచలనాత్మక కథలూ, వున్నాయి. ఆయన జీవిత గాథలకు తరచు పొరపాటు వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆయన స్మృతులు, ప్రపంచమంతటా చెల్లాచెదురుగా వున్న ఆయన రచనలు ప్రకటితం కాకపోవడమే ఇందుకు కారణం.

రోరిచ్ వ్యాసాల నుంచి "ది కమ్యూన్" అన్న గ్రంథం నుండీ (యిందులో ఆయన కమ్యూనిస్టు తరహా జీవితం గురించి తన అభిప్రాయాలను రాశారు) ఉల్లేఖనలను దిగువనిస్తున్నాం.

గురువుకు ఉండవలసిన పూజ్య లక్షణాలేమిటి, అని ఎవరైనా అడగవచ్చు. కొత్త పుంతలు తొక్కడానికి భయపడని వాడే ఉత్తమ గురువు. ఈ విషయంలో ఉత్తర దేశ (సోవియట్ యూనియన్) ప్రజలకు ఒక చక్కని దృష్టాంతం ఉంది. వారి నాయకుడైన లెనిన్‌కు కొత్త పుంతలు తొక్కడం ఎంత ముఖ్యమో తెలుసు. ఆయన ప్రతి మాట, ఆయన ప్రతిచేత అవిస్మరణీయమైన పథనిర్దేశనా ముద్ర గలవి. కొత్తపుంతలు తొక్కాలన్న ఆయన ప్రగాఢ కాంక్ష ఆయన మౌలిక లక్షణంగా పరిగణింపబడక తప్పదు.

ఒక విషయం ఆలోచించండి: ఒక నూతన సమాజానికి పాదార్థిక ప్రాతిపదిక బొత్తిగా లేని పరిస్థితిలో ఆయన దాని ఆవిర్భావం అనివార్యమని దూరదృష్టితో ఊహించారు. కనిపించని కొన్ని పడవలు సముద్రంలో ఒంటిగా ఉన్న నౌకకు సరఫరాలు తీసుకొచ్చాయి. లెనిన్ నిజాయితీ, సాహసం ఇటువామపక్షాల, అటు మితవాదుల గౌరవాన్ని చూరగొన్నాయి. జబ్బుతో ఉన్నప్పుడు కూడా ఆయన బుద్ధి నైశిత్యం తరగలేదు... ఆయన తన ఆఖరి ఊపిరిని సైతం ప్రజలకే సమర్పించారు.

లెనిన్ జీవితం ప్రతి ఒక్కర్తూ చదవాలి. ఆయన ఎన్నడూ, ఏ ఫిర్యాదూ చేయలేదు. తనకు బాధకలిగినట్లు ఎన్నడూ భావించలేదు. తాను నమ్మినదాన్ని ఎన్నడూ శంకించకుండా దానికి తాను నిబద్ధుడైనట్లు చాటి చెప్పారు...

లెనిన్ గుండెకు ప్రజల సాహసకార్యాలే ఊపిరి పోశాయి. ఆయన ఎన్నడూ కలవరం చెందలేదు. "భయం" అన్న మాట ఆయన పదజాలంలోనే లేదు. ఆయన ఆదర్శం అనేకానేకులను ఉత్తేజితు

లను చేసింది. పాతవ్యవస్థను ధ్వంసం చేస్తూనే ఆయన, జాతి చైతన్యాన్ని తీర్చి దిద్దారు.

కమ్యూనిజం సులభ సాధ్యమైనదని నేనెన్నడూ చెప్పలేదు. మన అసలు శత్రువు విధ్వంసన కాదు. అసహ్యకరమైన సాంప్రదాయకతే శత్రువు. ధ్వంసం చేస్తున్న వారికి తాము నాశనం చేస్తున్నది ఎంత దుర్బలమైనదో తెలుసు. కంటికి కన్ను, పంటికి పన్ను అనే సూత్రాన్ని వారు సులభంగానే అంగీకరిస్తారు. కాని, కడుపు నిండిన, కళకళలాడే శీలం సంపదను కూడబెట్టాలని ఆరాటపడు తుంది. ఆ సంపదను రక్షించుకోవటడానికి తన వాక్పటిమనంతటినీ ఎల్లప్పుడూ వినియోగిస్తుంది.

వ్యక్తిగత బాధ్యతా భావం సరియైనది. వ్యక్తిగత ఆదర్శంతో నచ్చజెప్పే పద్ధతి, అద్భుతాల కన్నా గ్రంధాలనుంచీ ఉల్లేఖ నల కన్నా లేదా ప్రదర్శ నలకన్నా బలమైనది. వాస్తవానికి అసంగతంగా అంగీకరించే నీచ ప్రవృత్తికన్నా సాహసోపేతమైన ఒక ఉద్యమంలో దొరలే తప్పును సరిదిద్దడం సులభం.

సాంకేతిక శాస్త్రం తోడ్పాటుతో అధ్యయన కాంక్షకు కమ్యూనిజం మంచి ఊపు నిస్తుంది. కమ్యూన్, పరిమాణానికి అతి సున్నితంగా ప్రతి స్పందించాలి. చైతన్యవంతుల కమ్యూన్‌లో యేఒక్క రూ ఈ ప్రపంచాన్ని గురించి సమస్తం తమకు తెలుసునని చెప్పరు. అసలు యెవరైనా అల సూచించినా సరే కమ్యూన్‌లో ఉండే అర్హత కోల్పోతారు.

తన చైతన్యాన్ని అరికట్టేది కమ్యూనిజం కానే కాదు. బాల్యారిష్టానికి గురైన పాదార్థిక వాదం ప్రజలకు విషం వంటిది. చైతన్య వంతమైన జ్ఞానంతో కూడుకున్న పాదార్థిక వాదం విజయసా ధనకు నిచ్చెన వంటిది.

మిరు అభ్యంతరాలు లేని, మూఢనమ్మకాలులే ని, భయంలేని నిజమైన కమ్యూనిజానికి వెడతా రు. యెలాంటి అద్భుతాలు! లేని వాస్తవాన్ని తలవంచవలసిన అవసరంలేకుండా కనుగొంటా రు... కాబట్టిమీరు భీతి యెరుగని జ్ఞానాన్ని ప్రేమించాలి

త్యాగం చేయడానికి సిద్ధపడేవాడే వీరుడు. అయితే, యీ నిర్వచనం సంపూర్ణమైనదికాదు. తనఆశయానికి అంకితమైన వాడే, దానికోసం చైతన్యంతో విప్లవాత్మక పద్ధతులను ఉపయోగించి ప్రయోజనాత్మక కృషి సల్పేవాడే, ఉమ్మడి ఆశయం కోసం కృషి చేస్తూ విశ్వ పరిణామగతి క్రమాన్ని త్వరిత పరిచేవాడే వీరుడు.

రానున్న వందలాది సంవత్సరాల్లో మానవాళి పరిణామక్రమాన్ని ముందుగా ఊహించిచెప్పిన సామాజిక ప్రవక్తలను గుర్తుచేసుకోండి. సందర్భ వశాత్తు ఒక మాట. ఖండనకు గురైన "ప్ర వక్త" అన్న పదానికి అర్థం, భవిష్యత్తును గురించి జోస్యం చెప్పేవాడు అని. లెనిన్, మార్క్సు లు భావి ఘటనల క్రమాన్ని ముందే ఊహించి చెప్పారు. వీరి జోస్యం వైద్య, ఖగోళ శాస్త్రాలు యెంత నిజమైనవో అంతనిజమైనవని తర్వాత తేలింది... లెనిన్, మార్క్సులు విజ్ఞానం ప్రాధా న్యతను అర్థంచేసుకోగలిగిన తెలివితేటలు గలవా రు. ప్రతి నూతన అవకాశాన్ని కూలంకషంగా పరిశీలించడానికి కమ్యూనిజం సంసిద్ధంగా ఉండాలి...

భావిని దర్శించగలగటం మన దర్శనను ఇతరులతో అంగీకరింప చేయగలగడం అంటే అర్థం, చైతన్యంతో పాటు వృద్ధిపొందే ఆ భవిష్య త్తులో ఒక స్థానాన్ని ఆక్రమించడమన్న మాట. భవిష్యత్తును ఎగిరే తివాచీతో పోలుస్తారు. మీపిల్ల లకు ఉన్నత శిఖరాలకు ఎగరడం నేర్పించండి. బైబిల్ లోనినోవా పడవవంటి అభూత కల్పనను గాక వారికి ఒక విమానాన్ని యివ్వండి...

శాత్రవ సిద్ధాంతం బేషరతుగా లొంగుబాటు ను కోరుతుంది. కాని కమ్యూన్ కెంత విశాల అవకాశాలు ఉన్నాయంటే జ్ఞానమనే నిచ్చెనలోని కొత్తమెట్టు ఒక్కటే అధినేత కాగలదు. నాయకుణ్ణి

ఎవరూ నియమించరు. గురువు సహజ నాయకుడు. లెనిన్ అలాంటి గురువుగా గుర్తింపు పొందడం సంతోషకరం. కష్టపడిపనిచేసే వాడు బహుధాలబ్ది పొందుతాడు. ఈ శ్రమ సూత్రం చైతన్య విస్తృతికి అవసరం. పెంపొందుతున్న చైతన్యం ఇచ్చి నంత సంతోషాన్ని మించినది లేదు.

ఏదో ఒక విధంగా మనని భవిష్యత్తుకు మరింత సమీపంగా తేచ్చే ఏ ఆలోచన నైనా మనం హర్షించి తీరాలి... అదేవిధంగా భవిష్యత్తు కోసం మనం, మన పిల్లలలో పూర్వం విజయాలపట్ల గౌరవభావాన్ని పాదుకొల్పాలి. తన దేశాన్ని మెరుగు పర్చాలని కోరేవాడే, మెరుగుదల లేకపోతే తిరోగమించడం తప్ప మరొకటి జరగదనీ, ఉన్నచోట ఉండిపోవడం అసంభవమనీ గ్రహించిన వాడే దేశానికి నిజమైన పుత్రుడు...

ప్రజాభి ప్రాయాన్ని పాఠశాలలో తీర్చి దిద్దుతారు కాబట్టి, మానవాళి తక్షణావసరమేది అన్న విషయాన్ని ప్రపంచంలోని ఉపాధ్యాయులంతా ఆలోచిస్తే తేలేది యిది: మనం ప్రజాభిప్రాయ పవిత్ర సౌధాన్ని సరస్వతీ మందిరాన్ని నిర్మిస్తాము. అది నిర్దుష్టతను కోరే, దానికోసం కృషిచేసే వారికి ఆశాజ్యోతి వంటిది.

వీరులుండే చోటు వుండటానికి ప్రయత్నిద్దాం. పిల్లలు తాము వీరుల మని చెప్పుకోవాలి. ప్రముఖ వ్యక్తుల గుణగణాలను అనుకరించాలి. కథల్లో మహాకాయులు సముద్రాలను దాటారు. కొండలను పిండి కొట్టారు. మనం ఆ మహాకాయుల్లా ఉందాం... లెనిన్ శిష్యులుగా మనకు అతి నిశిత మైన దూరదృష్టి ఉండాలి.

మాతృభూమి దీపిక వెలుగు దైనందిన జీవిత ధూళి నుండీ దూసుకుని వచ్చి ప్రకాశిస్తోంది. మాతృభూమి అన్న సుందర పవిత్ర పదానికి గల అర్థాన్ని గ్రహించిన వారు తాము సంస్కృతీ రంగంలోని చైతన్య యుతులైన కార్యకర్తలమని అనుకోవచ్చు. దుస్సాధ్యమని పించే పనిలో, దుర్గమమని తోచే కష్టాల్లో యువజనులు ముందు పీటీన నిలుస్తారు. యువత హృదయాలను వీరోచిత కృత్యాలకు పురికొల్పేది మానవాళిపై ప్రేమే, మాతృభూమిపై ప్రేమే. ప్రగతి సౌభాగ్యం, మొక్కపోని సృజన కాంక్ష — యివన్నీ వీరత్వంలో అంతర్లీనంగా ఉన్నాయి.

రష్యన్ ప్రజల శత్రువులు ఎలా పరాజితుల య్యారో చరిత్రలో అనేక ఉజ్వల ఉదాహరణలున్నాయి. ఆ పరాజయాలు బహువిధమైనవి. కొన్ని వెంటనే జరిగాయి. మరికొన్ని రష్యాపై కాలెత్తిన దేశాలు కుప్పకూలిన ఫలితంగా క్రమక్రమంగా సంభవించాయి. ఈ విషయంపై విజ్ఞాన దాయకమైన పుస్తకమే రాయవచ్చు.

ప్రతి జాతీయ విపత్తు రష్యన్ ప్రజలకు అక్షయమైన ఒక కొత్త బలమిచ్చింది. ప్రతి తుఫాను తర్వాత సూర్యుడు మరింత ఉజ్వలంగా ప్రకాశించాడు. ప్రజలు అపరిమిత బాధలకు గురి అయ్యారు. కాని, బాధలు గతించిపోతాయి. ఆనందం అనశ్వరమైనది. మాతృభూమిని ప్రేమించడంలో గల పవిత్రానందం రష్యన్ ప్రజలు ఎరుగుదురు. వారికి కష్టపడి పనిచేయడం దానివల్ల కలిగే లాభాలు కూడా తెలుసు. వారు తెలివైనవారు కుశాగ్రబుద్ధులు.

(సోవెత్స్కయా రొస్సియా
లోని. వ్యాసానికి
సంక్షిప్తాను వాదం)

ఆఫ్ఘనిస్తాన్‌పై జెనీవా ఒప్పందం : శాంతియుత అభివృద్ధికి ఒక ప్రాతిపదిక

శ్రీ డి. ఆర్. గోయెల్

ఆఫ్ఘనిస్తాన్‌కు సంబంధించిన సమస్యలపై జెనీవా ఒప్పందం మీద సంతకాలు జరిగాయి. డిగో కార్డొవెజ్ ఆరు సంవత్సరాలు సాగించిన ముమ్మర దౌత్య కృషి ఫలించింది. ఆ ఒప్పందం 32 పేజీల పత్రం. యుద్ధంవల్ల అల్లకల్లోలమయిన ఆఫ్ఘనిస్తాన్ దేశంలో శాంతియుత అభివృద్ధికీ, ఆ మండలంలోని దేశాల మధ్యనుంచి యిరుగు పొరుగు సంబంధాల అభివృద్ధికీ యిది ఒక ప్రాతిపదికను సమకూర్చుతుంది. ఈక్వెడార్ దౌత్యాధికారి అయిన కార్డొవెజ్ కృషికి సర్వేసర్వత్రా హర్షామోదాలు వ్యక్తమైనాయి. ఆయనకు నోబెల్ బహుమతి కూడా యివ్వవచ్చునని కొందరు భావిస్తున్నారు.

ఈఒప్పందం కుదిరినందుకు ఘనతను నాలుగు పక్షాలకూ సమానంగానే యిస్తున్నారు. అయితే ముఖ్యంగా కాబూల్, మాస్కో ప్రభుత్వాలవల్లే నజీబుల్లా గోర్బచేవ్‌ల సంయుక్త కృషివల్లే యీ పరిష్కారం సాధ్యమైందనేది వాస్తవం. ఆఫ్ఘనిస్తాన్‌లో భిన్న సామాజిక తరగతుల మధ్య సామరస్యం తేవాలన్న విధానంతో దేశంలో పరివర్తనా క్రమానికి సమ్మతను సంతరింప చేశారు నజీబుల్లా; తన సాహసోపేతమైన చొరవల ద్వారా యీ సమస్యపై పాశ్చాత్య ప్రపంచంలో పునరాలోచన కలిగేట్టు వత్తిడి తెచ్చారు గోర్బచేవ్.

ఇస్లామాబాద్, వాషింగ్టన్‌లు ఎప్పటికప్పుడు కొత్త డిమాండ్లు, షరతులు అనే అవరోధాలను పెడుతూ రాగా వాటిని దాటుతూ మాస్కో కాబూల్‌లు హర్డిల్స్ పరుగు చేయాల్సి వచ్చింది. సంకల్పిత ఒప్పందం అసలు ధ్యేయానికి ముప్పు కలగని మేరకు ఎలాటి డిమాండ్లనైనా కాబూల్, మాస్కోలు తటపటాయించకుండా అంగీకరించాయి. యీవూబి నుంచి ఎలాగైనాబయట పడాలని వారు అన్నిటికీ అంగీకరిస్తున్నారా అన్న అభిప్రాయం కూడా ఒక్కోసారి కలిగేది. అయితే వివేచన. శాంతియుత కట్టుబాటు — యివి విజయం సాధించాయి.

ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ దళాలు స్వదేశం మరలిపోవడం యింకేమాత్రం ఆలస్యం కాకూడదు అని కాబూల్ మాస్కోలు ఒక నిర్ణయానికి వచ్చాయి. దేశ శాంతియుత పునర్నిర్మాణంలో దేశ భక్తియుత బృందాలన్నిటిని సమీకరించగల వివేచన నేర్పు హానికర శక్తుల్ని తిప్పికొట్టగల సామర్థ్యం పి డి పి ఎ నాయకత్వం పెంపొందించుకున్నదన్న విశ్వాసమే యిందుకు కారణం. అంతే తప్ప ముజాహిదీన్‌లు మిడిసిపాటుతో అంటున్నట్టు యిది ఓడిపోవడం ఎంతమాత్రం కాదు.

సి పి ఎస్ యు 27 వ మహాసభలో అనంతరం వ్లాదివోస్తోక్‌లో గోర్బచేవ్ చెప్పిన విషయాలు గుర్తు చేసుకోవడం అవసరం. "రక్తం స్రవిస్తున్న గాయం" గా గోర్బచేవ్ యీ సమస్యను పోల్చారు. రాజకీయ పరిష్కార కృషిపట్ల సోవియట్ నిజాయితీకి సంకేతంగా ఆరు రెజిమెంట్ల సైన్యాన్ని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. దానితో అప్పటి వరకూ సోవియట్ విస్తరణ వాదం అంటూ కేకలు పెట్టిన వారంతా ప్లేటు ఫిరాయించి మాస్కో అలసిపోయిందనీ, ఆఫ్ఘనిస్తాన్ సోవియట్ పాలిట వియత్నాం అయిందనీ అనడం మొదలు పెట్టా

రు. పారస్పర్యత, భద్రత ప్రాతిపదికగా పొరుగు దేశాలతో మంచి సంబంధాలు ప్రపంచ శాంతి సాధించాలన్న సోవియట్ విధానాన్ని ప్రస్తావిస్తూ గొర్బచేవ్ ఆ మాటలన్నారు. ఇలాటి కృషికి విప్లవ ప్రతీఘాతుక శక్తులూ, సామ్రాజ్యవాదమూ అవరోధాలుగా వున్నాయని ఆయన పేర్కొన్నారు. "స్వాతంత్ర్యం ఒక స్పష్టమైన అంతర్జాతీయ విలువగా, సామ్రాజ్యవాద దోపిడీ ప్రయోజనాలకు ముప్పుగా పరిణమించినపుడు సామ్రాజ్యవాదం అలాటి దేశాలకు వ్యతిరేకంగా ఆర్థిక బ్లాక్ మెయిల్లకు, కుట్రలకు పాల్పడుతుంది". అలా సామ్రాజ్యవాదుల దాడులకు గురైన బాధిత దేశాలలో ఆఫ్ఘనిస్తాన్ ఒకటి. ఇలా చెప్పడం పరాజయ భావనో, నిస్పృహో ఎంత మాత్రం కాదు. వాస్తవాన్ని ఎలాటి భ్రమలు లేకుండా పేర్కొనడమే.

ఆఫ్ఘన్ మిత్రుల్ని సోవియట్ ఎంత మాత్రం విడిచి పుచ్చడం లేదు. ఆఫ్ఘన్ సార్వభౌమాధిపత్యాన్ని పరిరక్షించేందుకు తోడ్పడతామని దీక్షాయుతంగా ప్రకటించింది. ఆఫ్ఘన్ నాయకత్వంపట్టుదలతో అమలు జరుపుతున్న "జాతీయ సామరస్య విధానం, రాజకీయ పరిష్కారంపట్ల దాని నిర్మాణాత్మక వైఖరి యిది ఆఫ్ఘన్ ప్రజల ప్రయోజనాలతో బాటు ఇరుగు పొరుగు దేశాల ప్రజల, ఆ మండలంలోని యావన్మంది ప్రజల ప్రయోజనాలకు అనుగుణమైన ఏకైక సక్రమ పంథా" అని జెనీవా ఒప్పందానికి ముందు గొర్బచేవ్, నజీబుల్లాలు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సోవియట్ ఉద్దేశాల గురించి పది సంవత్సరాలపాటు ఎదిరి పక్షం సాగించిన దుష్ప్రచారంవల్ల ప్రపంచంలో ఏర్పడిన పొరపాటు అభిప్రాయాల్ని తొలగించడం అవసరం. సైన్యాల ఉపసంహరణ ద్వారానే అదిసాధ్యం.1986 లో ఆరు రెజిమెంట్ల సైన్యం ఉపసంహరణ కొంతమేరకైనా ప్రపంచమంతా పునరాలోచించేటట్లు చేసింది. సంపూర్ణ ఉపసంహరణ వల్ల తప్ప కుదరని ప్రభావం వుంటుందని, ముజాహిదీన్‌లకు తోడ్పాటును అవతలి పక్షం నిలుపుచేసేట్టు అది వత్తిడి తెస్తుందని ఈ అనుభవంవల్ల తేలింది.

జాతీయ సామరస్య క్రమం ప్రజల నుంచి దుష్ట శక్తులను వేరు చేయడానికి తోడ్పడుతుందన్న ఆశాభావంతోను, ఇస్లామిస్టులని చెప్పుకుంటున్న వారిని ఎదుర్కొని వారి ఆటలు కట్టించడాన్ని సోవియట్ సైన్యాల సహాయం అవసరం లేకుండానే తామే చేయగలమన్న విశ్వాసంతోను పి.డి.పి.ఎ. నాయకత్వం యిందుకు అంగీకరించింది. మొత్తం 29 రాష్ట్రాలకు గాను 13 రాష్ట్రాల నుంచి సోవియట్ సైన్యాలను తరలించినపుడు ఈ విశ్వాసం మరింత గట్టిపడింది.

ఇలాంటి పరిస్థితులలో వీరు ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే అటు అమెరికా, యిటు పాకిస్తాన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ పరిమాణాలలో ఎలాటి పాత్ర లేకుండా పోతుంది. కాని గొర్బచేవ్ అంతర్జాతీయ సంబంధాలలో ప్రవేశపెట్ట దల్చిన నూతన ఆలోచనా ధోరణికి యిది అనుగుణం కాదు. రాజ్యాల మధ్య రాజకీయ ఆర్థిక వైరుధ్యాలను సైద్ధాంతిక వివాదాలను పరిష్కరించుకోడానికి యుద్ధం ఒక సాధనం కారాదు, అలాగే దౌత్యపర విజయాలకు ఘనతను ఏ ఒక్కరో గుత్త పుచ్చుకోకూడదు. అంతేకాదు ఆఫ్ఘన్ సమస్య రాజకీయ పరిష్కారానికి ద్వైపాక్షిక, బహుళపక్ష కృషి అవసరమయిన యితర అంతర్జాతీయ సమస్యల నుంచి విడదీసి చూడకూడదు.

జెనీవా ఒప్పందం పత్రాలు యిలా పేర్కొంటున్నాయి:"యీ పక్షాల అంతరంగిక వ్యవహారాలలో ఏ విధమయిన జోక్యం వుండరాదు; అందుకు అంతర్జాతీయ హామీలు అమలులో వుంటాయి; స్వచ్ఛందంగా శరణార్థుల స్వదేశీ పునరాగమనం నిర్దిష్ట కాల వ్యవధిలో ఆరంభమై పూర్తి కావాలి. అలాగే విదేశీ సైన్యాల దశల వారీ ఉపసంహరణ నిర్దిష్ట కాలవ్యవధిలో ఆరంభమై పూర్తి గావాలి" పత్రాలన్నిటిలో అతి ముఖ్యాంశమేమంటే "ఒప్పందపు ప్రధాన పక్షాలుగా", "ఆఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్" నూ "పాకిస్తాన్ ఇస్లామిక్ రిపబ్లిక్" నూ నిర్దిష్టంగా పేర్కొనడం జరిగింది. నజీబుల్లా అధ్యక్షులుగా వున్న ఆఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్ తప్ప వేరే ఆఫ్ఘనిస్తాన్ ఏదీ లేదు. అందువల్ల నజీబుల్లా ప్రభుత్వాన్ని చట్ట బద్ధమైందిగా గుర్తించబోమని పాకిస్తాన్ బుకాయించడం వీలుపడదు. పత్రాల మీద నజీబుల్లా ప్రభుత్వం తరపున దాని విదేశాంగ మంత్రి అబ్దుల్లా వకీల్ సంతకాలు చేశారు.

నజీబుల్లా తనను వ్యతిరేకించే వ్యక్తులతో, బృందాలతో అధికారం పంచుకుని తీరాలని యీ ఒప్పందాలలో ఎక్కడా పేర్కొని లేదు. అందుకు స్వచ్ఛందంగా నజీబుల్లా అలాటి కృషి చేయాలనే విషయం సైతం సూచనప్రాయంగా కూడా ఎక్కడా ఒప్పందంలో పేర్కొనలేదు. "ఆఫ్ఘన్ శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళేందుకు గాను తగు పరిస్థి

తులకు'' హామీ కల్పించడానికి సంబంధించిన భాగంలో కూడా అలాటి షరతులేమీ లేవు.

ఒప్పందంలోని అంశాల అమలులో సమస్యలు తలెత్తితే ఏం చెయ్యాలి? ''అఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్ ప్రతినిధులూ, పాకిస్తాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రతినిధులూ సమావేశం కావాలి'' ఈ 'ఉభయ పక్షాలూ ఐరాస ప్రధాన కార్యదర్శి ప్రతినిధుల సహాయం పొందవచ్చు; అని ఒప్పందం పేర్కొంటోంది. అంటే ఒప్పందం అమలు విషయంలో పాకిస్తాన్ లోని జియా వుల్ హక్ ప్రభుత్వం ఎంత కీలకమైందో ఆఫ్ఘనిస్తాన్‌లోని నజీబుల్లా ప్రభుత్వం కూడా అంత కీలకమైంది. సంప్రదింపులు జరిగిన క్రమాన్ని వివరిస్తూ ఒప్పందంలోని ఒక భాగం యీ విషయాన్ని మరింత స్పష్టంగా యిలా పేర్కొంది: '1988 ఏప్రిల్ 14 న సంప్రదింపుల రూపం మారింది. పరిష్కారానికి సంబంధించిన అంశాలపై అప్పుడు తుది నిర్ణయం జరిగింది. ఆ దశలో ఆ మేరకు పక్షాల మధ్య ప్రత్యక్ష సంభాషణలు జరిగాయి''.

సంతకం చేసిన పాకిస్తాన్ దాని పూచీదారు అమెరికా ''బేజోక్యం సూత్రానికి నిక్కచ్చిగా కట్టుబడి'' ఆఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్ సమగ్ర సార్వభౌమాధిపత్యానికి ఎలాటి భంగం కలగనివ్వకుండా హామీ కల్పించాలి'' అని ఒప్పందం నిర్దిష్టంగా పేర్కొంది.

కాబూల్ ప్రభుత్వ వ్యతిరేకులకు పాకిస్తాన్, అమెరికాలు అన్ని రకాల సహాయాలు నిలుపుచేయాలి. జాతీయ సామరస్య సాధనకు వారిని ఒప్పించాలి. వీటిని ఒప్పందం నిర్దేశిస్తున్నది. జనరల్ జియా వుల్ హక్ చేస్తున్న ప్రకటనలు, అమెరికా సెనేట్‌లో కొందరు ముఖ్యుల యుద్ధోన్మాద వైఖరులు యీ విషయంలో అనుమానాలు కలిగిస్తున్నాయి.

అందుచేత అమెరికా, పాకిస్తాన్‌లు బలప్రయోగ పద్ధతులను మానుకొనేట్లు చూసే బాధ్యత కూడా ప్రపంచానికి వుంది. మూడు రోజుల పర్యటనకు నజీబుల్లాను ఆహ్వానించడం ద్వారా భారతదేశం తీసుకున్న చొరవ యీ సందర్భంగా ప్రశంసార్హం. తుపాకుల మోతలు నిల్చిపోవాలి అంటే విజ్ఞతావాణి గట్టిగా వినిపించాలి.

(ఈ వ్యాస రచయిత ఢిల్లీ నుంచి ప్రచురితమవుతున్న సెక్యులర్ డెమొక్రసీ ప్రధాన సంపాదకులు)

- సం॥

(28వ పేజీ తరువాయి)

సమస్యలను చర్చిస్తుంది. ముఖ్యంగా, మన సమాజ రాజకీయ పునాదిగా వున్న సోవియట్ల భవిష్యత్తును గురించి కూడా చర్చిస్తుంది. ప్రజల సర్వాధికారానికి ప్రాతినిధ్యసంస్థలు, ప్రభుత్వ పరమోన్నత సంస్థలు అయిన యీ సోవియట్లు తమ అసలు పాత్రను చాల మేరకు కోల్పోయాయి. వాటి అధికారాన్ని సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు అనేక ప్రతిపాదనలు వచ్చాయి. సోవియట్ల డిప్యూటీలను వృత్తిరీత్యా పార్లమెంటేరియన్లుగా చేయాలని అంటే సంవత్సరంలో కొన్ని నెలలపాటు వారు తమ అసలు వుద్యోగాలకు హాజరు కానవసరం లేకుండా చేయాలని కొందరు ప్రతిపాదిస్తున్నారు. సోవియట్ల పని సామర్థ్యాన్ని పెంచాలనీ' వీటినీ లాంఛన ప్రాయమైనవిగా చేయకూడదనీ యీ ప్రతిపాదనలన్నిటి సారాంశం'' అని సెర్గీకొలెస్నికవ్ అన్నారు.

ప్రజాసంస్థలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. వాటిలో అత్యధికం నిజంగా బురాక్రటిక్ సంస్థలయ్యాయి. యిటీవల దేశంలో అనేక కొత్త, స్వతంత్ర సంస్థలు ఆవిర్భవించాయి. అవి జనాభాలోని అత్యంత విభిన్న బృందాల ప్రయోజనాలను ప్రతిబింబిస్తున్నాయి. యీ. సంక్లిష్టక్రమం వికృత రూపాలకు, తీవ్ర మనోభావాల వ్యక్తీకరణకు దారితీయవచ్చు. యేమైనప్పటికీ యిది యెంతో ముఖ్యమైన క్రమం. యెందుకంటే యిది ప్రజల సామాజిక కార్యకలాపాలను పెంపొందిస్తుంది. వాదనాకళను మనం నేర్చుకోవాలి. మనం ప్రజాస్వామ్య సాంప్రదాయాలను పెంపొందించాల్సిన, అనుభవాన్ని గడించాల్సిన అవసరముంది అని ఆయన అన్నారు.

''ఈ సమావేశానికి ప్రతినిధుల ఎన్నిక యిప్పుడు జరుగుతోంది. పార్టీ మహాసభకు వున్నట్లుగానే యీ సమావేశానికి ప్రతినిధుల కోటావుంటుంది. అంటే ప్రతి 3,780 మంది పార్టీ సభ్యులకు ఒక ప్రతినిధి'' అని అన్నారు సెర్గీ కొలెస్నికవ్.

(27 వ పేజీ తరువాయి)
లేకుండా పెరుగుతూనే వచ్చింది. శిక్షల విధింపు వ్యవస్థ వచ్చింది. ఈ "శత్రువులను" పెంచింది. వారి "వునికి" దృష్ట్యా ఆ పద్ధతులు మరింత విస్తరించడం సమర్ధనీయమనే భావన కలిగించింది.

30 ల నాటి చట్ట విరుద్ధతకు తోడు పాశవిక మైన, అమానుషమైన నేరచట్టం వచ్చింది.

1932 లో చేసిన యీ చట్టం ప్రకారం రాజ్య సహకార లేదా సమిష్టి క్షేత్ర ఆస్తిని దుర్వినియోగం చేయడం మరణ శిక్షార్హ నేరంగా పరిగణించారు. 'అసాధారణ పరిస్థితులలో మాత్రం మరణ శిక్షను 10 సంవత్సరాల జైలు శిక్షగా తగ్గించవచ్చు. 1935 నాటికి ఈ చట్టం 12 సంవత్సరాల పైబడిన వారెవరికైనా వర్తించేలా చేశారు. 1937 నాటికి నిధుల దుర్వినియోగానికి విధించే జైలు శిక్షను 25 సంవత్సరాలకు పెంచారు.

గతం నుంచి రాజకీయ నైతిక, న్యాయ చట్ట గుణపాఠాలను ఈ రోజున సోవియట్ ప్రజలు నేర్చుకుంటున్నారు.

ప్రజాస్వామ్యీకరణకు పార్టీ విధానానికి, హక్కులకు స్వేచ్ఛలకు భంగం కలిగినపుడు, ఎవరైనా నిరంకుశ చట్ట విరుద్ధ పద్ధతులకు పాల్పడినపుడు న్యాయస్థానంలో సవాలు చేసే అధికారం ప్రతి పౌరునికీ వుండాలన్న పార్టీ విధానం ఒక ప్రధాన రాజకీయ గుణపాఠం తీసుకోవడంగా నేను భావిసు న్నాను.

ఈ రంగంలో యింకా ఎంతో చేయాల్సి వుంది. అయితే ఆ క్రమం ఆరంభమైందనడానికి ఎన్నో రుజువులున్నాయి. 30, 40 లలో 50 ల ఆరంభంలో విధించిన శిక్షల గురించిన అధ్యయ నాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో కమిషన్ సాగిస్తున్నది; 1938 విచార ణలో విధించిన శిక్షలను రద్దు చేస్తూ వారి హెూదాలను పునరుద్ధరిస్తూ సోవియట్ సుప్రీం కోర్టు ప్లీనరీ సమావేశం తీర్మానించింది. కొత్త ఆలోచనా ధోరణి స్ఫూర్తిలో రూపొందించిన పరస్పర భాంధవ్య, పరస్పరాధార పలు విధాల అఖండ ప్రపంచం అనే భావన కూడా ముఖ్యమైంది. బయటి ప్రపంచంతో మైత్రీ సంబంధాలు నెలకొల్పేందుకు; పరస్పర శత్రుత్వాన్ని అనుమానాల్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు చేపట్టిన చర్యలు కూడా యీ సందర్భంలో ఎంతో ముఖ్య మైనవి.

నైతిక పరమయిన గుణ పాఠం ఒక సూటి నిర్ధారణ: ఎంతటి ఆదర్శవంతమైన లక్ష్యమైనా, ఆలోచన అయినా అది సూత్ర విరుద్ధతను సమర్ధించజాలదు అలా చేయకూడదు.

న్యాయశాసన సంబంధమైన పాఠాలు కూడా మనం నేర్చుకుంటున్నాం.

సామాజిక న్యాయాన్ని పరిరక్షించడం న్యాయ శాసనపు నిజమైన లక్ష్యం. శిక్ష విధించేటపుడు నిజమయిన నేరాలకు మాత్రమే, ఆయా నేరాలను బట్టి, శిక్షించడం తప్ప వేరే మార్గం లేనపుడు మాత్రమే అలా శిక్షించాలన్న స్పష్టమైన అవగాన వుంటేనే సామాజిక న్యాయాన్ని సాధించ గలు గు తాం. శిక్షవల్ల బాధ కలుగుతుంది. అది "చెడ్డ" విషయం. అయితే అవసరమైంది. దాన్ని విచక్షణా రహితంగా వర్తింప చేస్తే అది ప్రజలను నిర్వీర్యు లను చేయగలదు. నిరాశా వాదాన్ని పుట్టించ గలదు. సోషలిస్టు సమాజానికి గల గొప్పతనాన్ని దెబ్బతీయగలదు. అన్యాయమైన చట్టానికి ఎవరైనా భయపడవచ్చు గాక కాని దాన్ని ఎన్నటికీ గౌరవించబోరు. ఫలితంగా మానసిక క్రౌర్యం నిర్ల క్ష్యం ప్రజలలో పెరుగుతాయి.

నేర శిక్షాస్మృతికి చరిత్రలో ప్రత్యేకమయిన పాత్ర వుంది. అది వ్యవహరించాల్సింది నేరస్తులతోనే. అల్ప సంఖ్యాకులతో అంతే తప్ప ప్రజలలోని అత్యధికులతో కాదు. యీ రంగంలో ప్రతి విషయమూ "సక్రమంగా వున్నట్లయితే" అన్ని చోట్లా, అన్ని విషయాలు సక్రమంగా వుండటం సాధారణంగా జరుగుతుంది. న్యాయ శాసన రంగంలో చట్ట విరుద్ధతలు, నిరంకుశ పోకడలు ఏర్పడటం అంటే అమాయకులు, నేరస్తులు అన్న తేడా లేకుండా మొత్తం సమాజం ప్రమాదంలో పడిందని అర్ధం. మన చేదు అనుభవం దీన్ని తెలుపుతోంది.

..... "ప్రజల శత్రువులు" అనబడే వారిపై జరిపిన విచారణలో రాక్షస దౌష్ట్యాన్ని న్యాయశాసనానికి "వక్రభాష్యాలు" అనో, న్యాయ 'వ్యవస్థ "లోపాలు" అనో చెప్పలేల్లేదు. అసలు ఇది న్యాయమే కాదు. ఇది "న్యాయవిరుద్ధం".గతం నుంచి పాఠాలు నేర్చుకు తీరాలి. అలా నేర్చుకోవ, డమూ జరుగుతోంది.

(మాస్కో న్యూస్ సౌజన్యంతో . సంక్షిప్తం)

బాల్మోంత్ దృష్టిలో భారతదేశం

జి. బోన్‌గార్డ్ - లెవిన్,
సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్రాల అకాడమీ ప్రత్యామ్నాయ సభ్యుడు, నెహ్రూ బహుమతి గ్రహీత

కన్‌స్తాన్‌తిన్ బాల్మోంత్

సుప్రసిద్ధ రష్యన్ ప్రతీకవాగి కన్‌స్తాన్‌తిన్ బాల్మోంత్ (1867-1942) భారతదేశంపై కవితలు, వచన రచనలు, సాహిత్య విమర్శలు, అనువాదాలు చేశారు. ఆయన రచనల తొలి కూర్పుల్లో ఒకటి "మండుతున్న భవనాలు" (1900). దీనిలో "భారతదేశ పచ్చిక" అనే రచనల పరంపర ఉంది. యిది భారతీయుల వివేకంపై ఆయన మనోభావాలను వ్యక్తంచేస్తుంది.

మొదట్లో కేవలం కుతూహలంగా ఉన్నది తర్వాత భారతీయ తాత్వికరచనలను, హిందూ గ్రంధాలను ఆయన అధ్యయనం చేసిన కొద్దీ అది ఒక దీక్షగా పరిణమించింది. "అన్నిటినీ ఇముడ్చుకునే, అర్థంచేసుకునే సహనశీలమైన భారతదేశానికి" వెళ్ళి రావాలని ఆయన కలలు కంటూ 1903 లో తన ఆప్తమిత్రుడు, కవి వి. బ్రియుసోవ్‌కు యిలా రాశారు. "జనవరి 1 కి నేను షెల్లీ, ఎడ్గర్ పో, పెడ్రో కాల్డరాన్ లను పూర్తి చేస్తాను. భారత దేశం, చైనా, జపాన్ లపై అసంఖ్యాక పుస్తకాలను చదువుతూ కొన్ని నెలలను గడుపుతాను. వచ్చే ఆకురాలు కాలంలో ఒక సంవత్సరం పాటు ప్రపంచమంతా తిరిగి రావాలనుకుంటున్నాను మొదట కాన్‌స్టాంటినోపుల్, తర్వాత బహుశ, పర్షియా, భారతదేశం, చైనాలో కొంత భాగం, జపాన్‌లను చూస్తాను. తిరుగు ప్రయాణంలో అమెరికాను చూస్తాను. నీవు నాతో వస్తే ప్రయాణం అద్భుతంగా ఉంటుంది. ఇద్దరం వెడదాం. ఇద్దరం కలిసి ఎడారినీ, గంగానది తీరాలనూ, పవిత్ర భారతీయ నగరాలను, స్ఫింక్స్‌ను, పిరమిడ్లను, టోక్యోలో అరుణసూర్యాస్తమయాలను ఇంకా ఎన్నెన్నో చూడడం ఎంత ఆనందంగా ఉంటుందో ఆలోచించుకో."

ఇలా రాసిన 10 సంవత్సరాల తర్వాతనే ఆయన భారతదేశాన్ని సందర్శించారు. అయితే, ఆ దేశపు దృశ్యాలు, పట్టణాలు, దేవాలయాలు, వీరులు, దేవుళ్ళు అంతకు ముందు ఆయన చేసిన రచనలో తొణకిసలాడాయి. భారతీయ సంస్కృతిని అవగాహన చేసుకొనేందుకు ఆయన ప్రాచీన సాహితీ ఖండాలైన వేదాలనూ, ఉపనిషత్తులను తరచి చూచారు.

1912 ఫిబ్రవరి 1 న కాన్‌స్తాంతిన్ బాల్మోంత్ సుదీర్ఘ యాత్రను ప్రారంభించారు. భారతదేశం,

సిలోన్‌లనే కాక ఆయన దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సమోవా, ఫిజీ, సెలిబెస్, సుమత్రా, జావాలను సందర్శించారు. బొరొబుదుర్ (జావా) లోని బౌద్ధ దేవాలయాన్ని చూచి ఆనందించారు. భవిష్యత్తులో తాను రాయదలచుకున్న పుస్తకానికై ఫొటోలు తీసుకొన్నారు. సిలోన్‌లో బౌద్ధ స్మారక కట్టడాలను సందర్శించారు.

భారతదేశంలో వారణాసి వద్ద గల సారనాథ్ నుంచీ మద్రాసు, ఆగ్రా, వారణాసి, ఢిల్లీ, బొంబాయి నగరాలను సందర్శించారు. వాటికి సంబంధించిన ఆయన కవితలు బుద్ధుణ్ణి, నదన్వతిని, గంగానదీ తీరాన ఉన్న సన్యాసులను చిత్రించాయి. ఉత్తరోత్తరా వీటిలో అనేకం "శ్వేత శిల్పి" (1914), "అశోకవృక్షం" (1916) అన్న ఆయన రచనల సంకలనంలో చోటుచేసుకొన్నాయి.

ఆసియాకు ఆయన యాత్ర, భారతీయ సంస్కృతిని గురించిన ఆయన నిశిత పరిశీలన — వీటికి ఆయన లేఖలే చక్కని సాక్ష్యం. ప్రముఖ భూగోళ శాస్త్రజ్ఞుడూ, మానవ శాస్త్రజ్ఞుడు అయిన డి. అనుచిన్‌కు బాల్మోంత్ రాసిన ఉత్తరాలు ఆయన సామాజిక దృక్పథాన్ని వెల్లడిస్తున్నాయి. "తమ వలసల్లో మానవజాతి సాధించిన ఘన కార్యాలనన్నిటిని ఘోరంగా ధ్వంసంచేసినందుకు బ్రిటిష్ వారిని ఆయన అభిశంసించారు. భారత దేశాన్ని చూచిన తర్వాత "నా ఆత్మ బాధతో విలవిలలాడింది. అది యెంతో దురదృష్టమైన దేశం, పీడిత దేశం."అని అన్నారాయన.

డి. అనుచిన్ అభ్యర్థనపై ఆయన సేకరించిన నర వర్గ శాస్త్ర వస్తు సముదాయాన్ని మాస్కో విశ్వవిద్యాలయానికి చెందిన మానవ శాస్త్ర వస్తు నిలయానికి అందజేశారు. ఆ మ్యూజియం డైరెక్టర్ అనుచిన్‌కు ఆయన ఇలారాశారు. "మాస్కో మాజీ విద్యార్థిగా నేను ఉన్నది బహు కొద్దికాలమే అయినా ఈ కానుక ఇస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది." భారత దేశం, సిలోన్, ఆస్ట్రేలియా, పాలినీషియాల నుంచే ఆయన తెచ్చిన వస్తువులు ఆమ్యూజియంలో ఇప్పటికీ ఉన్నాయి. "ప్రాచీన భారతదేశంలో నేనున్న రెండు మాసాలూ నేనెంతో సంతోషంగా ఉన్నాను." అని బాల్మోంత్ మారినా త్స్వే తేవాతో చెప్పారు. తన యాత్ర తరువాత బాల్మోంత్ అశ్వఘోషుడి కావ్యం "బుద్ధ జీవితం" అనువాదాన్ని ప్రకటించారు. తర్వాత కాళిదాస "శకుంతల" నాటకాన్ని అనువదించడం ప్రారంభించారు. "అది ప్రపంచ సాహిత్యం, నాటకాల్లో మణిపూస" అని ఆయన అభిప్రాయం.

1915 లో వెలువడిన "శకుంతల" పాఠకుల ఆదరాభిమానాలను చూరగొంది. ఈ అనువాదం నిర్వివాదమైన కవిత్వ విలువలుగలది. కాబట్టి, కళను నిజంగా ఆదరించేవారందరూ "శకుంతల"ను మెచ్చుకుంటారని ఆశిస్తున్నామని ఒక వార్తాపత్రిక సమీక్ష పేర్కొంది.

"శకుంతల" అనువాదం తర్వాత కాళిదాసుని మిగతా రెండు నాటకాలు "మాళవికాగ్ని మిత్ర," "విక్రమోర్వశి" లను బాల్మోంత్ అనువదించారు. ఈ మూడు అనువాదాలు 1916 "కాళిదాసుని నాటకాలు" అనే పేరుతో ఒక పుస్తక రూపంలో వెలువడ్డాయి. దీనికి ప్రముఖ ప్రాచ్య విషయ పరిశోధకుడైన అకడమీషియన్ ఎస్. ఓల్డెన్‌బర్గ్ పీఠిక రాశారు. బాల్మోంత్ కాళిదాసునిపైనా భారత దేశంపైనా ఉపన్యాసాలిస్తూ రష్యాలో పర్యటించారు. భారతదేశాన్ని ఆయన "కమలాల దేశం" అని అన్నారు. భారతీయ సంస్కృతి ఆయన జీవితంలో అంతర్భాగమైంది. "భారతదేశం పేరెత్తినప్పుడల్లా నాకు మహదానంద మవుతుంది" అని ఆయన ఒక లేఖలో చెప్పారు.

ఆయన అద్భుతమైన కవితా ప్రతిభగల సమర్థుడైన అనువాదకుడు. భారతదేశానికి గొప్ప భవిష్యతు ఉందని నమ్మినవాడు. భారతీయ సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను రష్యన్ పాఠకులకు తరచు అందరికన్నా ముందు పరిచయం చేసింది ఆయనే. అద్యతన భవిష్యత్తులో, బహుశా, రేపోమాపో భారత దేశం ఒక చరిత్రాత్మకమైన పాత్ర నిర్వహించనుంది, అని ఆయన 1911 లో "రష్యన్ వర్డ్" వార్తా పత్రిక ప్రధాన సంపాదకునికి రాసిన ఉత్తరంలో చెప్పారు. భారతదేశం "సహస్రాబ్దాలుగా ఉన్నదేశం. అది సదా వుటుందిమనుతుంది." అన్నారాయన.

సోవియట్ యూనియన్‌లో భారతదేశ ఉత్సవం, భారతదేశంలో సోవియట్ యూనియన్ ఉత్సవం జరుగుతున్న ఈనాడు, బాల్మోంత్ అన్న ఈ మాటలు జ్ఞాపకం చేసుకోవడం సందర్భోచితం. "దేశాల మధ్య ఎల్లప్పుడూ ఆదాన ప్రదానాలుంటాయి. ఒకటి మరొక దానికి చక్కని ఆచారాన్ని ఒక వివేకవంతమైన ఆలోచనను, ఒక పాటను, లేదా తానుసాధించిన మరేదాన్నో ఇస్తుంది. అంతరంగాన్ని ఉద్దీప్తం చేస్తుంది."

ఈనాటి నూతన ఆలోచనా సరళి

ప్రపంచ రాజకీయాల్లో మానవతా ధోరణులు

వ్సెవొలోద్ ఓవిచిన్ని కోవ్

పూర్వకాలం ఫిరంగి గొట్టాలపై రాజుగారి తుదివాదం అనే మాటలను చెక్కేవారు. అంటే రాజకీయాల్లో సైనికశక్తే ప్రధాన సాధనంగా పరిగణించేవారు. 25 శతాబ్దాల క్రితం చైనా చింతనాపరుడు, సన్‌టుజు19 వశతాబ్దం సైనిక సిద్ధాంతవేత్త కరల్ వాన్ క్లాసెవిట్జ్ అభిప్రాయం యిదే. యుద్ధంచేయడం అనేది స్థూలంగా రాజకీయ విధానం కొనసాగింపే పోతే, కలానికి బదులు కత్తిని చేపడుతాం. అంటే దౌత్య పత్రాల భాషపనిచేయక పోతే ఫిరంగులను రంగంలోకి దింపుతారన్నమాట.

బలప్రయోగవాదాల స్థానంలో వాదనల బలం రావలసిన సమయం ఆసన్నమైంది. మన యుగంలో ఏవివాదాన్ని అయినా సామాజిక వ్యవస్థల మధ్య తలపాటును సైతం బలప్రయోగంతో పరిష్కరించలేము. అమెరికన్ శాస్త్రవేత్త గాల్‌బ్రెత్ సరిగా చెప్పి నట్టు, అణు యుద్ధమే వస్తే పెట్టుబడిదారీ విధానం బూడిద, సోషలిజం బూడిద కన్నా భిన్నంగా ఉండదు.

ఇటీవలి వరకూ యుద్ధం నిర్వహించే రాజకీయ కార్యమే యుద్ధానికి నైతిక సమర్ధనగా ఉండేది. కాని, అణుయుద్ధం ఆత్మహత్యా సదృశమైనగి కాబట్టి రాజకీయ, ఆర్థిక, సైద్ధాంతిక, తదితర ఏ లక్ష్యాన్నీ సాధించే మార్గం కాజాలదు.

దూరదృష్టి గల శాస్త్రజ్ఞులు చాలాకాలంగా ఈ విషయం చెబుతున్నారు: అణు రహస్యాలను కనుగొని వెల్లడించిన మొట్టమొదటి వారిలో ఒకరైన నీల్స్ బోర్ సైనిక ప్రయోజనాలకు అణుశక్తి వినియోగాన్ని గట్టిగా వ్యతిరేకించారు. అమెరికా గనుక తన చేతిలో ఉన్న ఈ మహాశక్తిని గురించి సోవియట్ యూనియన్‌కు తెలియనీకుండా ఉంచితే అది హిట్లర్ వ్యతిరేక సంఘటన లోని మిత్ర రాజ్యాల మధ్య విశ్వాసాన్ని దెబ్బతీస్తుందనీ, యుద్ధానంతరం ప్రపంచం రెండు శత్రు శిబిరాలుగా చీలిపోతుందనీ, ఊహించరాని పర్యవసానాలుగల అణ్వాయుధ పోటీ ప్రారంభమవుతుందని ఆయన ఆనాడే చెప్పారు.

బోర్ మాటలు దూరదృష్టితో చెప్పినవని రుజువైంది. హిరోషిమా, నాగసాకీలపై వేసిన అణు బాంబులు సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకమైన ప్రచ్ఛన్న యుద్ధానికి నాంది వాచకమైంది. 1949 లో అణ్వాయుధాలపై తన గుత్తాధిపత్యం కోల్పోయిన అమెరికా మహాతురతతో హైడ్రోజన్

బాంబులను యాపొందించ నాంరంభించింద. అణ్వాయుధ పోటీ ఒక వాస్తవమైంది. దీని ప్రాణాంతక ఫలితాలను గురించి మానవాళి ఆలోచించవలసి వచ్చింది.

ఇదంతా చూచి ప్రముఖ శాస్త్రజ్ఞులు ముంచుక రానున్న ముప్పును గురించి హెచ్చరిక చేశారు. 1955 లో వారు విడుదల చేసిన, రస్సెల్-ఐన్‌స్టీన్ మానిఫెస్టోలోని ప్రతి అక్షరం నేటి పరిస్థితికి వర్తిస్తుంది. "మేమొక దేశం, లేదా ఖండం, లేదామతం తరఫున మాట్లాడటం లేదు. మానవ జాతి సభ్యులుగా చెబుతున్నాం: అందరూ సమానంగా ప్రమాదంలో పడ్డారు. ఈ ముప్పును అర్థం చేసుకొంటే వారు దాన్ని సమిష్టిగా తప్పించగలరని ఆశఉంది... మనం ఒక కొత్త పద్ధతిలో ఆలోచించడం నేర్చుకోవాలి. సైనిక విజయం సాధించటానికి ఏమిచర్యలు తీసుకోవాలని ఆలోచిచటం మానుకోవాలి. సైనిక ఘర్షణను నివారించడానికి ఏమి చర్యలు తీసుకోవాలని మనం ఆలోచించాలి. మీరు మానవులని జ్ఞాపకం ఉంచుకోండి. మిగతాది మర్చిపొండి."— యిదీ ఈ శాస్త్రజ్ఞుల విజ్ఞప్తి.

"ఈ నూతన ఆలోచనా సరళి ఇప్పుడు జీవితంలో ప్రవేశిస్తోంది. సోవియట్‌యూనియన్ తీసుకొన్న దూరదృష్టి గల చొరవల వల్ల ప్రపంచం ఈ నూతన ఆలోచనా సరళిని గురించి ఆలోచించ నారంభించింది. సి.పి.ఎస్.యు. కేంద్రకమిటీ 1985 ఏప్రిల్ ప్లీనరీ సమావేశం తరువాత సోవియట్ యూనియన్ విదేశాంగ విధానంలో స్థిరంగా నెలకొన్న మానవతాయుత ప్రయోజనాలు ప్రాధాన్యత సంతరించుకొన్నాయి. అది మనకాల నిర్దేశనగా పెంపొందింది.

ఈ నూతన ఆలోచనా సరళిని సోవియట్ పౌరులు ఒకొత్త విషయంపై మోజుపడి ప్రదర్శిస్తున్నది కాదు: అదొక సైద్ధాంతిక, రాజకీయ అవసరం. ఈ నాటి పరిస్థితిని నిష్కర్షగా విశ్లేషించి మునుపటి తీరులో లేని నేటి ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని, బాధ్యతా యుతమైన, ఫలప్రదమైన విధానాన్ని రూపొందించడానికి అదితోడ్పడింది. సోషలిజంతాలూకు మానవీయ స్వభావం, నేటి ప్రపంచ పరిణామక్రమంలో వర్గప్రాతి పదిక గల సూత్రాలకు, మానవతాయుత సూత్రాలకు మధ్య సంబంధం మనకాలర నాటి సమస్యలను పరిష్కరించడంలో ఈ రెంటి సమ్మేళన — యివి అంతకంతకు స్పష్టంగా అభివ్యక్తమౌతుంది ఈ నూతన ఆలోచనా సరళి మూలంగానే.

వచ్చే సహస్రాబ్ది ప్రారంభం నాటికి అన్ని అణ్వాయుధాలనూ నిర్మూలించేందుకు సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన కార్యక్రమం నూతన ఆలోచనా సరళికి స్పష్టమైన ఉదాహరణ. సోవియట్ యూనియన్ అణ్వాస్త్ర రహిత ప్రపంచాన్ని కోరుకుంటున్నదంటే తన ఆంతరంగాభివృద్ధికి అది అత్యోపయుక్తంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కాదు. ప్రపంచవ్యాప్తి స్థాయిలో అది ఒక వస్తుగతావసరం. సంపూర్ణ నిరాయుధీకరణకై కృషిచేయడంలో మన ఉద్దేశ్యం అణ్వాయుధాల పూర్వపు ప్రపంచానికి తిరిగి వెళ్లాలని కాదు. అటువంటి ప్రపంచంలో మళ్ళీ క్లాసెవిట్జ్ సూత్రానిదే పైచేయి అవుతుంది. మన కోర్కె రాజ్యాల మధ్య సంబంధాల్లో బలప్రయోగానికి అసలే తావులేని సర్వావృత అంతర్జాతీయ భద్రతా వ్యవస్థను స్థాపించడం.

సోవియట్, భాతరదేశాల నాయకులు సంతకం చేసిన ఢిల్లీ ప్రకటన లక్ష్యం కూడా యిదే." ప్రపం,చ పరిస్థితిని మార్చడం, హింస, ద్వేషం, భయం, అనుమానాలు లేని ప్రపంచాన్ని నిర్మించడం అవసరం" అని ఆ ప్రకటన నొక్కి చెప్పింది.

ఈనాటి అత్యవసర సమస్యలను మొత్తంగా సంయుక్తంగా పరిష్కరించుకోగలం. పరిష్కరించుకోవాలి. యిది విడివిడి దేశాల శక్తికి మించిన పని. ప్రపంచ సమస్యలు విషమించడం వల్లనేమి, వాటి పరిష్కారానికి అంత ర్జాతీయ సహకారం అవసరమైనందువల్ల నేమి రాజకీయాలకు కీలకంగా మానవతా విలువల పాత్ర ప్రాముఖ్యం వహిస్తున్నది.

సోవియట్ యూనియన్ అణ్వాస్త్ర రహిత ప్రపంచానికై పోరాడటంలో అర్థవంతమైన రాజీలకు సిద్ధపడటం వల్లను, చరిత్ర రంగంపై ప్రజాశక్తుల అవతరణ వల్లను, ఈ రెంటి పరస్పర ప్రభావం వల్లను సోవియట్ యూనియన్, అమెరికా నాయకులు "అణుయుద్ధంలో గెలవడం అసాధ్యం, అటువంటి యుద్ధం రాకూడదు" అని ప్రకటించగలిగారు. నేడున్న వాస్తవాలను మానవ కోటి దృక్పథంతో మనం చూడాలనేది మన కాల నిర్దేశన.

పుస్తక ప్రపంచం

ఆసియా పసిఫిక్‌లకు శాంతి అవసరం

ఆర్. ఒకూలవ్

ఆసియా పసిఫిక్ మండలంలో అణ్వస్త్ర రహిత, హింసారహిత ప్రపంచ వుద్యమం పుంజుకుంటోంది. అణ్వస్త్ర విసర్జన్న, శాంతిమండలాలను సముద్రాల, మహాసముద్రాల నిస్సైనికీకరణను అనేక రాజ్యాలు సమర్థిస్తున్నాయి.

ఆసియా - పసిఫిక్ మండలంలో సంక్లిష్టమైన, వైవిధ్యపూరితమైన ఆర్థిక, సామాజిక పరిణామ క్రమాలు సంభవిస్తున్నాయి. యివి ప్రపంచ పరిణామాలతో ముడిపడివున్నాయి. ఆర్థిక, రాజకీయ, మానవీయ సమస్యలు సార్వత్రిక సమస్యలైపోతున్నాయి. అందువల్లనే ప్రపంచశాంతి, భద్రత వ్యవస్థను నెలకొల్పే కృషిలో యీ మండలం తన కృషిని కలబోయడం అవసరం.

ప్రొఫెసర్ గెన్నాది కదీమెవ్ రచించిన "ఆసియా, పసిఫిక్: అణ్వస్త్ర రహిత, భద్రమైన ప్రపంచం" అనే పుస్తకంలో పైసమస్యలన్నిటినీ చర్చించారు. "మీరూ, ప్రపంచమూ" అనే శీర్షికతో అల్లయిడ్ పబ్లిషర్స్ (న్యూఢిల్లీ) ప్రచురిస్తున్న పుస్తక పరంపరలో ఒకటిగా యిది వెలువడనున్నది.

తక్షణ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం యేర్పడినపుడు వాటినుండి ఆసియా, పసిఫిక్ దేశాలు దూరంగా వుండజాలవు. యెందుకంటే సార్వత్రిక, ప్రాంతీయ భద్రతలు విడదీయరానివనంటారు రచయిత. ఆసియా పసిఫిక్ మండలానికి శాంతి, భద్రతలను సాధించడానికి సంబంధించిన సోవియట్ విదేశాంగ విధాన చొరవలను 1986 జూలై 28న వ్లాడివాస్తోక్‌లో మిహాయిల్ గోర్బచేవ్ ప్రతిపాదించారు. వాటికి ప్రపంచతోడ్పాటు లభించింది. వాటిని యితర ప్రధాన పత్రాల్లో ముఖ్యంగా 1986 నవంబరు ఢిల్లీ ప్రకటనలో మరింత విశదీకరించడం జరిగింది. ఈ ప్రకటనలో అణ్వస్త్రరహిత, హింసారహిత ప్రపంచ స్థాపన సూత్రాలను సోవియట్‌యూనియన్, భారత దేశాలు ప్రతిపాదించాయి. దేశదేశాల ప్రజల మధ్య నూతన తరహా సంబంధాల స్థాపనకు, ఒకనాగరిక సమాజానికి సముచితమైన సంబంధాల స్థాపనకు వుద్దేశించిన సూత్రాలివి.

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసియా, పసిఫిక్ మండలానికి పెరుగుతున్న పాత్రను గురించి రచయిత విశదీకరించాడు. అపారమైన మానవ, ముడిపదార్థాల వనరులుగల యీ మండలం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యస్థానాన్ని ఆక్రమించింది. వుత్పాదక శక్తుల శక్తి స్తోమతలు గణనీయంగా మారిపోయాయి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వుపయోగించుకుంటున్న కొత్త పారిశ్రామిక కేంద్రాలు ఆవిర్భవించాయి. అవి చాలా త్వరితంగా అభివృద్ధిచెందుతున్నాయి.

ఇటీవలి సంవత్సరాల్లో యీ మండలానికి గల సైనిక, వ్యూహాత్మక స్థానం మరింత ముఖ్యమైందిగా రూపొందింది. యెందుకంటే అమెరికా తనసైనిక పథకాన్ని నానాటికీ యెక్కువ మండలాలకు విస్తరింపజేస్తున్నది. మొత్తం మీద దాని సైనిక వ్యూహం. నానాటికీ ప్రపంచస్థాయి స్వభావాన్ని సంతరించుకుంటోంది. ఆసియా పసిఫిక్ మండలంలో అమెరికా సైనిక శక్తి నానాటికీ పెరుగుతోంది. అక్కడ మొహరించివున్న సముద్రస్థిత వ్యూహాత్మక దళాల్లో సగం, అణ్వాయుధాలుగల అమెరికన్ నావికా దళనౌకలే.

వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ప్రభావం ఆసియా పసిఫిక్ మండలంపై కూడా పడుతుంది. భూస్థిత మధ్యశ్రేణి మిసిలీలతొలగింపువల్ల యేర్పడే ఖాళీని పూడ్చడానికి సముద్రస్థిత, వాయుస్థిత మధ్యశ్రేణి మిసిలీలను ఆప్రాంతంలో మొహరించే

ప్రయత్నాలను ఆమండలంలోని శాంతి కాముక శక్తులు ప్రతిఘటించాలి. అణ్వాయుధపోటీకి వ్యతిరేకంగా పోరాటం, ఆ మండలంలో పుంజుకుంటోంది

ప్రాంతీయ ఘర్షణలను సవివరంగా రచయిత విశ్లేషించాడు. వీటిని సైనిక పద్ధతుల్లో గాక రాజకీయ పద్ధతుల్లో పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. స్థానిక ఘర్షణలను జాతీయ స్థాయిలోనూ, ప్రపంచస్థాయిలోను రాజకీయంగా పరిష్కరించుకోవచ్చునని యీ మండలంలోని అంతర్జాతీయ సంబంధాల చరిత్ర రుజువు చేస్తున్నది.

రానున్న సంవత్సరాల్లో సమస్త ప్రాంతీయ ఘర్షణలను పరిష్కరించుకోవాలనే ఎనలేని బాధ్యతా భావం, రాజకీయసంకల్పం, కృతనిశ్చయం ఈ మండలంలోని ప్రజలకూ, రాజ్యాలకూ వుంది.

నూతన ఆలోచనా ధోరణి అనేది వస్తుగత అభివృద్ధి ఫలితం, మనకాలానికి ఆవశ్యకమైనది అని రచయిత రాశారు. ప్రపంచవ్యాప్త భద్రత అనే భావనను సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది. అది నూతనవైఖరికి, అంతర్జాతీయ సంబంధాల్లో నూతన రాజకీయ మనస్తత్వానికి ప్రతిబింబం. యిది సార్వజనీన భావన అయినప్పటికీ ప్రాంతీయ, జాతీయ భద్రతా అంశాలను కూడా పరిగణనలోకితీసుకుంటోంది.

ఆసియా. పసిఫిక్‌లలో అంతర్జాతీయ సంబంధాలను పునర్ వ్యవస్థీకరించే కార్యక్రమాన్ని సోవియట్‌యూనియన్ విశదీకరించింది. యిది అంతర్జాతీయ భద్రతకు సంబంధించిన ప్రపంచ వ్యవస్థను సృష్టించే క్రమంలో యీ ప్రాంతంలోని దేశాలు పాల్గొనడానికి అవకాశమివ్వగలదు.

జవహర్‌లాల్ నెహ్రూ తాత్విక అభిప్రాయాలు

ఒ. మెజెన్‌త్సెవ్ సి ఎస్సీ (చరిత్ర)
(సమీక్షకుడు)

జవహర్‌లాల్ నెహ్రూ తాత్విక అభిప్రాయాలు. రచయితలు ఎ.కె.హెచ్. వాఫా, ఎ.డి.లిత్మన్; ప్రచురణ, ఎం. ఓరియంటల్ లిటరేచర్ డిపార్ట్‌మెంట్, నవ్‌క పబ్లిషర్స్ 1987 పేజీలు 285.

ఈపుస్తకంలో జవహర్‌లాల్ నెహ్రూ తాత్విక అభిప్రాయాలను రచయితలు సవివరంగా పరిశీలించారు. నెహ్రూ రాసిన "స్వీయచరిత్ర" "భారతసందర్శనం' పుస్తకాలు మూడు దశాబ్దాల క్రితమే రష్యన్ బాషలో వెలువడ్డాయి. ఆయన మూడు సంపుటాల రచన "ప్రపంచ చరిత్ర" 1977లో మాస్కోలో వెలువడింది. ఆధునిక భారతదేశ ప్రముఖరాజకీయ నాయకుని సామాజిక - రాజకీయ. సామాజిక - ఆర్థిక, విదేశాంగ విధాన అంశాలను సోవియట్ రచయితలు యిదివరకే తమ రచనల్లో స్థూలంగా పరిశీలించారు. కాని వీరిలో యెవరూ ఆయన తాత్విక అభిప్రాయాల పట్ల తగినంత శ్రద్ధకనబర్చలేదు.

నెహ్రూ మౌలిక తాత్విక అభిప్రాయాలు, జాతీయ సాంప్రదాయాల ప్రభావంలో, గాంధీ యిజం, పాశ్చాత్య సైద్ధాంతిక ప్రభావంలో రూపుగొన్నాయని లిత్మన్ రుజువు పర్చారు. మార్క్సిస్టు భావాలతో ఆయనకుగల పరిచయం ఆయనను మలచడంలో గొప్పపాత్ర వహించాయి. గాంధీయిజం, మార్క్సిస్టు సూత్రాలు నెహ్రూపై బలమైన ప్రభావాన్ని నెరపాయి. "నెహ్రూ అభిప్రాయాల్లో వివిధ సైద్ధాంతిక ధోరణుల సూత్రాలుచోటుచేసుకున్నాయి, కాని ఆయన అభిప్రాయాలు వాటిలో యేఒక్కదానినీ పూర్తిగా పోలిలేవు" అని అంటారు లిత్మన్.

తత్వశాస్త్రానికీ, విజ్ఞాన శాస్త్రానికీ మధ్య సంబంధం అనేది యెంతో వివాదాస్పదమైనది. అందువల్లనే విజ్ఞానశాస్త్రం, మతం, తత్వశాస్త్రం పట్ల నెహ్రూ వైఖరిని పరిశీలించాలనే లిత్మన్ ఆకాంక్షసరియైనదే. విజ్ఞానశాస్త్ర శక్తిపై, దాని ప్రగతిపై నెహ్రూకుగల విశ్వాసాన్నీ, మతోన్మాద, మత అసహన చర్యల పట్ల ఆయన విమర్శనాత్మక వైఖరినీ రచయిత పేర్కొనడమేగాక మౌలికవిధానాన్ని మలచడంలో ఆయన భావాల అసలు పాత్రనుకూడా వివరించారు.

నెహ్రూ తాత్విక, చారిత్రక భావనల అంశీభూతాలను అన్ని దృక్కోణాల నుండి వివరంగా ఎ.వాఫా పరిశీలించడం వల్లనే అందులోని మానవీయ, ప్రజాస్వామ్య సందేశాన్ని చూపగలిగారు. నెహ్రూ "సంయోజక". భావన విశ్లేషణ యెంతో ముఖ్యమైనది. యిది నెహ్రూ తాత్విక, సైద్ధాంతిక అభిప్రాయాలకు వెన్నెముకవంటిది యీ భావన సారాన్ని లక్ష్యాలను స్పష్టంగా అవగాహన చేసుకొనిదే నెహ్రూ ప్రపంచదృక్పథాన్ని సరిగా అర్థంచేసుకోలేము. "సంయోజక" భావన సార్వజనీనమైనదనీ, అనేక విషయాలకు దానిని వర్తింపజేయవచ్చుననీ ఆయన గమనించారు విజ్ఞాన శాస్త్రం, మతం; హేతువాదం, ఆధ్యాత్మికవాదం; భౌతికవాదం, భావవాదం - యిలాంటి భిన్న స్వభావాలు గలవాటి మధ్యరాజీ కుదుర్చగల శక్తి యీ భావనకుందని నెహ్రూ అభిప్రాయం. యిది యిటు బూర్జువా అటు సోషలిస్టు ప్రపంచదృక్పథానికి ప్రత్యామ్నాయ మని, యిది రెండు వ్యవస్థల అర్హతలను మేళవించి, లోపాలను తొలగిస్తుందని నెహ్రూ అర్థంచేసుకున్నారు.

"జాతీయ విముక్తి వుద్యమంలోని మౌలిక ప్రజాతంత్ర, సాధారణ ప్రజాతంత్ర పంథాలను సమాధాన పర్చడానికి" నెహ్రూచేసిన ప్రయత్నం పరస్పర విరుద్ధమైన, ఏకరీతిగా లేని ఆయన తాత్విక, చారిత్రక భావనలో ప్రతిబింబించిందని ఎ.వాఫా ముగింపులో పేర్కొన్నారు

నెహ్రూను గురించి సోవియట్ యూనియన్‌లో గల అభిప్రాయాన్ని సవివరంగా, తులనాత్మకంగా పేర్కొన్న యీ పుస్తకం భారతదేశంలోనూ, యితర వర్ధమాన దేశాల్లోనూ జరుగుతున్న పరిణామ క్రమాలను అవగాహనచేసుకోడానికి తోడ్పడగలదు.

(ఆసియా, ఆఫ్రికా నిగోడ్పినుండి)

పెరిస్త్రోయికా ప్రారంభం కావడంతో ఉత్సాహ వంతులు, సామర్థ్యం గలవారు రంగంలోకి దూకారు. వారు ప్రగతిశీల దృక్పథం గల వారైనందున స్తబ్దతా కాలంలో ఎన్నో యిబ్బందులకు గురయ్యారు. వారిని మందలించారు. ఆ మందలింపులు వారిపై వెయ్యి సూర్యగోళాలు కురిపించిన నిప్పు కన్నా తీక్షణంగా వుండినాయి.

వారి ముఖాల్లో యిప్పుడు విజయోత్సవాలు చిందులాడుతున్నాయి. వారందరితో కలిసి తోవలోని బండరాళ్లను తొలగిస్తూ, యింతకు ముందు మనం కూరుకుపోయిన చిత్తడి నేలలో బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నాం.

వారి వుపన్యాసాలు మాలోని వయోవృద్ధులకు కూడా ధైర్యాన్ని, విశ్వాసాన్ని సమకూర్చాయి. అయితే స్తబ్దతను సమర్థిస్తున్న వుదారవాదులకు యిది నచ్చలేదు. కొన్ని ఓపిక పట్టండని యీ వుదారవాదులు విజ్ఞప్తులు చెయ్యడం ప్రారంభించారు. కాని అనుకోకుండా యెంతటి ఘోరకలి సంభవించదని? యిక వేచిచూడాల్సిన అవసరం యేమాత్రం లేదనిపించింది.

క్లుప్తంగా చెప్పాలంటే వుదారవాదులను ప్రతిభా సమన్వితులు చావను చుట్టినట్లు చుట్టివేశారు. వారి వుదారవాదం పరిస్థితులకు తట్టుకుని నిలవలేదు. యెందుకంటే పెరిస్త్రోయికా చాలా శక్తివంత మైనది.

ప్రతిభ గలవారంటే ఎవరు?

చక్కగా పనిచేసే వారే ప్రతిబావంతులు. బావులు తవ్వడానికి పూనుకొన్నవారు నీరు లభించే వరకూ ఆపని నిర్విరామంగా చేస్తారు. పథకంలో సూచించిన లోతు వరకే తవ్వి చేతులు దులుపు కోరు. వారు యిళ్లు నిర్మించారంటే అందులో మీరు నిశ్చింతగా వెళ్లి వుండొచ్చు. ప్రతిబ గల వ్యక్తి వ్యవసాయం చేస్తే తప్పనిసరిగా మంచి పంట పండుతుంది. వారు రాసిన పుస్తకాలను ప్రజలు ఎగబడి కొంటారు.

ప్రతిభగల వ్యక్తి ఒక పనిచేపట్టడానికి డబ్బు కావాలంటే అతనికి బ్యాంకులో ఖాతా వుండాలి, కాని స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టరు పటం ఆయన యింట్లో గోడకు వేలాడదీయనవసరం లేదు. చరిత్రను అధ్యయనం చేయడానికి వారికి పురావత్ర భాండాగారాన్ని అందుబాటులో వుంచాలి, కాని చరిత్రాత్మక విజయాల జాబితాకాదు.

ప్రతిభ అనేది ఒక అద్భుతమైన శక్తి. ప్రతిభ గలవారు ధైర్యంతో ఏ పనినైనా చేపట్టగలరు, కాని తమ వుద్దేశాలను తెలిపే సుదీర్ఘమైన జాబితాను ఏకరువు పెట్టరు.



చిత్రరచన: వి. బోచ్కవ్

అయితే జరుగుతున్న దేమిటి? వుదారవాదులు యీ ప్రతిభ గలవారి నెత్తిన తప్ప మరెవరి నెత్తిపై కూడా చేతులు పెట్టరు; వారిని తప్ప మరొకరిని మందలించరు. ప్రతిభావంతులు ధైర్యంతో పనినంతా తమపై వేసుకుంటారు. కాగా వుదార వాదులు వారితో కరచాలనం చేయడానికి వస్తారు. యీ కరచాలనంతో వారిని కదలకుండా చేసి. నా: వారు చేయదలుచు కున్నదేదో చేస్తారు. యెందుకంటే నిరీక్షణలతో వారు విసిగెత్తి పోయారు.

లియొనిద్ లిఖొదెయేవ్

సంపాదకుని మాట

శాంతి నిర్మాతలుగా బాలబాలికలు

జూన్ ఒకటి అంతర్జాతీయ బాలల దినోత్సవం. మన ఆశ, మన భవిష్యత్తు పిల్లలే. వారు దేనినీ పట్టించుకోకుండా ఆడుతూ పాడుతూ కాలం గడిపే సకల అవకాశాలూ వున్నాయి. కాని వారు సమస్యలను గురించి ఆలోచిస్తున్నారు. వాటిని పిల్లచేష్టలు అని అనడానికి యేమాత్రం వీలులేదు. "శాంతి నిర్మాతలుగా బాలబాలికలు" అనే అంతర్జాతీయ సంస్థ కార్యకలాపాలనే తీసుకోండి.

దీన్ని 1982 లో యేర్పాటు చేశారు. 8 - 12 సంవత్సరాల వయోపరిమితిగల యీ సంస్థ సభ్యులకు భవిష్యత్తుపై పూర్తి విశ్వాసముంది. వారు స్నేహశీలురు. సంక్లిష్టమైన సమస్యల పరిష్కారంలో పెద్దలకు సహాయపడాలని వారి కోరిక. గత సంవత్సరం బాలబాలికల పెద్ద బృందమొకటి నార్వే, సోవియట్ యూనియన్, భారతదేశం, చైనా, జపాన్, అమెరికాలను సందర్శించింది మాకు శాంతి కావలి మేము పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగదలిచాము. మాకు అవకాశమివ్వండి" అని వారన్నారు.

ఈ చిన్నారి శాంతినిర్మాతలు యీ సంవత్సరానికి కూడా ఒక పథకం వేసుకున్నారు. హిరోషిమాపై అమెరికా అణుబాంబువేసి ఆగస్టు 6 నాటికి 43 యేళ్లు అవుతుంది. యుద్ధాల్లో, యితర ఘర్షణలో మృతిచెందిన పిల్లల స్మృత్యర్థం వారు ఆరోజున ఆనగరంలో ఒక జెండాను ఎగురవేయ తలపెట్టారు. శాంతికోసం పిల్లలు రాసిన లేఖలు, పాటలు, కవితలు, వారు గీసిన చిత్రాలను "శాంతిగ్రంథం" అనే పేరుతో విడుదల చేయదలిచారు.

ప్రత్యేక సమాచారం

మాస్కోలో భారత్, మెక్సికో, టాంజానియా, అమెరికా, జపాన్, సోవియట్‌యూనియన్, నార్వేదేశాల బాలబాలికలు. వివిధదేశాల బాలబాలికలు మిత్రులయ్యారు. వారి ఆటపాటలు, వారు కనబర్చే శ్రద్ధల లక్ష్యం ఒకటే.

ఏడు దశాబ్దాల సోవియట్‌పెయింటింగ్స్.

అర్కాదిప్లాస్తవ్ (1893 - 1972). ఆనందదాయకమైన గ్రామీణజీవితాన్ని యితర ప్రజలతో పొలుపంచుకోవాలని ప్లాస్తవ్ కోరిక. ఆయన పెయింటింగ్స్‌లు తళతళ మెరిసే రంగులతో. సాటిలేని దట్టమైన రంగుల పొరలతో నిండివుంటాయి ఆయన చిత్రించే ప్రకృతి దృశ్యాలు రష్యన్ జానపద గీతాలను కన్నులకు కట్టినట్టు చూపుతాయి అర్కాదిప్లాస్తవ్ ప్రజాకళాకారుడు; లెనిన్, సోవియట్ ప్రభుత్వ బహుమతుల గ్రహీత సోవియట్‌యూనియన్ ఆర్ట్స్ అకాడమీ సభ్యుడుగా వుండేవారు.

టూకీగా

Regd No. M. 8268

టూకీగా

అర్కాది ప్లాస్తవ్

(పైన) మిట్టమధ్యాహ్నం

లేఖ

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KRSA102M275
పుస్తకం పేరు	సోవియట్ సమీక్ష
తారీఖు	23 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	mary
పేజీలు విడదీసినది	mary
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	NANDINI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good